www.velthuru.com

RNI TEL TEL/ 2019 / 78609

రంగారెడ్డి

VELTHURU TELUGU DAILY

# వెలుతురు

తెలుగు దినపత్రిక

గురువారం 06 ఫిబ్రవరి 2025

సంపుటి :06 సంచిక : 249 , పేజీలు : 12 వెల:రూ.5/-

TELANGANA, ANDHRA PRADESH


## బీసీ కులగణనపై బీఆర్ఎస్ కుట్రలను తిప్పికొట్టాలి

- బీసీలకు గత ప్రభుత్వం చేసిందేమీ లేదు
- బీఆర్ఎస్ పార్టీ వాకౌట్ చేసి బీసీలను అవమానించింది
- కులగణన రాహుల్ ఆలోచన, సీఎం రేవంత్ రెడ్డి ఆచరణ
- గాంధీ భవన్ లో మీడియాతో మంత్రి కొండా సురేఖ




**హైదరాబాద్, వెలుతురు బుధవారం ఫిబ్రవరి 05:** ఎన్నో ఏండ్లుగా అన్యాయానికి గురవుతున్న రాష్ట్రంలోని 56 శాతం బడుగు బలహీనవర్గాలకు కాంగ్రెస్ ప్రభుత్వం న్యాయం చేయాలని సంకల్పించిందని, బీసీ కుల గణనపై జరిగే కుట్రలను తిప్పి కొట్టాలని రాష్ట్ర అటవీ, పర్యావరణ, దేవాదాయ శాఖ మంత్రి కొండా సురేఖ పిలుపునిచ్చారు. బీసీలకు బీఆర్ఎస్ పార్టీ చేసిందేమీ లేదని, అసెంబ్లీలో, శాసన మండలిలో ఆ పార్టీ ఎమ్మెల్యేలు వాకౌట్ చేసి బీసీలను అవమానించారని మండిపడ్డారు. కులగణన రాహుల్ గాంధీ ఆలోచన అని, దాన్ని ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి ఆచరణలో సాధ్యం చేసి చరిత్రను సృష్టించారని స్పష్టం చేశారు. తెలంగాణ ప్రభుత్వం సామాజిక, ఆర్థిక, ఉపాధి, విద్యా, రాజకీయ, కుల సర్వే - 2024 ప్రకటన ఇటీవల

2 లో..



## గొంగిడి త్రిష కు కోటి నజరానా ప్రకటించిన సీఎం రేవంత్ రెడ్డి

- మరో క్రీడాకారిణి కేసరి, కోచ్, ట్రైనర్ లకు 10 లక్షల చొప్పున నజరానా



(రాపర్తి భాస్కర్ గౌడ్)

**వెలుతురు, హైదరాబాద్ బ్యూరో, ఫిబ్రవరి 5:** మహిళల అండర్ -19 ప్రపంచ కప్‌లో 'ప్లేయర్ ఆఫ్ ది టోర్నమెంట్'గా నిలిచి టీమ్ ఇండియా విజయంలో కీలకపాత్ర పోషించిన గొంగడి త్రిష కు ప్రోత్సాహకంగా రాష్ట్ర ముఖ్యమంత్రి ఎ.రేవంత్ రెడ్డి కోటి రూపాయలు నజరానా ప్రకటించారు. మలేషియాలో జరిగిన మహిళ అండర్ -19 ప్రపంచ కప్‌లో

2 లో..



## కుంభమేళాకు పోటెత్తుతున్న భక్తజనం

- పుణ్యస్నానం ఆచరించిన ప్రధాని మోడీ

**ప్రయాగ్‌రాజ్,ఫిబ్రవరి5( వెలుతురు):** అతిపెద్ద ఆధ్యాత్మిక వేడుక మహాకుంభ మేళా ప్రపంచ దృష్టిని ఆకర్షిస్తోంది. ప్రతిరోజూ కోట్లాది మంది వచ్చి పుణ్యస్నానాలు ఆచరిస్తున్నారు. మౌని అమావాస్య రోజు జరిగిన దుర్ఘటన తప్ప అన్ని రోజులు సజావుగా సాగుతున్నాయి. తాజాగా ప్రధాని మోడీ కూడా బుధవారం పుణ్యస్నానం ఆచరించారు. భీష్మ అష్టమి సందర్భంగా ఆయన ప్రయాజ్ రాజ్

2 లో..

## కుల గణన ఫ్లాప్ చేయాలని కుట్ర చేసారు

\- మంత్రి పొన్నం ప్రభాకర్



(రాపర్తి భాస్కర్ గౌడ్)

**వెలుతురు, హైదరాబాద్ బ్యూరో, ఫిబ్రవరి 5:** హక్కులు అడిగితే ఈటల రాజేందర్ ను పార్టీ నుండి గెంటేశారని మంత్రి పొన్నం ప్రభాకర్ ఆరోపించారు, బీఆర్ఎస్ పార్టీ నుండి బీసీ నేత ఈటలను

2 లో..




## కుల గణనలో పాల్గొనని వాళ్లు మళ్లీ వివరాలు ఇవ్వొచ్చు

- కులగణన జరగకుండా కుట్రల ప్రచారాన్ని తిప్పి కొట్టిన ప్రజలు
- కులగణన సర్వే చేసిన అధికార యంత్రాంగానికి అభినందనలు
- కులగణనకు సహకరించిన ప్రజలకు, మీడియాకు కృతజ్ఞతలు
- దేశం యావత్తూ తెలంగాణ వైపు చూస్తోందన్న భట్టి

2 లో..

## బిసి కులగణన సర్వే తప్పుల తడక

- పార్లమెంట్ వేదికగా అబద్దాలు చెప్పిన రాహుల్
- అందుకు వెంటనే క్షమాపణలు చెప్పాలి
- రాహుల్‌కు లేఖ రాసిన కెటిఆర్..



2 లో..

## బీజేపీ పార్టీ శాసన మండలి ఎన్నికల సమావేశం

\- కేంద్ర మంత్రి కిషన్ రెడ్డి

(రాపర్తి భాస్కర్ గౌడ్)


**వెలుతురు, హైదరాబాద్ బ్యూరో, ఫిబ్రవరి 5:** బుధ వారం హైదరాబాద్ లోని నాంపల్లి బీజేపీ రాష్ట్ర కార్యాలయంలో ఫిబ్రవరి 27 న జరగనున్న శాసన మండలి ఎన్నికల సన్నాహక సమావేశంను నిర్వహించారు. ఈ సమావేశంలో తెలంగాణ రాష్ట్ర బీజేపీ అధ్యక్షుడు, కేంద్ర మంత్రి కిషన్ రెడ్డి

2 లో..



## అమృత్‌సర్‌లో దిగిన అమెరికా ప్రత్యేక విమానం

- అక్రమంగా ఉంటున్నారన్న కారణంగా 205మంది రాక
- ట్రంప్ ఆదేశాలతో సైనిక విమానంలో తరలింపు



**న్యూఢిల్లీ,ఫిబ్రవరి5( వెలుతురు):** చట్టవ్యతిరేకంగా అగ్రరాజ్యంలో అడుగుపెట్టిన వారిని ప్రత్యేక విమానంలో స్వదేశానికి పంపింది. 205 మందితో టెక్సాస్ నుంచి బయల్దేరిన అమెరికా సైనిక విమానం సీ-17.. బుధవారం మధ్యాహ్నం పంజాబ్‌లోని అమృత్‌సర్ అంతర్జాతీయ ఎయిర్‌పోర్టులో దిగింది. డొనాల్డ్ ట్రంప్ అధికారంలోకి రాగానే అక్రమ వలసదారులపై ఉక్కుపాదం మోపిన అమెరికా ప్రభుత్వం.. కొంతమంది భారతీయులను కూడా వెనక్కి పంపిన సంగతి తెలిసిందే. వీరంతా పంజాబ్, దాని చుట్టుపక్కల రాష్ట్రాలకు చెందినవారిగా తెలుస్తోంది. అయితే, వీరిని అదుపులోకి తీసుకునేందుకు స్వదేశంలో ఎలాంటి ఆదేశాలు లేవని సమాచారం. అవసరమైన తనిఖీల అనంతరం ఎయిర్‌పోర్టు నుంచి బయటకు పంపించనున్నట్లు విశ్వసనీయ వర్గాలు వెల్లడించాయి. వెనక్కి పంపేముందు

2 లో..


శ్రీను అన్నకు జన్మదిన శుభాకాంక్షలు



HAPPY BIRTHDAY TO Srinu Bhai

కె. శ్రీనివాసులు
అధ్యక్షులు

ప్రియమిత్రులు, మానవతావాది, అందరివాడు
తెలంగాణ మెడికల్ అండ్ హెల్త్ గెజిటెడ్ ఆఫీసర్స్ అసోసియేషన్
రాష్ట్ర అధ్యక్షులు
శ్రీ కొప్పనమోని శ్రీనివాసులు గారికి
పుట్టినరోజు శుభాకాంక్షలు.
మీరు నిండు నూరేళ్లు ఆయురారోగ్యాలతో
సుఖశాంతులతో వర్థిల్లాలని మనసారా కోరుకుంటూ....
భవిష్యత్తులో ఇలాంటి జన్మదిన సంబరాలు
మరెన్నో జరుపుకోవాలని మనస్ఫూర్తిగా ఆశిస్తున్నాము.

TELANGANA MEDICAL & HEALTH GAZETTED OFFICERS' ASSOCIATION
(Affiliated to Telangana Gazetted Officer's Association Recognised by Govt. GO.Ms. No. 647 GAD(SW-1) Dt : 08/11/2010 & GO.Ms.No. 406 (SW-1) Dt : 31/07/2012)
Directorate of Medical & Health Services Campus, Koti, Sultan Bazar, Hyderabad. E-mail : tgomh.asso@gmail.com

(మొదటి పేజీ తరువాయి..)

## కుంభమేళాకు పోటెత్తుతున్న భక్తజనం

వచ్చి త్రివేణి సంగంలో స్నానమాచరించి, సూర్యుడికి తర్పణం వదిలారు. సరిగ్గా ఢిల్లీ అసెంబ్లీ ఎన్నికల వేళ.. భారత ప్రధానమంత్రి నరేంద్ర మోదీ ఆధ్యాత్మిక కార్యక్రమంలో పాల్గొన్నారు. ఉత్తర్‌ప్రదేశ్ ప్రయాగ్‌రాజ్‌లో జరుగుతున్న మహా కుంభమేళాకు ప్రధాని మోదీ హాజరయ్యారు.ప్రయాగ్‌రాజ్ ఎయిర్‌పోర్ట్‌కు చేరుకున్న ప్రధాని మోదీ అక్కడి నుంచి అరైల్ ఘాట్‌కు వెళ్లారు. అరైల్ ఘాట్ నుంచి బోటులో ప్రయాణించి మహా కుంభమేళా జరుగుతున్న ప్రాంతానికి చేరుకున్నారు. అనంతరం గంగా, యమునా, సరస్వతి త్రివేణి సంగమంలో ప్రధాని మోదీ పుణ్యస్నానం ఆచరించారు. తిరిగి బోటులో ఆ ప్రాంతం నుంచి అరైల్ ఘాట్‌కు చేరుకున్నారు. ఆ తర్వాత అరైల్ ఘాట్ నుంచి ప్రయాగ్‌రాజ్ ఎయిర్‌పోర్టుకు చేరుకుని.. అక్కడి నుంచి తిరిగి ఢిల్లీ బయల్దేరుతారు. మోదీ పర్యటన నేపథ్యంలో ప్రయాగ్‌రాజ్ నగరంతోపాటు కుంభమేళా దగ్గర భారీ భద్రతా ఏర్పాట్లు చేశారు. ఇక జనవరి 13న ప్రారంభమైన మహాకుంభమేళా ఈ నెల 26న మహా శివరాత్రి రోజున ముగియనుంది. ప్రయాగ్‌రాజ్ మహాకుంభమేళాలో పుణ్యస్నానాలు చేసేందుకు త్రివేణి సంగమానికి పోటెత్తారు భక్తులు. ప్రయాగ్‌రాజ్ ఘాట్లన్నీ భక్తులతో కిటకిటలాడుతున్నాయి. ఇప్పటి వరకు 38కోట్ల మంది కుంభమేళాకు వచ్చినట్లు ఉత్తరప్రదేశ్ ప్రభుత్వం తెలిపింది. సామాన్యులతోపాటు అనేక మంది ప్రముఖులు కూడా ఈ కుంభమేళాకు హాజరవుతున్నారు.

## కుల గణన ఫ్లాప్ చేయాలని కుట్ర చేసారు

బయటకి ఎందుకు పంపారని మంత్రి ప్రశ్నించారు , బీఆర్ఎస్ పార్టీలో మూడు కీలక పదవులు ఒకరికే ఉంటే అడిగే దమ్ముందా? అంటూ మంత్రి పొన్నం ప్రశ్నించారు,కుల గణనలో పాల్గొనని వాడికి ఏం నైతికత ఉందని అడుగుతున్నారు? అని ప్రశ్నించారు, కుల గణనలో ఏం పొరపాటు జరిగిందో చెప్పండి అని మంత్రి ప్రభాకర్ తెలిపారు,బలహీన వర్గాలకు ఒక రోడ్ మ్యాప్ తయారైందని మంత్రి చెప్పారు, కుట్రదారుల ట్రాప్ లో పడకండి పొరపాట్లు అంటే బాధ్యతగా సరిచేస్తామన్నారు,పదేండ్లలో బీసీలకు ఏం చేశారో చర్చించడానికి రెడీ అంటూ మంత్రి ప్రభాకర్ తెలిపారు,అసెంబ్లీకి రమ్మంటారా? చార్మినార్ కి రమ్మంటారా? బల్కం పేట ఎల్లమ్మ గుడి దగ్గర చర్చ చేద్దామా? అని మంత్రి ప్రభాకర్ సవాల్ విసిరారు,కామారెడ్డి డిక్లరేషన్ ప్రకారమే అన్ని హామీలు అమలు చేస్తామన్నారు,మీ గొంతు మా గొంతుకు కలపండి. కేంద్రంపై నినదిద్దామని మంత్రి ప్రభాకర్ కోరారు,

## గొంగిడి త్రిష కు కోటి నజరానా ప్రకటించిన సీఎం రేవంత్ రెడ్డి



అద్భుతంగా రాణించిన త్రిషను ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి అభినందించారు. కుటుంబ సభ్యులతో కలిసి గొంగడి త్రిష జూబ్లీహిల్స్ నివాసంలో ముఖ్యమంత్రి ని మర్యాద పూర్వకంగా కలిశారు. భవిష్యత్తులో భారతదేశం తరఫున మరింతగా రాణించాలని ఈ సందర్భంగా ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి ఆకాంక్షించారు. త్రిషకు కోటి రూపాయల బహుమతిని ప్రకటించిన ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి , అలాగే అండర్ -19 ప్రపంచ కప్ టీం సభ్యురాలు, తెలంగాణకు చెందిన ధృతి కేసరికి 10 లక్షల రూపాయలు, టీం హెడ్ కోచ్ నూషీన్ అల్ ఖదీర్ , ట్రైనర్ షాలిని లకు 10 లక్షల చొప్పున బహుమతిని ప్రకటించారు. భద్రాద్రి కొత్తగూడెం జిల్లాకు చెందిన త్రిష కలిసిన సందర్భంగా మంత్రి పొంగులేటి శ్రీనివాస్ రెడ్డి ,సీఎం సలహాదారు వేం నరేందర్ రెడ్డి ,పలువురు లోక్‌సభ సభ్యులు, ఎమ్మెల్యేలు, ప్రభుత్వ ప్రధాన కార్యదర్శి శాంతి కుమారి ,తెలంగాణ క్రీడా ప్రాధికార సంస్థ చైర్మన్ శివసేనా రెడ్డి తో పాటు ఇతర ప్రముఖులు ఉన్నారు.

## బీజేపీ పార్టీ శాసన మండలి ఎన్నికల సమావేశం



పాల్గొన్నారు, ఈ సందర్భంగా కిషన్ రెడ్డి మాట్లాడుతూ తెలంగాణ లో జరగనున్న రెండు టీచర్ ఎమ్మెల్సీలు, ఒక గ్రాడ్యుయేట్ ఎమ్మెల్సీ ఎన్నికలలో బీజేపీ అభ్యర్థులు గెలిచేలా అందరం కలిసికట్టుగా కృషి చేద్దామని కిషన్ రెడ్డి కోరారు, తెలంగాణ రాష్ట్రంలో బీజేపీ పార్టీ బలోపేతం కోసం అన్ని విధాలుగా కృషి చేస్తున్నామని అందులో భాగంగానే ఎంఎల్సీ ఎన్నికల్లో బీజేపీ విజయం సాధించాలని కిషన్ రెడ్డి కోరారు , ఈ కార్యక్రమంలో బీజేపీ రాష్ట్ర నాయకులు, మహిళా నేతలు,పార్టీ ప్రముఖులు తదితరులు పాల్గొన్నారు.

## అమృత్‌సర్‌లో దిగిన అమెరికా ప్రత్యేక విమానం

ప్రతిఒక్కరి రికార్డులను పరిశీలించినట్లు దిల్లీలోని అమెరికా ఎంబసీ అధికారులు వెల్లడించారు. రానున్న రోజుల్లో మరిన్ని విమానాలు అమెరికా నుంచి భారత్‌కు రానున్నాయని వివరించారు. అమెరికా హోంలాండ్ అధికారుల లెక్కల ప్రకారం.. 20,407 మంది భారతీయుల వద్ద సరైన పత్రాలు లేనట్లు గుర్తించిన అధికారులు.. 17,940 మందిని వెనక్కి పంపేందుకు తుది ఉత్తర్వులు జారీ చేశారు. 2,467 మంది ఎన్‌ఫోర్స్‌మెంట్ అండ్ రిమూవల్ ఆపరేషన్స్ నిర్బంధంలో ఉన్నారు. తొలివిడతలో భాగంగా 205 మందిని వెనక్కి పంపించారు. అక్రమవలసదారులపై ట్రంప్ మొదటి నుంచి కఠినంగా ఉంటున్నారు. ఆయన పదవీ బాధ్యతలు చేపట్టడంతో వారి గుర్తింపు, తరలింపు పక్రియను వేగవంతం చేశారు. ఈ క్రమంలోనే ఎల్ పాసో, టెక్సాస్, శాన్ డియాగో, కాలిఫోర్నియాలో ఉన్న 5,000 మంది అక్రమ వలసదారులను ఆయా దేశాలకు తరలించేందుకు పెంటగాన్ సిద్ధమైంది. ఇప్పటికే కొంతమందిని సైనిక విమానాల్లో గటేమాలా, పెరు, హోండూరస్ తదితర దేశాలకు తరలించింది. అక్రమ వలసదారులపై అమెరికా అనుసరిస్తున్న విధానాల పట్ల ఇప్పటికే భారత్ తన స్పందనను తెలిపింది. అక్రమ వలసలకు తాము వ్యతిరేకమని, ఈ అంశం అనేక రకాల వ్యవస్థీకృత నేరాలతో ముడిపడి ఉందని పేర్కొంది. వీసా గడువు ముగిసినా లేదా సరైన దస్త్రాలు లేకుండా భారతీయులు అమెరికాతో సహా ఎక్కడ ఉన్నా వారిని తిరిగి తీసుకువచ్చేందుకు వీలు కల్పిస్తామని భారత విదేశాంగశాఖ స్పష్టం చేసింది.

## పార్టీ గీత దాటితే చర్యలు తప్పవు

- నిరసన స్వరాలకు పిసిసి చీఫ్ హెచ్చరిక

హైదరాబాద్,ఫిబ్రవరి5( వెలుతురు):

కాంగ్రెస్‌లో ఎంతటివారైనా పార్టీ నియమాలకు కట్టుబడి ఉండాల్సిందేనని, పార్టీ నియమాలు పాటించని వారిపై చర్యలు ఉంటాయని టీపీసీసీ అధ్యక్షుడు మహేశ్ కుమార్‌గౌడ్ అన్నారు. గీతదాటితే ఉపేక్షించబోమని అన్నారు. పార్టీ నియమాలు అందరికీ ఒక్కటేనని అన్నారు. గాంధీభవన్‌లో ఏర్పాటు చేసిన మీడియా సమావేశంలో ఆయన మాట్లాడారు. పీసీసీ కమిటీలో 50-60 శాతం ఎస్సీ, ఎస్టీ, బీసీలు ఉంటారని తెలిపారు. మెజార్టీలుగా ఉన్న బీసీ, ఎస్సీ, ఎస్టీలకు రాజకీయంగా న్యాయం జరగటం లేదన్నారు.'కులగణన సర్వే కోసం బీసీ సంఘాలు చాలా ఏళ్లు ఎదురుచూశాయి. గొప్ప కార్యక్రమాన్ని చేపట్టిన కాంగ్రెస్ ప్రభుత్వాన్ని అభినందించాలి. భవిష్యత్‌లో జరిగే జనాభా గణనలోనూ కులగణన అంశాన్ని చేర్చాలి. కేంద్రం చేసే జనగణనలో కులగణన కూడా చేస్తానని భాజపా చెప్పాలి. రాష్ట్రంలో 3.66 శాతం మంది మాత్రమే సర్వేలో పాల్గొనలేదు. వివరాలు ఇవ్వనివారు హైదరాబాద్‌లోనే ఎక్కువగా ఉన్నారు. ఇప్పటి వరకు ఏ రాష్ట్రమూ చేయని ప్రయత్నం తెలంగాణ ప్రభుత్వం చేసింది. చేసిన వారిని అభినందించాల్సింది పోయి దుష్ప్రచారం చేస్తున్నారు' అని మండిపడ్డారు.

# బీసీ కులగణనపై బీఆర్ఎస్ కుట్రలను తిప్పికొట్టాలి

(మొదటి పేజీ తరువాయి..)

ప్రవేశపెట్టిన సందర్భంగా పీసీసీ చీఫ్ బొమ్మ మహేష్ కుమార్ గౌడ్, మంత్రులు పొన్నం ప్రభాకర్, ప్రభుత్వ విప్ బీర్ల ఐలయ్య, ప్రభుత్వ విప్ ఆది శ్రీనివాస్, ప్రభుత్వ రంగ సంస్థల చైర్మన్ వీర్లపల్లి శంకరయ్య, ఎమ్మెల్సీ ఎగ్గె మల్లేషంతో కలిసి కొండా సురేఖ విలేకరులతో మాట్లాడారు. గత కొన్ని దశాబ్దాలుగా రాష్ట్రంలో బీసీల సంఖ్య పెరుగుతున్నా, సామాజిక న్యాయం జరగడం లేదని ఆందోళన వ్యక్తం చేశారు. బీసీలను గత ప్రభుత్వం పూర్తిగా పట్టించుకోలేదని ఆవేదన వ్యక్తం చేశారు. ఆ సమస్యను తీర్చేందుకే తమ సీఎం రేవంత్ రెడ్డి నేతృత్వంలో బీసీల కుల గణన చేపట్టినట్టు చెప్పారు. అఖిల భారత కాంగ్రెస్ నాయకులు రాహుల్ గాంధీ ఆలోచనతో కుల గణన చేశామన్నారు. కుల గణనకి సంబంధించిన స్టేట్ మెంట్ మీదనే అసెంబ్లీ, శాసనమండలిలో తమ ప్రభుత్వం డిస్కసన్‌కు అనుమతి ఇచ్చినట్టు చెప్పారు. ఇంత కీలకమైన అంశాలపై చర్చ జరుగుతున్న సమయంలో బీఆర్ఎస్ చట్టసభ సభ్యులు సమావేశాల మధ్యలోనే వెళ్లిపోవడంతో సరికాదు అన్నారు. ఈ చర్య ద్వారా వారికి బీసీలపై ప్రేమ ఎంత ఉందో అర్థం అవుతుందని సురేఖ గుర్తు చేశారు. బీఆర్ఎస్ హయాంలో సమగ్ర కుటుంబ సర్వే నిర్వహించి బీసీల కోసం ఏమైనా చేశారా? అని ప్రశ్నించారు. కనీసం వారు చేసిన సమగ్ర కుటుంబ సర్వే రిపోర్ట్ అయినా బయట పెట్టారా? అని నిలదీశారు. తమ ప్రభుత్వం బీసీల కోసం చేస్తున్న కృషిని పక్కదారి పట్టించేందుకు, బీఆర్ఎస్ తన సోషల్ మీడియా వేదికల ద్వారా కుల గణన పై నెగెటివ్ ప్రచారం చేస్తున్నారని మండిపడ్డారు. అయితే, కుల గణన అమలును అడ్డుకుంటే బీసీలకే నష్టమని సురేఖ అభిప్రాయపడ్డారు. తాను రెండు కులాల ప్రతినిధిగా చెప్తున్నానని, కుల గణన ఒక చరిత్ర అని వ్యాఖ్యానించారు.

# కుల గణనలో పాల్గొనని వాళ్లు మళ్లీ వివరాలు ఇవ్వొచ్చు

(మొదటి పేజీ తరువాయి..)

హైదరాబాద్,ఫిబ్రవరి5( వెలుతురు):

కులగణన సర్వే విజయవంతంగా పూర్తి చేసి అసెంబ్లీలో ప్రవేశపెట్టడం తో దేశం మొత్తం తెలంగాణ వైపు చూస్తున్నదని డిప్యూటీ సీఎం భట్టి విక్రమార్క మల్లు అన్నారు. సామాజిక న్యాయం అమలుకు ప్రజా ప్రభుత్వం కట్టుబడి ఉందన్నారు. ప్రజా ప్రభుత్వం నిర్వహించిన కుల గణన సర్వే సమాచారాన్ని ప్రభుత్వ విధానపరమైన నిర్ణయాలకు, సామాజిక పరంగా తీసుకునే నిర్ణయాలకు తప్పనిసరిగా వాడుకుంటామని స్పష్టం చేశారు. బుధవారం రాష్ట్ర సచివాలయంలో ఏర్పాటు చేసిన మీడియా సమావేశంలో ఉప ముఖ్యమంత్రి భట్టి విక్రమార్క మాట్లాడారు. రాష్ట్రంలో కుల గణన సర్వే జరుగొద్దని కుట్ర దారులు తప్పుడు ప్రచారం చేసి సర్వేలో పాల్గొనద్దని పిలుపు ఇచ్చినప్పటికీ, రాష్ట్ర ప్రభుత్వం ఆలోచనను అర్థం చేసుకొని సర్వే విజయవంతం కావడానికి ప్రజలు సహకరించి దుష్ప్రచారాన్ని తిప్పి కొట్టారన్నారు. కొన్ని దశాబ్దాలుగా కొన్ని వర్గాల ప్రజలు ఎదురు చూస్తున్న కుల గణన సర్వే పూర్తి చేసి చట్టసభలో ప్రవేశపెట్టడం చాలా సంతోషంగా ఉందన్నారు. కులగణన చాలా పారదర్శకంగా, శాస్త్రీయంగా జరిగిందని వివరించారు. ప్రజా ప్రభుత్వం అధికారంలోకి రాగానే ప్రజలకు ఇచ్చిన హామీని నెరవేర్చడానికి కుల గణన సర్వే మొదలుపెట్టడానికి సుదీర్ఘంగా కసరత్తు చేశామని వివరించారు. 4 ఫిబ్రవరి 2024 న సమగ్ర ఇంటింటి కుటుంబ సర్వే కోసం క్యాబినెట్ నిర్ణయం తీసుకుందని, 16 ఫిబ్రవరి 2024న అసెంబ్లీలో ఏకగ్రీవ తీర్మానం చేశామన్నారు. 10 అక్టోబర్ 2024 న సర్వే కోసం జీవో విడుదల చేశామన్నారు. సర్వే పర్యవేక్షణకు సీనియర్ మంత్రి ఉత్తంకుమార్ రెడ్డి అధ్యక్షతన 19 అక్టోబర్ 2024 న సబ్ కమిటీ ఏర్పాటు చేయడం జరిగిందని తెలిపారు. రాష్ట్రంలోని ప్రతి జిల్లాను 150 కుటుంబాలతో కూడిన ఎన్యూమరేషన్ బ్లాక్ గా విభజించి తద్వారా 94,261 బ్లాక్ లను ఏర్పాటు చేశామన్నారు. రాష్ట్ర వ్యాప్తంగా , 03, 889 ఎన్యుమరేటర్లు మరియు సూపర్వైజర్లను నియమించి వారికి శిక్షణ ఇచ్చి నిరంతరం ఈ పక్రియ విజయవంతంగా పూర్తి కావడం కోసం జిల్లా అడిషనల్ కలెక్టర్లను నోడల్ అధికారిగా నియామకం చేసి, జిల్లా కలెక్టర్ల నిరంతరం పర్యవేక్షణ చేసే విధంగా ప్రభుత్వ ప్రధాన కార్యదర్శి మానిటరింగ్ చేసి పకడ్బందీగా సర్వే పూర్తి చేశామని వివరించారు. సర్వే రాష్ట్రంలోని ప్రజల వివిధ రకాల స్థితిగతులపై ఫుల్ బాడీ చెకప్, ఒక ఎక్సరే లాంటిదన్నారు. వెనుకబడిన వర్గాల అభివృద్ధికి రాష్ట్ర ప్రభుత్వం నిబద్ధతతో ఉందని ఈ సర్వే స్పష్టం చేస్తుందన్నారు. గత కులగణన సర్వేలో పాల్గొనని వారు ఇప్పుడు ఆసక్తి కనబరిచి సమాచారం ఇస్తే తీసుకునేందుకు ప్రభుత్వ సిద్ధంగా ఉన్నదని వెల్లడించారు. ఈ కులగణన సర్వే దశాబ్దాలుగా ప్రజలు ఎదురుచూస్తున్న సమస్యల పరిష్కార మార్గం చూపించే పక్రియగా ఉపయోగపడుతుందన్నారు. మరి కొద్ది రోజుల్లోనే మీడియా మిత్రుల సమావేశం నిర్వహించి కుల గణన సర్వేకు సంబంధించిన అంశాలను డిటైల్డ్ గా ప్రజెంటేషన్ చేసి ప్రజల ముందు ఉంచుతామన్నారు. సర్వే సక్సెస్ కావడానికి మెండుగా సహకరించిన ప్రజలకు, మీడియా మిత్రులకు, శాస్త్రీయంగా సర్వే చేసిన అధికారులకు కృతజ్ఞతలు తెలిపారు. ఈ మీడియా సమావేశంలో ప్రభుత్వ ప్రధాన కార్యదర్శి శాంతికుమారి, ప్రిన్సిపల్ సెక్రెటరీ సందీప్ కుమార్ సుల్తానియా, హైదరాబాద్ కలెక్టర్ అనుదీప్ ఉన్నారు.

# బిసి కులగణన సర్వే తప్పుల తడక

(మొదటి పేజీ తరువాయి..)

హైదరాబాద్,ఫిబ్రవరి5( వెలుతురు):

తెలంగాణ కాంగ్రెస్ ప్రభుత్వం కులగణన సర్వేలో బీసీ జనాభాను తగ్గించి వారిని దారుణంగా వెన్నుపోటు పొడిచిందని బీఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్ అన్నారు. తప్పులతడకగా లెక్కలు వేసి సర్వే పూర్తయిందని చెప్పడం ముమ్మాటికీ వెనకబడిన వర్గాలను మోసం చేయడమేనని ఆయన మండిపడ్డారు. ఈ మేరకు కాంగ్రెస్ అగ్రనేత, ఎంపీ రాహుల్ గాంధీకి కేటీఆర్ లేఖ రాశారు. తెలంగాణలో కాంగ్రెస్ సర్కార్ కులగణన సర్వే పూర్తి చేసిందని లోక్ సభలో మీరు చెప్పడం పార్లమెంట్‌ను తప్పుదోవ పట్టించడమేనని కేటీఆర్ మండిపడ్డారు. లక్షలాది మంది వివరాలు సేకరించకుండా సర్వే ఎలా పూర్తవుతుందని రాహుల్‌ని కేటీఆర్ ప్రశ్నించారు. ఎన్నికల ముందు ఒక మాట.. అధికారంలోకి వచ్చాక మరో మాట మాట్లాడే కాంగ్రెస్ నిజస్వరూపం ఏడాది కాలంగా అనేక రూపాల్లో బయటపడిందని కేటీఆర్ చెప్పుకొచ్చారు. బీసీల జనాభాను తగ్గించి చారిత్రక తప్పిదం చేసిన కాంగ్రెస్ పార్టీని తెలంగాణలోని వెనకబడిన వర్గాలు ఎప్పటికీ క్షమించవని కేటీఆర్ ధ్వజమెత్తారు. గ్యారెంటీల పేరిట చేసిన గారడీని, డిక్లరేషన్ పేరిట చేసిన ఈ దగాను చూసిన తర్వాత వచ్చే స్థానిక ఎన్నికల్లోనే కాదు.. ఏ ఎన్నికల్లోనూ ఇక కాంగ్రెస్ పార్టీని ప్రజలు నమ్మరని కేటీఆర్ అన్నారు. అసెంబ్లీ వేదికగా బీసీ డిక్లరేషన్ ఓ నాటకమని, బీసీలకు స్థానిక ఎన్నికల్లో కల్పిస్తామన్న 42 శాతం రిజర్వేషన్ల హామీ బూటకమని తేలిపోయిందని చెప్పారు. ఈ మేరకు తెలంగాణ బీసీలకు రాహుల్ గాంధీ బేషరతుగా క్షమాపణ చెప్పాలంటూ కేటీఆర్ లేఖలో డిమాండ్ చేశారు. తెలంగాణలో అమలు చేయని హామీలను, ఇక్కడి ప్రజలకు అందిస్తున్నట్లు ఎలా ప్రచారం చేసుకుంటారని రాహుల్ గాంధీని కేటీఆర్ ప్రశ్నించారు. ఈ కులగణన సర్వేను అంశాన్ని ఇతర రాష్టాల్లోనూ వాడుకోవాలనే ఎత్తుగడలో భాగంగానే పార్లమెంట్‌లో దీని ప్రస్థావన తెచ్చారని ఆయన మండిపడ్డారు. కులగణన తప్పులను సవరించాల్సిన బాధ్యత మరిచి బంతిని కేంద్రం పరిధిలోకి నెట్టి చేతులు దులుపుకోవాలని చూస్తే సహించే ప్రసక్తే లేదన్నారు. తెలంగాణ బీసీ సంఘాల నేతలు ఏకంగా కులగణన నివేదికను చించివేసి నిరసన తెలిపారని, రాష్ట్ర ప్రభుత్వం చేసిన కులగణన అంతా తప్పులతడకేనని చెప్పడానికి ఇంతకన్నా ఉదాహరణ ఇంకేం కావాలని అన్నారు. ఈ సర్వేతో బీసీలకు న్యాయం జరగకపోగా కాంగ్రెస్ సర్కార్ తీవ్రమైన అన్యాయం చేసిందని కేటీఆర్ దుయ్యబట్టారు. పదేళ్లలో అగ్రవర్ణాల జనాభా పెరిగి, బీసీల జనాభా తగ్గడం ఎలా సాధ్యమో చెప్పగలరా? రాహుల్ గాంధీ అంటూ కేటీఆర్ ప్రశ్నించారు. వెనకబడిన వర్గాల భవిష్యత్తును నిర్దేశించే కీలకమైన కోటాను తప్పుల కుప్పగా తయారు చేయడం, కాంగ్రెస్ పార్టీకి బీసీల పట్ల ఉన్న నిలువెత్తు నిర్లక్ష్యానికి అద్దంపడుతోందని అన్నారు. తప్పుడు లెక్కల వల్ల రానున్న రోజుల్లో ఉద్యోగ, రాజకీయ అవకాశాలు కోల్పోయే ప్రమాదం ఉందని బీసీ బిడ్డలు ఆందోళన వ్యక్తం చేస్తుంటే, వాస్తవాలు తెలుసుకోకుండా రాహుల్ గాంధీ మాట్లాడటం దారుణమన్నారు. బీసీలకు తీవ్ర అన్యాయం చేసే ఈ ఫెయిల్యూర్ మోడల్‌ను దేశవ్యాప్తంగా అమలు చేయాలని పార్లమెంట్‌లో రాహుల్ కోరడం మరో విడ్డూరమని అన్నారు. పదేళ్ల కిందట అప్పటి బీఆర్ఎస్ ప్రభుత్వం చేపట్టిన సమగ్ర కుటుంబ సర్వేలో బీసీల సంఖ్య 1.85 కోట్లుగా తేలిందని, రాష్ట్ర జనాభాలో ఇది 51 శాతంగా ఉందని కేటీఆర్ గుర్తు చేశారు. మైనారిటీల్లో ఉన్న బీసీలనూ కలిపితే ఆనాడు బీసీల సంఖ్య ఏకంగా 61 శాతానికి చేరిందని స్పష్టం చేశారు. అలాంటిది పదేళ్ల తర్వాత కాంగ్రెస్ సర్కార్ కులగణన సర్వేలో బీసీల జనాభా 1.64 లక్షలకు ఎలా తగ్గిందని, 46 శాతానికి ఎలా పడిపోయిందో చెప్పాలని రాహుల్ గాంధీని ప్రశ్నించారు. దశాబ్ద కాలంలో బలహీన వర్గాల జనాభా తగ్గినట్టు చూపిన ఈ తప్పుడు లెక్కలను ఎవ్వరూ నమ్మే పరిస్థితుల్లో లేరని మాజీ మంత్రి కేటీఆర్ అన్నారు. అసమగ్రంగా జరిగిన సర్వే పూర్తయిందని సాక్షాత్తూ దేశ అత్యున్నత చట్టసభలో పేర్కొనడం ప్రజాస్వామ్యాన్ని అపహాస్యం చేయడమేనని ధ్వజమెత్తారు. అసెంబ్లీ సమావేశాల సాక్షిగా స్థానిక సంస్థల ఎన్నికల్లో బీసీలకు చట్టబద్ధంగా 42 శాతం రిజర్వేషన్లు ఇచ్చే ఉద్దేశం కాంగ్రెస్ పార్టీకి లేదని తేలిపోయిందని కేటీఆర్ మండిపడ్డారు. కామారెడ్డి బీసీ డిక్లరేషన్‌లో ఇచ్చిన హామీని తుంగలో తొక్కి, చివరికి కాంగ్రెస్ పార్టీపరంగా మాత్రమే సీట్లు ఇస్తామని చేతులెత్తేయడం మోసం కాకపోతే మరేంటని కేటీఆర్ నిలదీశారు. కాంగ్రెస్ చేసిన ఈ ద్రోహాన్ని చూస్తూ ఊరుకోవడానికి తెలంగాణలోని బీసీ సమాజం సిద్ధంగా లేదని రాహుల్‌ని లేఖలో హెచ్చరించారు. అధికారంలోకి వచ్చిన ఆరు నెలల్లోనే బీసీ రిజర్వేషన్లు పెంచుతామని మీరిచ్చిన మాటను ఏడాది కాలంలోనే మంటగలిపి బీసీల గొంతు కోశారని తీవ్ర వ్యాఖ్యలు చేశారు. ఎన్నికల్లో లబ్ది పొందడమే ఏకైక లక్ష్యంగా అబద్దాలు ప్రచారం చేసి డిక్లరేషన్లకు ఘోరీ కట్టిన పాపం కాంగ్రెస్‌ను వెంటాడటం ఖాయమని అన్నారు.

# హైబ్రీడ్ అన్యూటీ మోడ్ రోడ్ల నిర్మాణంలో వేగం పెంచాలి

- హ్యామ్ రోడ్ల నిర్మాణంలో కన్‌స్టలెంట్లను గుర్తించండి
- 15 ఏళ్లపాటు కంట్రాక్టర్లే మెయింటెన్ చేసేలా ఒప్పందం
- అధికారులతో ఉన్నతస్థాయి సమీక్షలో మంత్రి కోమటిరెడ్డి



హైదరాబాద్,ఫిబ్రవరి5( వెలుతురు):

రాష్ట్రంలో హైబ్రీడ్ అన్యూటీ మోడ్ రోడ్ల నిర్మాణంలో వేగం పెంచాలని రోడ్లు భవనాల శాఖమంత్రి కోమటిరెడ్డి వెంకట్ రెడ్డి అధికారులను ఆదేశించారు. నియమ, నిబంధనలకు అనుగుణంగా హ్యామ్ రోడ్ల నిర్మాణం చేయాలని అధికారులకు సూచించారు. సచివాలయంలో హ్యామ్ రోడ్లపై ఆర్ అండ్ బీ అధికారులతో మంత్రి కోమటిరెడ్డి వెంకట్ రెడ్డి సమీక్షించారు. మండలం నుంచి జిల్లా కేంద్రానికి మిస్సింగ్ లింక్ రోడ్లు, జిల్లా కేంద్రం నుంచి రాష్ట్ర రాజధానికి మిస్సింగ్ లింక్ రోడ్ల, అప్ గ్రేడేషన్ వంటి మూడు విభాగాలుగా నిర్మాణం చేపట్టాలన్నారు. హ్యామ్ రోడ్ల నిర్మాణంలో కన్‌స్టలెంట్లను గుర్తించి, డీపీఆర్ సిద్ధం చేయాలని ఆదేశించారు. మంచిగా ఉన్న రోడ్లను హ్యామ్ లోకి తీసుకువస్తే కన్‌స్టలెంట్లే బాగుపడుతరు కాబట్టి, అధికారులు హ్యామ్ రోడ్లను గుర్తించే క్రమంలో.. అత్యంత దారుణంగా ఉండి, ప్రజలకు ఇబ్బందులు కలిగిస్తున్న రోడ్లకు ప్రథమ ప్రాధాన్యం ఇవ్వాలని దిశానిర్దేశం చేశారు. రోడ్ల నిర్మాణంలో డివైడర్లు, లైటింగ్, రోడ్డు విస్తరణ, పేవ్ డ్ షోల్డర్స్ ఏర్పాటులో ప్రభుత్వ గైడ్ లైన్స్ పాటించేలా పకడ్బందీగా వ్యవహరించాలని మంత్రి తేల్చిచెప్పారు. 15 ఏండ్ల పాటు హ్యామ్ రోడ్డు తీసుకున్న సంస్థే పూర్తిగా మెయింటినెన్స్ చేయాల్సి ఉన్నందున రోడ్డు నాణ్యతలో రాజీపడకుండా ఉండేలే ప్రతీ ఇంజనీర్ జాగ్రత్తగా పనులను తనిఖీ చేయాలని సూచించారు. ఇప్పటి వరకు మట్టి రోడ్డుగా ఉన్న రోడ్లను గుర్తిస్తే.. తన దృష్టికి తీసుకువస్తే వెంటనే మంజూరీ చేస్తానని అధికారులకు తెలిపారు. అటవీ అనుమతులతో మట్టిరోడ్లుగా ఉన్న రహదారులను భవిష్యత్తులో బీటీగా మార్చేందుకు ప్రణాళికలు సిద్ధం చేయాలని ఆదేశించారు. ప్రజాధనంతో నిర్మిస్తున్న రహదారుల నిర్మాణంలో ఎక్కడా రాజీలేదని.. నాణ్యతలేని పనులు చేస్తే వెంటనే పనులను రద్దు చేస్తామని కోమటిరెడ్డి హెచ్చరించారు. హ్యామ్ రోడ్ల నిర్మాణాలకు సమయం కావాలని అడిగిన కన్‌స్టలెంట్ల అభిప్రాయాలను తోసిపుచ్చారు. ప్రజలు ఇబ్బందులు పడుతుంటే.. సంవత్సరం సమయం తీసుకుంటే ప్రమాదాల్లో చనిపోతే ఏవరు బాధ్యత వహిస్తారని మంత్రి నిలదీసారు. ఏ రోడ్డు నిర్మాణమైన రెండు, మూడు నెలల్లో ప్రారంభించేలా వేగంగా ముందుకు వెళ్లాలని ఆదేశించారు. హ్యామ్ రోడ్ల మంజూరీ రాష్ట్ర పరిధిలోనే ఉన్నందును ఆర్ / బీ డిపార్ట్ మెంట్ వేగంగా అనుమతులు మంజూరీ చేస్తుందని.. కాబట్టి వెంటనే సర్వే, టెండర్ పూర్వ పనులను ప్రారంభించాలని ఆదేశం ఇచ్చారు. జిల్లా కలెక్టర్ స్థాయిలో స్థానిక ప్రజాప్రతినిధుల అభిప్రాయలను తీసుకోని ఎస్.ఈ., ఈఈ తో పాటు ఇతర అధికారులను కలుపుకొని హ్యామ్ రోడ్ల ను ఎంపిక చేసే పక్రియ పూర్తి చేయాలని ఆదేశించారు. వర్షాలు, దశాబ్ద కాలంగా మరమ్మత్తులకు నోచుకోని రహదారులను తక్షణమే ఎస్టిమేట్స్ సిద్ధం చేసి షార్ట్ టెండర్స్ పిలిచి పనులు ప్రారంభించాలన్నారు. ఇప్పటి వరకు 82 నియోజకవర్గాల్లో ఇప్పటి వరకు గుర్తించిన 1690.26 కిలోమీటర్ల రోడ్ల రిపేర్ల పనులను వెంటనే ప్రారంభించేలా టెండర్ పూర్వపక్రియను పూర్తి చేయాలని అధికారులకు సూచించారు. సర్వీస్ రూల్స్ పక్రియ పూర్తి చేసి ఇప్పటికే ఏఈఈ లను డీఈఈలుగా ప్రమోషన్లు ఇచ్చామని, ఈ నెలాఖరుకల్లా డీఈఈ, ఈఈ, ఎస్ఈ లకు ప్రమోషన్లు ఇచ్చే విధంగా కసరత్తు చేయాలని ఉన్నతాధికారులను ఆదేశించారు. సమీక్షలో ఆర్ అండ్ బి స్పెషల్ చీఫ్ సెక్రటరీ వికాస్ రాజ్, స్పెషల్ సెక్రటరీ శ్రీమతి దాసరి హరిచందన, సీఈ (అడ్మిన్) తిరుమల, సీఈ (స్టేట్ రోడ్స్) మోహన్ నాయక్, వివిధ జిల్లాల ఎస్ఈ లు, ఈఈ లు ఇతర అధికారులు.


శ్రీను అన్నకు జన్మదిన శుభాకాంక్షలు
ఏలూరి శ్రీనివాసరావు
TGO - అధ్యక్షులు
జి. సత్యనారాయణ
TGO - ప్రధాన కార్యదర్శి
కె. శ్రీనివాసులు
అధ్యక్షులు
ప్రియమిత్రులు, మానవతావాది, అందరివాడు
తెలంగాణ మెడికల్ అండ్ హెల్త్ గెజిటెడ్ ఆఫీసర్స్ అసోసియేషన్
రాష్ట్ర అధ్యక్షులు
శ్రీ కొప్పనమోని శ్రీనివాసులు గారికి
పుట్టినరోజు శుభాకాంక్షలు
మీరు నిండు నూరేళ్లు ఆయురారోగ్యాలతో, సుఖశాంతులతో వర్ధిల్లాలని మనసారా కోరుకుంటూ....
భవిష్యత్తులో ఇలాంటి జన్మదిన సంబరాలు మరెన్నో జరుపుకోవాలని మనస్ఫూర్తిగా ఆశిస్తున్నాము.
ఎన్. సునీల్‌రాజ్
కార్యదర్శి
ఎస్. రామాంజనేయులు
అసోసియేట్ ప్రెసిడెంట్
ఎ. చంద్రప్రకాష్
ఉపాధ్యక్షులు
జి. నర్సింహా రెడ్డి
ఉపాధ్యక్షులు
జె. విజయ్ కుమార్
ఆర్గనైజింగ్ సెక్రెటరీ
నామాల శ్రీనివాస్
కోశాధికారి
TMHGOA
TELANGANA MEDICAL & HEALTH GAZETTED OFFICERS' ASSOCIATION
(Affiliated to Telangana Gazetted Officer's Association Recognised by Govt. GO.Ms. No. 647 GAD(SW-1) Dt : 08/11/2010 & GO.Ms.No. 406 (SW-1) Dt : 31/07/2012)
Directorate of Medical & Health Services Campus, Koti, Sultan Bazar, Hyderabad. E-mail : tgomh.asso@gmail.com
TGOs
UNITY IS STRENGTH
TELANGANA GAZETTED OFFICERS' ASSOCIATION

# సంపాదకీయం..

## సుప్రీం తీర్పుపైనే బిఆర్ఎస్ ఆశలు !

పార్టీలు మారడం తప్పే...ఒకపార్టీ నుంచి గెలిచిన వారు మరో పార్టీలోకి మారడం అన్నది సర్వసాధారణం అయ్యింది. రాజ్యంగం ప్రకారం కఠిన నిబంధనలు లేకపోవడంతో జంపింగ్ జిలానీలు ఉండనే ఉంటున్నారు. అధికారంలో ఉన్న పార్టీకి సహజంగానే దుంకేస్తున్నారు. ఇంతకాలంగా ఇది నడుస్తూనే ఉంది. తాజాగా తెలంగాణలో పదిమంది బిఆర్ఎస్ ఎమ్మెల్యేలు కాంగ్రెస్ కండువా కప్పుకోవడంతో లొల్లి మొదలయ్యింది. దీనిపై బిఆర్ఎస్ పోరాడుతూనే ఉంది. చివరకు సుప్రీంలో కేసు వేసింది. ఇంతకాలం ఎందుకు చర్య తీసుకో లేదని తాజాగా సుప్రీం ప్రశ్నించడంతో తెలంగాణ అసెంబ్లీ కార్యదర్శి ఆ పదిమందికి నోటీసులు ఇచ్చారు. లిఖిత పూర్వక సమాధానం ఇవ్వాలన్నారు. ఇదంతా ఒక ఎత్తయితే గతంలో ఎమ్మెల్యేను గంపగుత్తగా పార్టీలో చేర్చుకుని కాంగ్రెస్, టిడిపి, సిపిఐలను దెబ్బకొట్టిన చరిత్ర బిఆర్ఎస్ పార్టీది. తెలంగాణ పునరేకీకరణ పేరుతో నిస్సిగ్గుగా ఎమ్మెల్యేలను గోడదాటించారు. ఆనాడు వారి చేసివుండకపోయి వుంటే..ఇవాళ బిఆర్ఎస్ వాదనకు బలం ఉండేది. నిజాయితీ ఉండేది. కానీ తొమ్మిదన్నరేళ్ల పాలనలో చేయని అరాచకం లేదు. తెలంగాణ రావడం ఆ కుటుంబం కోసమే అన్నట్లుగా పాలన సాగించారు. ఇష్టం వచ్చినట్లుగా అప్పులు చేసి, అభివృద్ధి ముసుగేశారు. దాదాపు 7 లక్షల కోట్లు అప్పులుచేసిన పెద్దాయన ఇప్పుడు అసెంబ్లీ మొహం చూడడం లేదు. ఫామ్‌హౌజ్ వీడి బయటకు రావడం లేదు. కేవలం ఆయన కొడుకు, కూతురు, అల్లుడు మాత్రమే రాజకీయాలు నడుపుతున్నారు. అసెంబ్లీలో కూడా అబద్దాలు చెప్పడం అలవాటు చేసుకున్నారు. ఏడాది కాంగ్రెస్ పాలనపై దుమ్మెత్తి పోస్తున్నారు. ఉప ఎన్నికలకు సిద్దంగా ఉండండి అంటూ కెటిఆర్ పార్టీ శ్రేణులకు లీకులు ఇస్తున్నారు. తెలంగాణలో అధికారం కోల్పోయిన బిఆర్ఎస్, తరవాత పార్లమెంట్ ఎన్నికల్లో పూర్తిగా చతికిల పడ్డది. విజయం సాధించక పోవడంతో పలువురు ఎమ్మెల్యేలు కాంగ్రెస్ పార్టీలోకి చేరారు. పదిమంది పోయారనని సరిపెట్టుకోవడానికి కూడా లేదు. గతంలో టిఆర్ఎస్ ఆడిన విధంగానే కాంగ్రెస్ కూడగా పాచికలు వేస్తోంది. బిఆర్ఎస్‌ను బొందపెట్టడమే లక్ష్యంగా కాంగ్రెస్, బిజెపిలు పావులు కదుపుతున్నాయి. ఎందుకంటే ఇప్పటికే అనేకమంది బిఆర్ఎస్‌ను వీడి అధికార కాంగ్రెస్‌లో చేరుతున్నారు. ఎమ్మెల్యేలు జారుకుంటున్నారు. అధికారంలో లేకున్నా ఎపిలో విపక్షంగా టిడిపి ఉన్నా బలంగా నిలబడి తిరిగి అధికారం దక్కించుకుంది. అక్కడ జగన్ ఎన్ని విధాలుగా వేధించినా నేతలు, కార్యకర్తలు టిడిపిని వీడలేదు. కానీ బిఆర్ఎస్‌లో అంతర్గత ప్రజాస్వామ్యం లేదు. ఒక కటుఉంబం చేతిలో పార్టీ ఉండిపోయింది. పదేళ్ల అధికారంలో ఉన్నా కుటుంబ పాలన వల్ల బిఆర్ఎస్ అధికారం కోల్పోయింది. అనేక అక్రమాలను మూటకట్టుకుంది. అవే ఇప్పుడు యమపాశాలై వెన్నాడుతున్నాయి. ఓటమి తరవాత ఇక్కడ బిఆర్ఎస్, ఎపిలో వైసిపి ఒకే తరహా డ్రామాలు ఆడుతున్నాయి. ఎమ్మెల్యేలను లేదా ఎంపిలను లేదా క్షేత్రస్థాయిలో క్యాడర్‌ను చేర్చుకోవడంలో తెలంగాణలో పోటీ కేవలం కాంగ్రెస్, బిజెపిల మధ్యనే ఉంది. ఈ రెండు పార్టీలు ఆధిపత్యం లక్ష్యంగా పెట్టుకుని పోరాడుతున్నాయి. దీంతో విపక్ష బిఆర్ఎస్‌లో చేరేందుకు ఎవరు కూడా ముందుకు రావడం లేదు. పదేళ్ల అధికారంలో ఉన్న పార్టీ ఇంతగా ప్రజల్లో ఆదరణ కోల్పోవడం కేవలం బిఆర్ఎస్‌లో మాత్రమే కనిపిస్తోంది. ఈ క్రమంలో వచ్చే స్థానిక ఎన్నికల్లో బిఆర్ఎస్ అత్యధిక సర్పంచ్ సీట్లు గెలిస్తేనే రాజకీయంగా నిలుస్తుంది. అందుకే మైండ్ గేమ్ ఆడుతోంది. అసెంబ్లీ ఎన్నికల్లో అనూహ్యంగా బీఆర్ఎస్ చతికిల బడటం, కాళేశ్వరం ప్రాజెక్టుపై జరుగు తున్న విచారణ, ఎమ్మెల్సీ కవిత మద్యం కుంభకోణంలో జైలుకు వెళ్లడం, ముఖ్యనేతలు అనుకున్న వారంతా కారు దిగి హస్తం పార్టీలోకో, బిజెపి గూటికో చేరడం వంటి పరిణామాలతో గులాబీ పార్టీ ఉక్కిరి బిక్కిరి అవుతోంది. దీంతో పార్టీ క్యాడర్లో జోష్ నింపేందుకు కేటిఆర్ నిత్యం ఏదో ఒక విధంగా అబద్దాల ప్రచారం అందుకున్నారు. తమ పదేళ్లలో చేయలేని పనులను ఇప్పుడు ప్రస్తావిస్తున్నారు. తమ దోపిడీ రాజ్యాన్ని ప్రజలు మరచి పోయేందుకు డ్రామాలు ఆడుతున్నారు. ఈ క్రమంలో పార్టీ మారిన ఎమ్మెల్యేలపై అనర్హత వేటు వేయించేందుకు సుప్రీంలో కేసు వేసి పోరాడుతున్నారు. పార్టీ మారడం నైతికంగా తప్పే. సుప్రీం దీనిని గుర్తించి తీర్పును ఇస్తే వచ్చే తరాలకు ఇది..ఓ గుణపాఠం కానుంది. ఇదంతా రానున్న వారం రోజుల్లో తేలుతుందా అన్నది చూడాలి. ఇకపోతే అసెంబ్లీ సమావేశాలకు ఇక్కడ కెసిఆర్, అక్కడ జగన్ హాజరు కావడం లేదు. ఇలా హాజరుకాని వారిని ఎమ్మెల్యేలగా ఎందుకు పరిగణించాలో కూడా చట్టంలో చెప్పలేదు. అందువల్ల దీనిపైనా చర్చ చేయాల్సి ఉంది. అసెంబ్లీకి ఎందుకురారో చెప్పడం లేదు. కెసిఆర్, జగన్ అసెంబ్లీ సమావేశాల్లో కీలకంగా వ్యవహరిస్తారని అంతా అనుకున్నారు. కానీ అలాంటిదేమీ జరగలేదు. అసెంబ్లీ ద్వారా ప్రజల్లో ఉండేందుకు వచ్చిన అవకాశాన్ని వదులుకున్నారు. త్వరలోనే పెద్ద బహిరంగ సభ పెట్టి కాంగ్రెస్‌ను కడిగి పారేస్తానని అంటున్నారు. అయితే ఇప్పటికిప్పుడు బిఆర్ఎస్‌ను ప్రజలు నమ్మే పరిస్థితి లేదు. గులాబీ పార్టీని నిలుపుకునేందుకు మాజీ సీఎం ఆ పార్టీ అధినేత కేసీఆర్ రంగంలోకి దిగుతారని అనుకుంటున్నారు. త్వరలోనే కాంగ్రెస్ ప్రభుత్వం కూలుతుందని బిజపి, బిఆర్ఎస్‌లు ప్రచారం చేస్తున్నా అది పెద్దగా ప్రజలు పట్టించుకునే స్థాయిలో లేదు. స్థానిక ఎన్నికల తర్వాత బిఆర్ఎస్ పార్టీ ఉనికి కోల్పోతుందని కాంగ్రెస్ జోస్యం చెబుతోంది. బీఆర్ఎస్ దుకాణం బంద్ అవుతుందని, దాదాపు 25 మంది ఎమ్మెల్యేలు కారు దిగడం ఖాయమని ప్రచారం సాగుతోంది. బీఆర్ఎస్ లో నలుగురు మాత్రమే ఉంటారని, మిగతా వారంతా బయటకు రావడం ఖాయమని గులాబీ నేతలను మానసికంగా కృంగదీసేలా మంత్రులు తమ వ్యాఖ్యలు ముమ్మరం చేస్తున్నారు. అయితే స్థానిక ఎన్నికల్లో బలాబలాలు ఎలా ఉంటాయన్నది చూడాలి. అలాగే పార్టీ మారిన ఎమ్మెల్యేలపై సుప్రీం తీర్పు ఎలా ఉంటుందో చూడాలి.

## నాకు షోకాజ్ నోటీసు ఇవ్వడానికి మీరెవరు అంటూ ప్రశ్నించిన మల్లన్న



(రాపర్తి భాస్కర్ గౌడ్)
**వెలుతురు, హైదరాబాద్ బ్యూరో, ఫిబ్రవరి 5:**
కాంగ్రెస్ పార్టీ నాయకులకు వార్నింగ్ ఇచ్చిన కాంగ్రెస్ ఎమ్మెల్సీ తీన్మార్ మల్లన్న ,నాకు నోటీసులు ఇవ్వడానికి మీరెవరు.కాంగ్రెస్ పార్టీ మీ అయ్య జాగీరా అని ప్రశ్నించారు,అలాగే కాంగ్రెస్ పార్టీ మాది.నన్ను బెదిరించాలని చూస్తే నడవదుఅంటూ హెచ్చరించారు, నాకు అన్యాయం చేయాలని చూస్తే పండవెట్టి తొక్కుతా అని ఘాటుగా స్పందించారు,కొంతమంది కాంగ్రెస్ పార్టీ ఎమ్మెల్యేలు కులగణన సర్వే బాలేదని చెప్పకుండా, పారదర్శకంగా ఉందని భజన చేస్తున్నారని తీన్మార్ మల్లన్న మండిపడ్డారు ,ఇది సమగ్ర కుల సర్వే కాదు.అగ్రకుల సర్వే - కాంగ్రెస్ ఎమ్మెల్సీ తీన్మార్ మల్లన్న ఆరోపించారు. తనకు షోకాజ్ నోటీసు ఇవ్వడాన్ని సవాల్ చేస్తూ తాను పార్టీ అదిష్టానం కు ఫిర్యాదు చేస్తానని మల్లన్న స్పష్టం చేశారు, తీన్మార్ మల్లన్నకు కాంగ్రెస్ పార్టీ క్రమశిక్షణ కమిటీ షోకాజ్ నోటీసు తీన్మార్ మల్లన్నకు కాంగ్రెస్ పార్టీ క్రమ శిక్షణ కమిటీ షోకాజ్ నోటీసు ఇచ్చింది, సమగ్ర కుల గణన ఫామ్ ను నిప్పు పెట్టి దహనం చేసిన విషయమై వివరణ ఇవ్వాలని కోరుతూ తీన్మార్ మల్లన్నకు నోటీసును అందించారు.


అలాగే తీన్మార్ మల్లన్న పై మంత్రి సీతక్క తో పాటు పలువురు కాంగ్రెస్ పార్టీ నేతలు ఆగ్రహం వ్యక్తంచేశారు, మల్లన్న ఏ పార్టీ లో ఉన్నాడు ఆయన ఏ పార్టీ ని టార్గెట్ చేస్తున్నారు అనేది ఆయనకే తెలియాలని వారు డిమాండ్ చేస్తున్నారు, ఇలాంటి తప్పుడు ప్రచారాలు చేస్తే సహించేది లేదని హెచ్చరించారు,

## ప్రజావాణి ద్వారా ప్రజల సమస్యలకు చర్యలుతీసుకుంటున్నాం: మంత్రి సీతక్క



(రాపర్తి భాస్కర్ గౌడ్)
**వెలుతురు, హైదరాబాద్ బ్యూరో, ఫిబ్రవరి 5:**
ప్రభుత్వ ప్రజావాణి ద్వారా ప్రజల సమస్యలను ప్రత్యక్షంగా వింటున్నామని వాటి పరిష్కారానికి చర్యలు తీసుకుంటామని మంత్రి సీతక్క పేర్కొన్నారు,భూ సమస్యలు, రుణమాఫీ, రేషన్ కార్డులు, ఇళ్ల అంశాల్లో ప్రజలు ఎదుర్కొంటున్న ఇబ్బందులను తక్షణమే పరిష్కరించేందుకు చర్యలు తీసుకుంటున్నామని మంత్రి సీతక్క తెలిపారు,అలాగే రాష్ట్ర ప్రభుత్వం ప్రవేశ పెట్టిన పథకాలను,కుల గణనను ప్రశ్నించే హక్కు బీఆర్ ఎస్ నాయకులకులేదని మంత్రి సీతక్క అన్నారు . గత 10 ఏళ్ల బీఆర్ ఎస్ ప్రభుత్వ పాలనలో ఎందుకు చేయలేదు? బీసీ సామాజిక వర్గాన్ని తక్కువ చేసి, వారిని అధికారం నుంచి దూరం పెట్టిన టీఆర్ఎస్ నేతలు నేడు ఎలాంటి నైతిక హక్కుతో మాట్లాడుతున్నారని మంత్రి సీతక్క ప్రశ్నించారు, రాష్ట్ర ప్రభుత్వం అమలు చేస్తున్న ప్రజా సంక్షేమ పథకాలను ప్రజల్లోకి తీసుకెళ్లాల్సిన అవసరముందని ఆమె పేర్కొన్నారు, ప్రజలు తమ సమస్యలను ప్రభుత్వానికి వివరించి తమ సమస్యలను పరిష్కరించుకోవాలని మంత్రి సీతక్క సూచించారు , ప్రజల కోసం పనిచేసే ప్రజా ప్రభుత్వం అని ప్రజల కోసం నిరంతరం కృషి చేస్తున్న ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి, రాష్ట్ర మంత్రి వర్గం అని సీతక్క పేర్కొన్నారు, తెలంగాణ రాష్ట్రం లో నిరంతర అభివృద్ధి జరుగుతుందని మంత్రి తెలిపారు, తెలంగాణ రాష్ట్రం లో గడిచిన పది సంవత్సరాలుగా ఎన్నో సమస్యలు ఉన్నాయని వాటికి నేడు ప్రజా ప్రభుత్వం పరిష్కారం చూపుతుందని మంత్రి పేర్కొన్నారు, తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం చేపట్టిన అన్ని పథకాలు అమలు చేస్తున్నామని మంత్రి సీతక్క తెలిపారు,

## బీజేపీకి జైకొట్టిన ఢిల్లీ ఓటర్లు




**వెలుతురు, న్యూ ఢిల్లీ, ఫిబ్రవరి 5:**
పీపుల్స్ పల్స్ - కొడిమో సంస్థలు సంయుక్తంగా ఢిల్లీ లో నిర్వహించిన సర్వేలో బీజేపీకి జైకొట్టనున్నారని వెల్లడైంది. 27 సంవత్సరాల తరువాత ఢిల్లీ ఓటర్లు బీజేపీకి పట్టం కట్టబోతున్నారు - పీపుల్స్ పల్స్ - కొడిమో, ఢిల్లీ ఓటర్లు 27 సంవత్సరాల తరువాత బీజేపీకి జైకొట్టనున్నారు - పీపుల్స్ పల్స్ - కొడిమో, డబుల్ ఇంజన్ సర్కార్ను కోరుకుంటున్న ఢిల్లీ ఓటర్లు - పీపుల్స్ పల్స్ - కొడిమో ఢిల్లీ అసెంబ్లీ ఎన్నికల్లో బీజేపీ 51 - 60, ఆమ్మాద్మీ పార్టీ 10-19, కాంగ్రెస్, ఇతరులు ఒక్క సీటు కూడా గెలిచే అవకాశం లేదు - పీపుల్స్ పల్స్ - కొడిమో సంస్థలు నిర్వహించిన ఎక్జిట్ పోల్ లో వెల్లడైంది. ఢిల్లీ అసెంబ్లీ ఎన్నికల్లో బీజేపీ 48.5 - 52.5, ఆమ్మాద్మీ పార్టీ 36.5 - 40.5, కాంగ్రెస్ 6.5-85, ఇతరులు 3.1-5.1 ఓట్లు పొందే అవకాశం ఉన్నట్లు - పీపుల్స్ పల్స్ - కొడిమో సంస్థలు నిర్వహించిన ఎక్జిట్ పోల్ లో వెల్లడైంది. ఆమ్మాద్మీ పార్టీకే జైకొట్టిన మహిళా ఓటర్లు - పీపుల్స్ పల్స్ - కొడిమో, మహిళా ఓటర్లలో బీజేపీపై ఆమ్మాద్మీ పార్టీ 8.3 శాతం ఆధిక్యత కనబరుస్తోంది. మహిళలు ఆమ్మాద్మీ పార్టీకి 50.20, బీజేపీకి 41.90, కాంగ్రెస్కు 6.10, ఇతరులకు 1.90 మద్దతిస్తున్నారు - పీపుల్స్ పల్స్ - కొడిమో ,బీజేపీకి బ్రాహ్మణులు, రాజ్పుత్, యాదవ్, జాట్, బనియా, కశ్మీరీ పండిట్లు, గుప్త సామాజికవర్గాలు మద్దతిస్తున్నారు. అగ్రవర్ణాల వారు, వెనుకబడిన ఓబీసీలు బీజేపీకి, దళితులు ఆమ్మాద్మీ పార్టీకి మద్దతిస్తున్నారు. హిందువులు, జైన్లు, ఇతరులు బీజేపీకి, ముస్లింలు, సిక్కులు ఆమ్మాద్మీ పార్టీకి మద్దతిస్తున్నారు. బీజేపీకి పూర్వాంచల్, ఢిల్లీ, ఉత్తరాది, హర్యానాబి, పాహడి ప్రాంతాలకు చెందిన ప్రజలు మద్దతిస్తుండగా, ఆమ్మాద్మీ పార్టీకి పంజాబీలు, దక్షిణాది ప్రజలు మద్దతిస్తున్నారు. ఆమ్మాద్మీ పార్టీకి దళితులు, ముస్లింలు, సిక్కులు, జాతవ్, చమార్, వాల్మీకి సామాజికవర్గాల్లో అధిక మద్దతు లభిస్తోంది. పంజాబీలు, దక్షిణాది ఓటర్లు ఆమ్మాద్మీ పార్టీకి మద్దతిస్తున్నారు. మోస్ట్పాపులర్ లీడర్గా కేజ్రీవాల్, డబుల్




ఇంజన్ సర్కార్ వల్లనే ఢిల్లీ అభివృద్ధి చెందుతుందని ప్రజలు అభిప్రాయంమధ్యతరగతి వారు, ధనవంతులు, బీజేపీకి, పేదలు ఆమ్మాద్మీ పార్టీకి మద్దతు ప్రకటించారు. కాంగ్రెస్ పార్టీ చీలిస్తున్న ఓట్ల వలన ఆమ్మాద్మీ పార్టీ నష్టపోతోంది.ముస్లింలు, దళితులు, ఓటర్లలో చీలిక బీజేపీకి కలిసొచ్చింది. పీపుల్స్ పల్స్ డైరెక్టర్ ఆర్.దిలీప్ రెడ్డి పర్యవేక్షణలో ఢిల్లీ ఎక్జిట్ పోల్ ను సీనియర రీసెర్చర్ జి.మురళికృష్ణ, రీసెర్చర్లు జంపాల ప్రవీణ్, మురళికృష్ణ శర్మ, ప్రదీప్, లక్ష్మి తదితరులు నిర్వహించారు. డేటా అనాలసిస్, టెక్నికల్ సపోర్ట్ ను కొడిమో టెక్నాలజీ సొల్యూషన్ సంస్థ అందించింది.

## వేవ్స్ 2025 'రీల్ మేకింగ్' పోటీలకు 3,300కు పైగా ఎంట్రీలు

- **దేశవ్యాప్తంగానే కాక 20 దేశాల నుంచి కళాకారుల నమోదు**

**వెలుతురు 05 ఫిబ్రవరి 2025 పిఐబీ హైదరాబాద్:**
ప్రపంచ దృశ్య, శ్రవ్య సదస్సు (వేవ్స్)లో నిర్వహించనున్న 'రీల్ మేకింగ్' పోటీలకు అద్భుత స్పందన లభించింది. దేశవ్యాప్త భాగస్వామ్యంతో పాటు 20 దేశాల నుంచి 3,379 మంది నమోదు చేసుకున్నారు.

**క్రియేట్ ఇన్ ఇండియా**

వేవ్స్ లో కీలక కార్యక్రమంగా ప్రారంభిస్తున్న ఈ పోటీ.. మీడియా, వినోద రంగాల్లో అంతర్జాతీయ కేంద్రంగా ఎదుగుతున్న భారత్ ప్రాధాన్యాన్ని చాటుతుంది. డిజిటల్ సృజనాత్మక ఆర్థిక వ్యవస్థ దేశంలో వేగంగా విస్తరిస్తున్న తీరునూ ఇది ప్రతిబింబిస్తుంది. కేంద్ర ప్రభుత్వ 'క్రియేట్ ఇన్ ఇండియా' దార్శనికతకు అనుగుణంగా రూపొందించిన ఈ పోటీలు దేశం నలుమూలలతోపాటు అంతర్జాతీయంగానూ ప్రతిభావంతులైన కళాకారులకు సాధికారిక అవకాశాన్ని కల్పిస్తున్నాయి. ఈ పోటీల్లో ఆఫ్ఘనిస్థాన్, అల్బేనియా, అమెరికా, ఆంటిగ్వా, బార్బుడా, బంగ్లాదేశ్, యూఏఈ, ఆస్ట్రేలియా, జర్మనీ తదితర దేశాల నుంచి గణనీయ సంఖ్యలో కళాకారులు పోటీల్లో పాల్గొంటున్నారు. భారత సృజనాత్మక రంగ ప్రాధాన్యం పెరుగుతుందనడానికి, ప్రపంచవ్యాప్తంగా ఉన్న సృజనకారులకు ప్రధాన వేదికగా వేవ్స్ నిలుస్తుందనడానికి ఈ అంతర్జాతీయ స్థాయి భాగస్వామ్యం నిదర్శనం. తవాంగ్ నుంచి పోర్ట్ బ్లెయిర్ వరకు: దేశవ్యాప్తంగా వెల్లివిరుస్తున్న కథనోత్సాహం




## బంగారం ధరలు పరుగు

- **రోజువారీగా వరుసగా పెరుగుదల**
- **ధర 86,240 రూపాయలకు చేరిక**



**న్యూఢిల్లీ,ఫిబ్రవరి5( వెలుతురు):**
బంగారం ధరలు ఆల్ టైం రికార్డు ధరకు చేరుకున్నాయి. 24 క్యారెట్ల బంగారం 10 గ్రాముల ధరపై బుధవారం 1040 రూపాయలు పెరిగింది. దీంతో.. రికార్డ్ స్థాయిలో బంగారం ధర 86,240 రూపాయలకు చేరుకుంది. 22 క్యారెట్ల బంగారం ధర కూడా950 రూపాయలు పెరిగి 78,100 నుంచి 79,050 రూపాయలకు ఎగబాకింది. బంగారం ధరలు పెరుగుతున్న తీరు చూస్తుంటే ఫిబ్రవరి నెలాఖరు నాటికే తులం బంగారం ధర 90 వేల మార్క్?ను దాటిపోవచ్చని బులియన్ మార్కెట్ నిపుణులు అంచనా వేస్తున్నారు. గత పదిరోజుల్లో బంగారం ధర జనవరి 27, జనవరి 28, ఫిబ్రవరి 3న మాత్రమే తగ్గింది. మిగిలిన ఏడు రోజుల్లో ఫిబ్రవరి 2న బంగారం ధరలు స్థిరంగా ఉన్నాయి. వరుసగా కాకపోయినా బంగారం ధరలు ఆరు రోజులు అమాంతం పెరిగి ప్రస్తుతం పసిడిని అత్యంత ప్రియమైందిగా మార్చేశాయి. జనవరి 27న హైదరాబాద్ మార్కెట్?లో 24 క్యారెట్ల బంగారం 10 గ్రాముల ధర 82,250 రూపాయలు. ఫిబ్రవరి 5న 86,240 రూపాయలు. పది రోజుల్లో 3990 రూపాయలు పెరిగింది. ఈ లెక్కన ఫిబ్రవరి ముగిసే లోపు బంగారం ధర 90 వేల మార్క్‌ను చేరుకోవడం పెద్ద కష్టమేమీ కాకపోవచ్చు. 22 క్యారెట్ల బంగారం ధర కూడా ఇదే దారిలో వెళుతుండటం గమనార్హం. జనవరి 27న 22 క్యారెట్ల బంగారం ధర 75,400 రూపాయలు ఉండగా ఫిబ్రవరి 5న 79,050 రూపాయలకు చేరుకుంది. 22 క్యారెట్ల బంగారం ధర కూడా పది రోజుల్లో 3650 రూపాయలు పెరిగింది. వెండి కూడా బంగారం పెరుతున్న తీరులో పెరుగుతుంది. ఫిబ్రవరి 4న కిలో వెండి ధర లక్షా 6వేలు ఉండగా, ఫిబ్రవరి 5న 1000 రూపాయలు పెరిగి లక్షా 7వేలు పలికింది.

## సమగ్ర సర్వేపై సిఐడి విచారణ

- **సీఎం రేవంత్‌కు షబ్బీర్ అలీ లేఖ**



**హైదరాబాద్,ఫిబ్రవరి5( వెలుతురు):**
భారాస హయాంలో నిర్వహించిన సమగ్ర కుటుంబ సర్వేపై సీఐడీ విచారణ జరిపించాలని ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డికి ప్రభుత్వ సలహాదారు, మాజీ మంత్రి షబ్బీర్ అలీ లేఖ రాశారు. 2014లో చేసిన సమగ్ర కుటుంబ సర్వేలో అవకతవకలు చోటు చేసుకున్నాయని, వాటిపై దర్యాప్తు చేయించాలని కోరారు. ఆ సర్వే ద్వారా ప్రజలను తప్పుదారి పట్టించారని ఆరోపించారు. పదేళ్లు అధికారంలో ఉన్న భారాస.. సర్వేకి సంబంధించిన గణాంకాలను అధికారికంగా విడుదల చేయలేదన్నారు.'సమగ్ర కుటుంబ సర్వేలో దాదాపు నాలుగు లక్షల మంది సిబ్బంది పాల్గొన్నారు. ప్రజల ఆధార్ నంబర్లు, రేషన్ కార్డు వివరాలు, బ్యాంకు సమాచారం, ఎల్‌పీజీ కనెక్షన్లు, వాహన రిజిస్ట్రేషన్ల సమాచారం, ఇతర వ్యక్తిగత వివరాలతో కూడిన 94 అంశాలతో సమాచారం సేకరించారు. సర్వేకు రూ.100 కోట్లు ఖర్చు చేసినా.. సర్వే నివేదికను మాత్రం అసెంబ్లీలో ప్రవేశపెట్టలేదు. తద్వారా ఆర్థికపరమైన దుర్వినియోగం జరిగింది. రాష్ట్ర ప్రజల సున్నితమైన డేటాను ప్రైవేటు సంస్థలకు విక్రయించి ఉండొచ్చు. ప్రభుత్వ నిధులను దుర్వినియోగం చేశారని, పౌరుల డేటాను ఇతరులకు బదిలీ చేసినట్లు అనుమానాలు ఉన్నాయి. దర్యాప్తు చేయిస్తే వాస్తవాలు బయటకు వస్తాయి' అని లేఖలో పేర్కొన్నారు.

# ఎన్నికల్లో గెలిచిన రెండు నెలల్లోనే అక్రమ వాటర్ లను తొలగింపు చేస్తా

## - ఊట్ల చంద్ర రెడ్డి



కూకట్ పల్లి ఫిబ్రవరి 5 వెలుతురు: రేపు జరిగే ఎన్నికల్లో మరోమారు అధ్యక్షుడిగా గెలుపొందిన రెండు నెలల్లోనూ పాపిరెడ్డి నగర్ బస్తీలో కొనసాగుతున్న అక్రమ వాటర్ ప్లాంట్ ను తొలగింపు చేస్తానని ఆవు దూడ గుర్తుతో అధ్యక్షుడిగా పోటీ చేస్తున్న ఊట్ల చంద్ర రెడ్డి అన్నారు. మంగళవారం సాయంత్రం పాపిరెడ్డి నగర్ బస్తీలోని 12వ రోడ్ లో నిర్వహించిన ఆత్మీయ సమావేశం (ఎన్నికల బహిరంగ సభ) కు బస్తి ఇంటి యజమానులు పెద్ద ఎత్తున హాజరై ముక్త కంఠంతో చంద్ర రెడ్డికి మద్దతు తెలిపారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ బస్తీ అభివృద్ధి కోసం తాను అహర్నిశలు శ్రమిస్తున్న విషయం ఇంటి యజమానులు అందరికీ తెలిసిన విషయమన్నారు. సమస్యల పరిష్కారం కోసం స్థానిక ప్రజాప్రతినిధులు, అధికారులు అందిస్తున్న సహకారానికి బస్తి వాసుల తరపున ప్రత్యేక కృతజ్ఞతలు తెలిపారు. నిరంతరం ప్రజల మధ్య ఉండే తనపై అసత్య ఆరోపణలు చేస్తూ ఎన్నికల్లో గెలిచేందుకు ప్రత్యర్థి క్రూరమృగం విశ్వప్రయత్నం చేస్తుందన్నారు. ఇంటి యజమానులను తప్పుదోవపట్టిస్తూ ఓట్లు దండుకొని అందళమెక్కలని ప్రయత్నిస్తున్న మృగాన్ని ఓడగొట్టి బస్తి నుంచి తరిమివేసేందుకు ప్రతి ఒక్కరు సిద్ధంగా ఉండాలన్నారు. దేవదేవుళ్లకు ప్రతిరూపం ప్రజల ఆరాధ్యమైన అవుదూడ గుర్తుపై ఓటు వేసి అత్యధిక మెజారిటీతో మరోసారి అధ్యక్షుడిగా తనను గెలిపించాలని చంద్రారెడ్డి ఇంటి యజమానులకు విజ్ఞప్తి చేశారు. బస్తి లో అక్రమ వసూళ్లకు పాల్పడుతున్నాడని తండ్రి సమానంగా భావించే హన్మంత్ రెడ్డి ప్రత్యర్థులు ఇచ్చిన స్క్రిప్ట్ ను పట్టుకొని నా పై అసత్య ఆరోపణలు చేయడం దురదృష్టకరం. ఇదే విషయమై నేను ఎక్కడ వసూళ్లకు పాల్పడ్డానో నిరూపించాలని హన్మంత్ రెడ్డి ని నిలదీయగా ప్రత్యర్థులు చెప్పినట్లు చేయాల్సి వచ్చిందని నన్ను క్షమించమని హన్మంత్ రెడ్డి వివరణ ఇచ్చినట్లు చంద్రారెడ్డి బస్తి వాసుల సమక్షంలో తెలిపారు. గత ఎన్నికల్లో ఓడిన ప్రత్యర్థి రాంరెడ్డి కి తమ కమిటీ ప్రధాన కార్యదర్శి భగవంత రెడ్డి, కోశాధికారి నర్సింహులు ముదిరాజ్ ఇతర కమిటీ సభ్యుల సలహాల మేరకు ఆలయ కమిటీ ప్రధాన కార్యదర్శిగా దొడ్ల రామ్ రెడ్డికి అవకాశం కల్పించాము. గత మూడేళ్ల కాలంలో తాను కూడా ఓ సభ్యుడిగా ఉండి తీరా ఎన్నికల సమయంలో ప్రత్యర్థుల పంచిన పోయి తనపై అసత్య ఆరోపణలు చేయడం దురదృష్టకరం . అదిగాక ఎన్నికల్లో పోటీ చేస్తున్న అభ్యర్థుల గుర్తుకు సంబంధించిన విషయంలో ఒక రూమ్ లో ఆవు దూడను, పులిని ఉంచితే ఆవు దూడ ను తిని పులి బయటకు వస్తుందంటూ ఎగతాళి ప్రచారాలతో తన క్రూరత్వాన్ని చూపిస్తున్నారు. ఆలయ ప్రధాన కార్యదర్శిగా కొనసాగిన తాను ఇలాంటి వ్యాఖ్యలు చేస్తూ ప్రజల మనోభావాలను దెబ్బతీసే విధిగా ప్రవర్తిస్తూ గెలవాలనే క్రూరమృగంలా ప్రయత్నం చేస్తున్నాడు. ఇలాంటి వ్యక్తులు సహకరిస్తున్న ప్రత్యర్థి ని తప్పక ఓడించాల్సిన పరిస్థితి ఇంటి యజమానులపై ఉందని చంద్రారెడ్డి స్పష్టం చేశారు.

### రామకృష్ణారెడ్డి బస్తికి ఒరగబెట్టింది ఏమీలేదు : కె.వెంకటేష్

పాపిరెడ్డి నగర్ బస్తి కి తానే ఫౌండర్ అంటూ బస్తి వాసులను తికమక పెట్టె రామకృష్ణ రెడ్డి బస్తి కి ఒరగబెట్టింది ఏమిలేదని స్థానిక నేత కె.వెంకటేష్ పేర్కొన్నారు. ఆత్మీయ సమ్మేళనం లో భాగంగా నిర్వహించిన బహిరంగ సమాశంలో ఆయన పాల్గొని మాట్లాడుతూ చంద్రారెడ్డి పై అసత్య ఆరోపణలు చేస్తే ఊరుకోమని హెచ్చరించారు. ఒకరినొకరు కొట్టుకున్న అభ్యర్థులందరూ ఏకమై బస్తీని అభివృద్ధి పథంలో నడిపే నాయకుడు చంద్రారెడ్డి ని ఓడించేందుకు విశ్వప్రయత్నం చేస్తున్నారన్నారు. 07న జరిగే ఎన్నికల్లో ఆవు దూడ గుర్తుపై ఓటు వేసి అధ్యక్షుడిగా చంద్ర రెడ్డిని మరోమారు గెలిపించాలని వెంకటేష్ ఇంటి యజమానులకు విజ్ఞప్తి చేశారు.

### బస్తి అభివృద్ధి కి చంద్రారెడ్డి చేస్తున్న సేవలు ఎనలేనివి..సీనియర్ నేత శ్రీనివాస్ రెడ్డి

పాపిరెడ్డి నగర్ బస్తి లోని ప్రతి సమస్యను ఎప్పటికప్పుడు తెలుసుకొని స్థానిక ప్రజాప్రతినిధులు అధికారుల దృష్టికి తీసుకువెళ్లి పరిష్కరిస్తున్న చంద్రారెడ్డి సేవలు ఎనలేని వని పాపిరెడ్డి నగర్ బస్తీకి చెందిన సీనియర్ నాయకుడు శ్రీనివాస్ రెడ్డి కొనియాడారు. బస్తీలో నిర్వహించిన ఆత్మీయ సమావేశంలో ఆయన మాట్లాడుతూ గత పది సంవత్సరాలుగా బస్తీని ఎంతగానో అభివృద్ధి పరిచిన ఘనత చంద్రారెడ్డికి మాత్రమే దక్కిందన్నారు. మరోమారు చంద్రారెడ్డి ని అధ్యక్షులుగా గెలిపించుకోవాలని ఇంటి యజమానులకు విజ్ఞప్తి చేశారు. ఆలోచనతో పనిచేసే నాయకులు కావాలి కానీ, ఆవేశపరులు మనకు అవసరం లేదన్నారు. ప్రతి ఒక్కరిని ఆప్యాయంగా పలకరిస్తూ బస్తివాసులు అందుబాటులో ఉంటూ అభివృద్ధి ధ్యేయంగా ముందుకు వెళ్లే చంద్ర రెడ్డి నాయకత్వంలోనే బస్తి వాసులందరూ నడవాలి అనుకుంటున్నట్లు శ్రీనివాస్ రెడ్డి తెలిపారు. ఈ 07 న జరిగే ఎన్నికల్లో ఆవు దూడ గుర్తుపై ఓటు వేసి చంద్రారెడ్డిని మరోమారు అత్యధిక మెజార్టీతో గెలిపించుకోవాల్సిన బాధ్యత ఇంటి యజమానుల పైనే ఉందని ఆయన స్పష్టం చేశారు.

### బస్తీ సమస్యల పరిష్కారమే చంద్రారెడ్డి ధ్యేయం సీనియర్ మహిళా నాయకురాలు శ్రీలత

బస్తీలోని ప్రతి సమస్యను ఎప్పటికప్పుడు తెలుసుకొని సంబంధిత అధికారులు ప్రజాప్రతినిధులకు తెలియపరచి పరిష్కరించడమే చంద్రారెడ్డి ఏకైక లక్ష్యమని బస్తీకి చెందిన సీనియర్ మహిళా నాయకురాలు శ్రీలత తెలిపారు. ఆత్మీయ సమావేశానికి హాజరైన ఆమె మాట్లాడుతూ బస్తీ సమస్యలను చంద్రారెడ్డి దృష్టికి తీసుకు వెళ్ళగానే తక్షణమే పరిష్కరించే చంద్రారెడ్డి నాయకత్వంలోని మహిళలందరూ నడుస్తామని స్పష్టం చేశారు ఏడున్న జరిగే ఎన్నికల్లో ప్రతి ఒక్కరు ఆవు దూడ గుర్తుపై ఓటు వేసి చంద్రారెడ్డిని అత్యధిక మెజార్టీతో గెలిపించాలని ఆమె విజ్ఞప్తి చేశారు ఫోటోలకు ఫోజులు ఇచ్చే నాయకుల ను మట్టి కల్పించాల్సిన అవసరం ప్రతి ఒక్కరిపై ఉందని శ్రీలత పేర్కొన్నారు.

### ప్రతి ఒక్కరు ఓటు హక్కును వినియోగించుకోవాలి సీనియర్ నాయకుడు మారెళ్ల శ్రీనివాస్

ఈ నెల 7 శుక్రవారం నాడు ఉదయం ఏడు గంటల నుంచి సాయంత్రం ఐదు గంటల వరకు పాపిరెడ్డి నగర్ బస్తీలోని రోడ్ నెంబర్ 9 శ్రీ పోచమ్మ తల్లి ఆలయంలో నిర్వహించే సంక్షేమ సంఘం ఎన్నికల్లో ఇంటి యజమానులు అందరూ తప్పక తమ ఓటు హక్కును వినియోగించుకోవాలని బస్తీకి చెందిన సీనియర్ నాయకుడు మారెళ్ల శ్రీనివాస్ పిలుపునిచ్చారు .అభివృద్ధి కోసం అహర్నిశలు శ్రమించే చంద్రారెడ్డిని ఆవు దూడ గుర్తుపై ఓటు వేసి అధ్యక్షుడిగా మారో మారు గెలిపించుకోవాల్సిన అవసరం ఇంటి యజమానుల పైనే ఉందని ఆయన పేర్కొన్నారు. ఓటు వేసేందుకు వచ్చి ఇంటి యజమానులు స్టీరింగ్ కమిటీ ఇచ్చిన ఐడి కార్డుతో పాటుగా ఏదైనా ప్రభుత్వ గుర్తింపు కార్డును తప్పక తమ వెంట తీసుకుని వచ్చి ఓటు వేయాలని శ్రీనివాస్ విజ్ఞప్తి చేశారు.



## ఎస్సీ వర్గీకరణను అమలు చేసి అభినవ అంబేద్కరుడైన ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి..

- ఎ బ్లాక్ ఉపాధ్యక్షుడు ఎం. యుగంధర్ రెడ్డి..

**కూకట్ పల్లి ఫిబ్రవరి 5**

**వెలుతురు:**



ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి ఎస్సీ వర్గీకరణను తెలంగాణ అసెంబ్లీలో ప్రవేశపెట్టి ఆమోదం తెలిపి అభినవ అంబేద్కర్ గా పేరుందొారాని కూకట్ పల్లి నియోజకవర్గం కాంగ్రెస్ పార్టీ ఎ బ్లాక్ ఉపాధ్యక్షుడు మాదిరెడ్డి యుగంధర్ రెడ్డి పేర్కొన్నారు. బుధవారం విడుదల చేసిన ఓ ప్రకటనలో ఆయన మాట్లాడుతూ భారత రాజ్యాంగ నిర్మాత డా.బాబా సాహెబ్ భీమ్ రావు అంబేద్కర్ ఆశించిన సామాజిక న్యాయం కాంగ్రెస్ పార్టీతోనే సాధ్యం అయిందని ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి రుజువు చేశారని అన్నారు. మాదిగ జాతి గత 30 సంవత్సరాలుగా కంటున్న కలలు నేడు సాకారం అయ్యిందని పేర్కొన్నారు. ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి ఎవరూ చేయని సాహసాన్ని చేసి అసెంబ్లీలో బిల్లును ప్రవేశ పెట్టడం ఆషామాషీ కాదని పేర్కొన్నారు. మాదిగ జాతి ప్రజల గుండెల్లో నేడు సిఎం దేవునిగా కొలుస్తున్నారని పేర్కొన్నారు. ఎస్సీ వర్గీకరణకు ఎంతగానో కృషి చేసిన మంద కృష్ణ మాదిగను అభినందిస్తున్నట్లు పేర్కొన్నారు. ఎస్సీ వర్గీకరణతో ఉద్యోగ నియామకాల్లో మాదిగలకు మంచి అవకాశాలు లభిస్తాయని పేర్కొన్నారు. మాదిగల అభివృద్దే కాంగ్రెస్ పార్టీ ధ్యేయమని పేర్కొన్నారు.


## ట్యాంక్ బండ్ పై కార్మిక సంఘాలు నిరసన

(రాపర్తి భాస్కర్ గౌడ్)

**వెలుతురు, హైదరాబాద్ బ్యూరో, ఫిబ్రవరి 5:**




ఆల్ ఇండియా సెంట్రల్ ట్రేడ్ యూనియన్స్ పిలుపుమేరకు, జాతీయ ఐ ఎన్ టి యూ సి అధ్యక్షులు డాక్టర్ జి సంజీవరెడ్డి నాయకత్వన జరిగిన ధర్నాలో పాల్గొన్న రాష్ట్ర కార్మిక సంఘాల నాయకులు. కేంద్ర ప్రభుత్వం ఇటీవల ప్రవేశపెట్టిన బడ్జెట్ కార్మిక రైతు వ్యతిరేక ప్రజావ్యతిరేక బడ్జెట్ కు నిరసనగా బుధ వారం హైదరాబాదు ట్యాంక్ బండ్ వద్ద అంబేద్కర్ విగ్రహం దగ్గర ఐ ఎన్ టి యు సి తో సహా ఏఐటియుసి,హెచ్ ఎం ఎస్,సి ఐ టి యు,ఐ ఎఫ్ టి యు,ఇతర కార్మిక రైతు సంఘాలు ధర్నా నిర్వహించారు . ఈ ధర్నా కార్యక్రమాన్ని ఉద్దేశించి కార్మిక సంఘాల నేతలు మాట్లాడారు, ఈ కార్యక్రమంలో రాష్ట్ర ఐఎన్టీయూసీ ప్రధాన కార్యదర్శి ఎరగాని నాగన్న గౌడ్, ఆర్ డి చంద్రశేఖర్ ,ఆదిల్ షరీఫ్ ,బి భాస్కర్ రెడ్డి కార్యక్రమంలో పాల్గొన్న టి అంజి రెడ్డి ,ఆర్టీసీ యూనియన్ కే రాజిరెడ్డి, ఆటో క్యాబ్ ట్రాన్స్పోర్ట్ యూనియన్ మల్లేష్ గౌడ్ ,నరసింహారెడ్డి, రామకృష్ణారెడ్డి,ఉపేందర్, పెద్ద ఊరే బ్రహ్మయ్య, హమీద్ భాయ్, మిషన్ భగీరథ యూనియన్ నాయకులు ఫీల్డ్ అసిస్టెంట్స్ యూనియన్ నాయకులు భారీగా ధర్నాలు పాల్గొన్నారు.


# ఎల్ బి నగర్ కూలీల మృతి పై స్పందించిన ఎల్ బి నగర్ ఎమ్మెల్యే

- మృతి చెందిన కూలీలకు 25 లక్షల పరిహారం ఇవ్వాలని డిమాండ్
- పనులు నిర్వహిస్తున్న సంస్థ యాజమాన్యం పై చర్యలు తీసుకోవాలని డిమాండ్

(రాపర్తి భాస్కర్ గౌడ్)







**వెలుతురు, హైదరాబాద్ బ్యూరో, ఫిబ్రవరి 5:** రంగారెడ్డి జిల్లా,ఎల్.బి.నగర్ నియోజకవర్గ పరిధిలోని ఎల్.బి.నగర్ పోలీస్ స్టేషన్ వెనుక భాగంలో కూతవేటు దూరంలో అపార్ట్మెంట్ నిర్మాణానికి చేపట్టిన సెల్లార్ గోడ కూలి ముగ్గురు కార్మికులు మృతి చెందిన ఘటన ఎల్బీనగర్ పోలీస్ స్టేషన్ పరిధిలో బుధవారం జరిగింది. ఎల్బీనగర్ లోని సితార్ హోటల్ వెనుక ప్రాంతంలో సెల్లార్ తవ్వకాలు చేపడుతున్నారు. ఇతర జిల్లాలకు చెందిన కూలీలు పనులు చేస్తుండగా సెల్లార్ గోడ కూలింది. భారీస్థాయిలో మట్టి గడ్డలు మీద పడడంతో ముగ్గురు కార్మికులు అక్కడికక్కడే మృతిచెందారు. మరికొందరు తీవ్ర గాయాలతో హాస్పిటల్ లో చికిత్స పొందుతున్న నేపథ్యంలో ఈ సంఘటన విషయం తెలుసుకున్న ఎల్.బి.నగర్ శాసనసభ్యులు దేవిరెడ్డి సుధీర్ రెడ్డి ప్రమాద ఘటన ప్రదేశం లో పర్యటించి ప్రమాదం జరిగిన తీరును తెలుసుకున్నారు. అనంతరం కామినేని హాస్పిటల్ లో చికిత్స పొందుతున్న భిక్షపతి అనే కూలీ ని పరామర్శించారు. ఎమ్మెల్యే సుధీర్ రెడ్డి ఈ ఘటనపై మాట్లాడుతూ మృతి చెందిన కూలీల కుటుంబాలకు 25 లక్షల రూపాయలు, హాస్పిటల్ నందు చికిత్స పొందుతున్న కూలీలకు 10 లక్షల రూపాయలు పరిహారం ఇవ్వాలని డిమాండ్ చేశారు. అలాగే జీ.హెచ్.ఎం.సీ.అధికారులు కూడా స్పందించి యాజమాన్యం మీద కఠిన చర్యలు తీసుకోవాలని ఎమ్మెల్యే సుధీర్ రెడ్డి ఆదేశించారు. ఈ సెల్లార్ వ్యవహారంలో ఎలాంటి నిబంధనలు పాటించకుండా పనులు చేస్తు నిర్లక్ష్యంగా వ్యవహరించారని ఎ మ్మెల్యే అధికారుల మీద మండిపడ్డారు. ఈ కార్యక్రమంలో మాన్సూరాబాద్ డివిజన్ మాజీ కార్పొరేటర్ కొప్పుల విఠల్ రెడ్డి,డివిజన్ అధ్యక్షులు జక్కిడి మల్లారెడ్డి, మాజీ అధ్యక్షులు టంగుటూరి నాగరాజు,యువ నాయకులు జక్కిడి రఘువీర్ రెడ్డి మరియు తదితర నాయకులు కార్యకర్తలు పాల్గొన్నారు.

### మృతుల వివరాలు

కాగా మృతుల వివరాలు ఇలా ఉన్నాయి, మృతుల కుటుంబం ఖమ్మం జిల్లా సీతారామపురం తండా వాసులు రాము, వాసు మరియు వీరయ్య లుగా గుర్తించారు,వీరంతా ఒకే కుటుంబానికి చెందినవారు కావడంతో అ తండాలో తీవ్ర విషాదం నెలకొంది,కాగా ఎల్ బి నగర్ పోలీసులు ఈ ఘటనపై కేసు నమోదుచేసి దర్యాప్తు చేపట్టారు, అయితే అపార్మెంట్ సెల్యూలర్ కు అనుమతి ఉన్నదని జి హెచ్ ఎం సి టౌన్ ప్లానింగ్ అధికారి అక్బర్ తెలిపారు, సంఘటన జరిగిన స్థలాన్ని వెంటనే ఆయన పరిశీలించారు, ఈ ఘటనపై విచారణ జరిపి నివేదిక ను పై అధికారులకు అందిస్తామని ఆయన తెలిపారు,

# ప్రధానమంత్రి మోదీ గారి ఆశీస్సులతో తెలంగాణ సుస్థిర అభివృద్ధి తథ్యం

- ఇది బీజేపీ కే సాధ్యం: తెలంగాణ బీజేపీ నాయకుడు బొక్క బాల్ రెడ్డి

**రాజేంద్రనగర్ వెలుతురు ఫిబ్రవరి 05:**




తెలంగాణ ప్రగతి, సమగ్ర, సుస్థిర అభివృద్ధి కి నిదర్శనం గా ఈ ఏడాది కేంద్ర బడ్జెట్ లో కేటాయింపులు ఉన్నాయి అని తెలంగాణ బీజేపీ నాయకుడు బొక్క బాల్ రెడ్డి పేర్కొన్నారు. కేంద్ర ప్రాయోజిత పథకాల అమలుకి 14 వేల కోట్లు ఇవ్వడం ద్వారా ప్రతి ఇంటికి లబ్ధి చేకూరేలా బడ్జెట్ కేటాయింపులు జరిగాయి అని అన్నారు. అలవి కానీ హామీలతో గద్దెనెక్కిన కాంగ్రెస్ ప్రభుత్వం అభివృద్ధి చేతకాక ప్రజల్ని కష్టపాలు చేస్తే, తెలంగాణ ప్రతి ప్రజానీకానికి సొంత ఇల్లు ఉండాలి అని ప్రధానమంత్రి ఆవాస్ యోజన కింద 2.5 లక్షల ఇళ్లను కేంద్రం మంజూరు చేసింది అన్నారు. కాజీపేట కోచ్ ఫ్యాక్టరీ, జహీరాబాద్ కి ఇండస్ట్రియల్ స్మార్ట్ సిటీ, రోడ్ల అభివృద్ధికి నిధులు,స్మార్ట్ సిటీ మిషన్ కి నిధులు ఇలా ఎన్నో ఉపయోగపడే కేటాయింపులు జరిపిన బడ్జెట్ ఈ కేంద్ర బడ్జెట్ అని హర్షం వ్యక్తం చేశారు. సాక్షాత్తు మంత్రులే కమషన్ లు తీసుకుంటున్నారు అని సొంత పార్టీ ఎమ్మెల్యే లు మీటింగ్ లు పెట్టుకోవడంతో ఏం చేయాలో తెలియని కాంగ్రెస్ నాయకులు బడ్జెట్ కోసం అవాకులు చెవాకులు మాట్లాడుతున్నారు అని, అసలు బడ్జెట్ మీద మాట్లాడాల్సిన తెలంగాణ మంత్రి గారు కనీసం నోరు మెదపడం లేదని విమర్శించారు. ఇకనైనా కాంగ్రెస్ నాయకులు ప్రజల కోసం పని చేయడం మొదలు పెట్టి,కేంద్రం కేటాయించిన బడ్జెట్ కి మాచింగ్ గ్రాంట్ లు కేటాయించి తెలంగాణ ప్రజల అభివృద్ధికి పారు పడాలి అని అన్నారు. మోదీ గారి ప్రభుత్వం కేటాయించిన బడ్జెట్ ఫలితాలు చేరేలా కాంగ్రెస్ ప్రభుత్వాన్ని నిలదీయాలి అని బాల్ రెడ్డి ప్రజలని కోరారు. తెలంగాణ కి బడ్జెట్ కేటాయింపులు చేసిన ప్రధానమంత్రి మోడీ గారికి బాల్ రెడ్డి ఆధ్వర్యంలో రాజేంద్రనగర్ నాయకులు పాలనిషేకం నిర్వహించారు బాబురావు సదానందం క్రాంతి బాలకృష్ణ సందీప్ శ్రీనివాస్ రెడ్డి పద్మ సప్న సరితమల్లేష్ వంశీ కిరణ్ మరియు బిజెపి కార్యకర్తలు పాల్గొన్నారు

# భారత ప్రధాని నరేంద్ర మోదీ గారికి, కేంద్ర ఆర్థిక మంత్రి నిర్మల సీతారామన్ గారికి పాలాభిషేకం చేసిన బిజెపి ఆదిభట్ల మున్సిపాలిటీ

- కార్యక్రమానికి ముఖ్య అతిథులుగా పాల్గొన్న బిజెపి రాష్ట్ర నాయకులు బోసుపల్లి ప్రతాప్, నిట్టు శ్రీశైలం







**ఇబ్రహీంపట్నం వెలుతురు ఫిబ్రవరి 05:**

దేశ ప్రజలందరికి నచ్చిన మోదీ సర్కార్ వికసిత్ భారత్ 12 లక్షల వరకు ఆదాయంపై పన్ను మినహాయింపు ప్రకటనతో భారత ప్రధానిశ్రీ నరేంద్ర మోదీ గారికి, కేంద్ర ఆర్థిక మంత్రి నిర్మల సీతారామన్ గారికి పాలాభిషేకం ఆదిభట్ల మున్సిపాలిటీ బిజెపి అధ్యక్షుడు గజ్జల నరసింహారెడ్డి గారి ఆధ్వర్యంలో జాతీయ రహదారిపై బొంగులూరు చౌరస్తా లో పాలాభిషేకం నిర్వహించారు. బిజెపి ఓబిసి మోర్చా రాష్ట్ర అధికార ప్రతినిధి, కరీంనగర్ జిల్లా ఇన్చార్జి, నిట్టు శ్రీశైలం మాట్లాడుతూ మోదీ పాలనలోనే ఆదాయపు పన్ను పై అత్యంత అధిక మినహాయింపు పరిమితులు ఇవ్వబడ్డాయి.. మొదటి నుండి మధ్య తరగతి ప్రజల ప్రగతికి పాటుపడిన ఏకైక ప్రధాని మన నరేంద్ర మోదీ గారు. మధ్యతరగతి కుటుంబాలు ఎన్నో ఏండ్లుగా ఎదురుచూసిన కల నెరవేరింది. ప్రధాని నరేంద్ర మోదీ గారి నాయకత్వంలో రూపొందించిన బడ్జెట్ 2025 – 26తో మధ్యతరగతి కుటుంబాలపై, ఉద్యోగులపై ఉన్న పన్ను భారాన్ని తగ్గించింది. 12 లక్షల వరకు ఆదాయం పై పన్ను మినహాయింపు ప్రకటనతో కొన్ని కోట్ల మంది ప్రజలు సంబరాలు చేసుకోవడానికి కారణమైన ప్రధానిశ్రీ నరేంద్ర మోదీ గారికి, కేంద్ర ఆర్థిక మంత్రి నిర్మల సీతారామన్ గారికి ప్రజలందరి తరపున హార్దిక ధన్యవాదాలు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథులు బిజెపి రాష్ట్ర క్రమశిక్షణ సభ్యులు బోసుపల్లి ప్రతాప్, బిజెపి ఓబిసి మోర్చా రాష్ట్ర అధికార ప్రతినిధి, కరీంనగర్ జిల్లా ఇన్చార్జి, నిట్టు శ్రీశైలం, ఆదిభట్ల మున్సిపాలిటీ బిజెపి ఫ్లోర్ లీడర్, బిజెపి రంగారెడ్డి జిల్లా కార్యదర్శి పొట్టి శ్రీరాములు, కార్యక్రమంలో పాల్గొన్న వారు పార్లమెంట్ కో కన్వీనర్, యలిగపల్లి నారాయణ యాదవ్, బీజేవైఎం రంగారెడ్డి జిల్లా ప్రధాన కార్యదర్శి బూర దిలీప్ గౌడ్, జిల్లా మీడియా సెల్ కన్వీనర్ ఉడుదల అశోక్ గౌడ్, జిల్లా నాయకులు మనోహర్ లాల్, మున్సిపల్ మహిళా మోర్చా అధ్యక్షురాలు శ్రీదేవి, బిజెపి సీనియర్ నాయకులు భవాని దేవదాస్, గజ్జల వెంకటరెడ్డి, మున్సిపల్ ఓబీసీ అధ్యక్షులు కొత్త వెంకటేష్ గౌడ్, మున్సిపల్ ఉపాధ్యక్షులు గణేష్ గౌడ్, మున్సిపల్ యువ మోర్చ ప్రధాన కార్యదర్శి రావుల మహేష్, బోగిడి జంగయ్య, సిద్దగోని జై బాబు గౌడ్, బొగిడి ఐలయ్య, బిజెపి నాయకులు కార్యకర్తలు అభిమానులు తదితరులు పాల్గొన్నారు.

# కేంద్రమంత్రి రాందాస్ అధవలె గారిని ఢిల్లీలో జరిగే బీసీ రౌండ్ టేబుల్ సమావేశానికి ఆహ్వానించిన బీసీ నేతలు



**హైదరాబాద్ వెలుతురు ఫిబ్రవరి 05:**

ఢిల్లీలోని ఏపీ భవన్లో ఫిబ్రవరి 6 తేదీ ఉదయం 11 గంటలకు జాతీయ బీసీ సంక్షేమ సంఘం అధ్యక్షుడు రాజ్యసభ సభ్యులు ఆర్ కృష్ణయ్య గారి అధ్యక్షతన జరిగే ఢిల్లీలోని బీసీ రౌండ్ టేబుల్ సమావేశానికి ముఖ్యఅతిథిగా కేంద్ర సోషల్ జస్టిస్ మినిస్టర్ శ్రీ రాందాసు అదావలే గారిని ఆహ్వానించిన ఆంధ్రప్రదేశ్ జాతీయ బీసీ సంక్షేమ సంఘం అధ్యక్షుడు బోను దుర్గా నరేష్ యాదవ్ జాతీయ బీసీ సంక్షేమ సంఘ కన్వీనర్ గుజ్జ కృష్ణ జాతీయ బీసీ సంక్షేమ సంఘం అధికార ప్రతినిధి ఢిల్లీ ఇంచార్జ్ కర్రి వేణుమాధవ్ కార్యక్రమంలో పాల్గొన్న ఆంధ్రప్రదేశ్ జాతీయ బీసీ సంఘం లియువజన అధ్యక్షుడు రాయుడు రాకేష్ (కాకా) బిసి నాయకుడు అశోక్ బిసి నాయకురాలు విజయలక్ష్మి పవన్ తదితరులు పాల్గొన్నారు.

# కుసుమ ధర్మన్న కళా పీఠం ఆధ్వర్యంలో ప్రజావాగ్గేయకారుడు గోరంటి వెంకన్నకు, మరియు డాక్టర్ బిక్కీ కృష్ణ గారికి కుసుమ ధర్మన్న జాతీయ జీవన సాఫల్య పురస్కారాలు ప్రధానం 2025



**హైదరాబాద్ వెలుతురు ఫిబ్రవరి 05:**

మార్చి 16 రవీంద్ర భారతి లో ఉదయం 10 గంటలకు మాకొద్దీ నల్లదొరతనం అంటూ ఎలుగెత్తి చాటిన సుప్రసిద్ధ కవి, గేయ రచయిత, ప్రసిద్ధ సాహితీవేత, సంఘసంస్కర్త, బడుగు జీవుల చైతన్య పతాక, దళిత సాహిత్య స్ఫూర్తి ప్రదాత, సామాజిక వైతాళికుడు కుసుమ ధర్మన్న పేరిట ఏటా ప్రదానం చేస్తున్న ప్రతిష్ఠాత్మకమైన కుసుమ ధర్మన్న జాతీయ జీవన సాఫల్య పురస్కారం ఈ సంవత్సరం 2025 లో ఇద్దరికీ ఇవ్వదలిచారు వారిలో ఒకరు తెలంగాణకు చెందిన సుప్రసిద్ధి కవి ప్రజా వాగ్గేయకారుడు కేంద్ర సాహిత్య అకాడమీ పురస్కార గ్రహీత శాసనమండలి సభ్యులు గోరంటి వెంకన్నకు మరియు రాయలసీమకు చెందిన సుప్రసిద్ధ కవి విమర్శకులు గజల్ కవి, రచయిత నవ్యాంధ్ర రచయితల సంఘం అధ్యక్షులు, సభా సామ్రాట్ కళా రత్న బిక్కి కృష్ణ గారికి ఇవ్వడం జరుగుతుందని కుసుమ ధర్మన్న కళాపీఠం చైర్పర్సన్ డాక్టర్ రాధాకుసుమ, సెక్రటరీ పీ బడే సాబ్ ఒక ప్రకటనలో తెలిపారు వారిరువురు అంగీకరించినందుకు ప్రత్యేక ధన్యవాదాలు తెలుపుతూ శు భాకాంక్షలు తెలిపారు.

# టీజీనోస్ డైరీ ని ఆవిష్కరించిన జి హెచ్ ఎం సి కమీషనర్ ఇలంభర్తి




**వెలుతురు, హైదరాబాద్, ఫిబ్రవరి 5:**

బుధవారం నాడు హైదరాబాద్ జీహెచ్ ఎంసీ కమిషనర్ కె, ఇ లంభార్తి టీజీవోస్ అసోసియేషన్ హైదరాబాద్ జిల్లా డైరీ – 2025 ని ఆవిష్కరించారు. ఈ కార్యక్రమంలో ఎంబి. క్రిష్ణా యాదవ్ (అధ్యక్షులు ) మహ్మద్ అబ్దుల్లా ఖాదర్ (సెక్రటరీ )టీజీవోస్ అసోసియేషన్ హైదరాబాద్ తో పాటు హైదరాబాద్ నగరం, ఇతర మున్సిపల్ కార్పొరేషన్ లో పని చేస్తున్న అధికారులు, ఉద్యోగులు మరియు సిబ్బంది పాల్గొన్నారు,

# ఈనెల 24 నుంచి మార్చి 1 వరకు కీసర గుట్ట శ్రీ రామలింగేశ్వర స్వామి బ్రహ్మోత్సవాలు

- చీఫ్ వీప్ పట్నం మహేందర్ రెడ్డి
- మేడ్చల్ మల్కాజిగిరి జిల్లా కలెక్టరేట్ లో జరిగిన సమీక్షా

(రాపర్తి భాస్కర్ గౌడ్)

**వెలుతురు, హైదరాబాద్ బ్యూరో, ఫిబ్రవరి 5:**

కీసర గుట్ట శ్రీ రామలింగేశ్వర స్వామి దేవాలయ బ్రహ్మోత్సవాలలో దైవ దర్శనం కల్పించడంలో సామాన్య ప్రజలకు పెద్దపీట వేయాలని ప్రభుత్వ చీఫ్ విప్ డాక్టర్ పట్నం మహేందర్ రెడ్డి అన్నారు.బుధవారం కలెక్టరేట్ విసి హాల్ లో ఏర్పాటు చేసిన కీసర గుట్ట శ్రీ రామలింగేశ్వర స్వామి దేవాలయ బ్రహ్మోత్సవాల పై జరిగిన సమీక్షా సమావేశానికి ఎంఎల్ఎ మల్లారెడ్డితో కలిసి ప్రభుత్వ చీఫ్ విప్ డాక్టర్ పట్నం మహేందర్ రెడ్డి ముఖ్య అతిథిగా హాజరయ్యారు. ఈ సందర్భంగా చీఫ్ విప్ మాట్లాడుతూ ఈ నెల 26న మహాశివరాత్రిని పురస్కరించుకొని దైవదర్శనం కోసం వచ్చే సామాన్య ప్రజలకు ఏలాంటి ఇబ్బందులు కలుగకుండా సకాలంలో ఏర్పాట్లు పూర్తి చేయాలని జిల్లా యంత్రాంగానికి సూచించారు. కీసర గుట్ట శ్రీ రామలింగేశ్వర స్వామి దేవాలయ బ్రహ్మోత్సవాలుఈ నెల 24 నుండి మార్చి 1 వ తేదివరకు నిర్వహించడం జరుగుతుందని,ఈ ఉత్సవాలకు 6 నుండి 7 లక్షల మంది భక్తులు హాజరవుతారని, జిల్లాలోని వివిధ శాఖల జిల్లా అధికారులు ఒకరికొకరు సమన్వయం చేసుకుంటూ ఏర్పాట్లు పూర్తి చేయాలని సూచించారు. ఈ బ్రహ్మోత్సవాలకు అవసరమైన నిధులను ముఖ్యమంత్రి తో మాట్లాడి తప్పకుండా అందిస్తామని అన్నారు. మేడ్చేల్ మల్కాజిగిరి జిల్లా కలెక్టరు గౌతమ్ మాట్లాడుతూ మన జిల్లాలో కీసర గుట్ట (కేసరగిరి) శ్రీ రామలింగేశ్వర స్వామి దేవాలయ బ్రహ్మోత్సవాలను ప్రతి సంవత్సరం ఎంతో ఘనంగా, వైభవంగా జరుపుకుంటామన్నారు. ఈసారి కూడా బ్రహ్మోత్సవాలను ఘనంగా వైభవంగా జరుపుకునేందుకు అన్ని శాఖల అధికారులు సమన్వయంతో ఏర్పాట్లు పూర్తి చేయాలని అన్నారు. బ్రహ్మోత్సవాలకు అవసరమైన అన్ని రకాల సౌకర్యాలు కల్పించి భక్తులకు ఎలాంటి ఇబ్బందులు తలెత్తకుండా అన్ని రకాల చర్యలు తీసుకోవాలని జిల్లా కలెక్టర్ సూచించారు. దైవ దర్శనానికి ఏర్పాటు చేసే 6 క్యూ లైన్ లలో మూడు క్యూ లైన్ లను సామాన్య భక్తులకు ఏర్పాటు చేసి వారికి ఎలాంటి ఇబ్బంది కలుగకుండా చూడాలని కలెక్టర్ ఆలయ అధికారులను ఆదేశించారు. శీఘ్ర దర్శనం, అభిషేకం టిక్కెట్లు ఆన్లైన్ లో కూడా అందుబాటులో ఉంటాయన్నారు. భక్తులకు త్రాగునీరు, నిత్యావసరాలు కావలసిన నీటిని సరఫరా చేయాలని మిషన్ భగీరథ అధికారులకు కలెక్టర్ సూచించారు. 24 గంటలు పారిశుద్ధ్య కార్మికులతో దేవాలయ ప్రాంగణం, పరిసర ప్రాంతమంతా పరిశు భ్రాంగా ఉండేలా చర్యలు తీసుకోవాలన్నారు. వాహనాల పార్కింగ్ స్థలంలో ఎలాంటి అవాంతరాలు తలెత్తకుండా తగిన రీతిలో బారికేడింగ్ ఏర్పాటు చేయాలని ఆర్ అండ్ బి అధికారులకు సూచించారు. స్థానికంగా ఉన్న వాటర్ ట్యాంకులను శుభ్రపరిచి, అవసరమైన చోట మరుగుదొడ్ల మరమత్తులు, లేని చోట తాత్కాలిక టాయిలెట్లను ఏర్పాటు చేయాలన్నారు. నిరంతరాయంగా విద్యుతు సరఫరా చేసి రహదారి వెంట విద్యుత్ దీపాలను ఏర్పాటు చేయాలని విద్యుత్తు శాఖ అధికారులకు సూచించారు. కొలను దగ్గర గజ ఈతగాళ్లను అందుబాటులో ఉంచాలని మత్స్య శాఖ అధికారులను ఆదేశించారు. 24 గంటల పాటు అంబులెన్సులతో కూడిన వైద్య సదుపాయాలు అందుబాటులో ఉండేలా చర్యలు తీసుకోవాలని జిల్లా వైద్య అధికారిని ఆదేశించారు. భక్తుల సౌకర్యార్థం అన్ని ప్రాంతాల నుండి అదనపు బస్సులను, ఏర్పాటు చేయాలనీ ఆర్టీసీ అధికారులను సూచించారు. వయోవృద్ధులు, దివ్యంగులకు ఇబ్బంది కలుగకుండా వై జంక్షన్ నుండి దేవాలయం వరకు ఉచిత ఆటోలను, షెటిల్ బస్సులను ఉంచాలన్నారు. భక్తుల సౌకర్యార్థం ఎక్కడికక్కడే సైన్ బోర్డ్స్ ఏర్పాటు చేయాలన్నారు. ఎలాంటి అవాంఛనీయ సంఘటనలు తలెత్తకుండా పొలిసు శాఖ వారు తగిన బందోబస్తు ఏర్పాటు చేసి, అన్ని శాఖల సమన్వయం తో సమీకృత కంట్రోల్ రూమ్ ఏర్పాటు చేసి పోలీస్ శాఖ వారు పర్యవేక్షించాలని సూచించారు. ట్రాఫిక్ సమస్యలు తలెత్తకుండా చర్యలు తీసుకోవాలన్నారు. ఆలయ పరిసర ప్రాంతాలలో అగ్ని మాపక సిబ్బంది, ఫైర్ ఇంజిన్ అందుబాటులో ఉండేలా చూడాలని అన్నారు. డిసిపి పద్మజ మాట్లాడుతూ కీసర గుట్ట శ్రీ రామలింగేశ్వర స్వామి దేవాలయ బ్రహ్మోత్సవాల ఏర్పాట్ల నిర్వహాణలో జిల్లా అధికారులందరు వారివారికి కేటాయించిన పనులను నిర్ణీత సమయంలో పూర్తి చేయాలని సూచించారు. ఏర్పాట్ల నిర్వహాణలో ఏవైన సమస్యలు వస్తే సంబంధిత శాఖలు సమన్వయం చేసుకుంటూ పనులు పూర్తి చేయాలన్నారు. ఈ సమావేశంలో జిల్లా అదనపు కలెక్టర్లురాధికా గుప్తా, విజయేందర్ రెడ్డి, డిఆర్ఓ హరిప్రియ, కీసర ఆర్డిఓ వెంకట ఉపేందర్ రెడ్డి, ఆలయ చైర్మన్ తటాకం నారాయణ శర్మ, ఆలయఈఓ సుధాకర్ రెడ్డి, పోలీసు అధికారులు, సంబంధిత శాఖల జిల్లా అధికారులు తదితరు పాల్గొన్నారు.



## నాలుగు సంవత్సరాలు గా తాను చేసిన చేసిన అభివృద్ధి పనులను పిపిటి రూపంలో ప్రజలకు నివేదిక ఇచ్చిన కార్పొరేటర్ మహాలక్ష్మి రామన్ గౌడ్




**హైదరాబాద్ వెలుతురు ఫిబ్రవరి 05:**
హిమాయత్ నగర్ డివిజన్ కార్పొరేటర్ మహాలక్ష్మి రామన్ గౌడ్ కార్పొరేటర్ గా నాలుగు సంవత్సరాలు పూర్తి చేసుకున్న సందర్భంగా ప్రజలకు ఇచ్చిన మాట ప్రకారం తను చేసిన అభివృద్ధి పనులను పిపిటి రూపంలో ప్రజలకు నివేదిక ఇవ్వడం జరిగింది ఈ కార్యక్రమంలోని భాగంగా కాంగ్రెస్ శ్రీధర్ నాయకులు జి.రామన్ గౌడ్ గారి పుట్టినరోజు సందర్భంగా కేక్ కట్ చేసి వారికి హిమాయత్ నగర్ వాసులు కార్యక్రమానికి విచ్చేసి వారికి శుభాకాంక్షలు తెలపడం జరిగింది. ఈ సందర్భంగా వారు కొంతమంది ఎవరైతే సమాధిక సేవ చేస్తారో వాళ్లకి శాలువా కప్పి సత్కరించడం జరిగింది.

## బీసీ సర్వే తొందర పాటులో అధిక పొరపాట్లు చేసిన కాంగ్రెస్ ప్రభుత్వం

- తప్పుల తడకగా కాంగ్రెస్ ఆర్థిక,రాజకీయ కుటుంబ సర్వే
- సంస్థాన్ నారాయణపురం బిజెపి ఓబీసీ మండల అధ్యక్షుడు సుర్వీ వెంకటేష్ గౌడ్



**సంస్థాన్ నారాయణపురం వెలుతురు న్యూస్ జనవరి 5**
ప్రభుత్వ ప్రకటించిన కులగనల రిపోర్టును పూర్తిగా తప్పుల తడక.కామారెడ్డి బీసీ డిక్లరేషన్ పేరుతో ప్రకటించిన హామీలను నమ్మి రాష్ట్రంలోని అధిక జనాభా గల బీసీ లు ఓట్లేశారు. వారిని నమ్మించి నట్టేట ముంచింది కాంగ్రెస్ పార్టీ.బీసీ కులాల లెక్కలను తగ్గించి అవమనిస్తున్నది.2011 జనాభా లెక్కల ప్రకారం రాష్ట్ర జనాభా 3.5 కోట్లుగా ఉండగా, 2014 లో తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం సకలజనుల సర్వే పేరుతో నిర్వహించిన సర్వేలో 3.63 కోట్లుగా ఉన్నది. ప్రస్తుతం కాంగ్రెస్ రాష్ట్ర ప్రభుత్వం 70 పైగా అంశాలతో కుటుంబ ఆర్థిక రాజకీయ సర్వేను 96.6 శాతం నిర్వహించాము అని చెపుతున్నది. 1.12 కుటుంబాలను సర్వే చేసి 3.56 కోట్లుగా రాష్ట్ర జనాభాను ప్రకటించారు ప్రకటించారు.అందులో బీసీ ల జనాభా 46.25 శాతంగా,ఎస్సి జనాభా 17.43 శాతం, ఓసి జనాభా 15.79 శాతంగా,ముస్లిం జనాభా 12.56 శాతం, ఎస్టీ జనాభా 10.45 శాతంగా ప్రకటించింది.అందులో క్రిస్టియన్ జనాభా లేదు.హిందూ బీసీ ముస్లిం బీసీ వంటి పదాలతో లెక్కించారు. బీసీ ల జనాభా గత జనాభా తో పోలిస్తే సగటున పెరగాలి కానీ తంగించి చూపారు.ఓసి జనాభా సగటు కంటే అధికంగా పెంచి చూపించారు . ఏ కులం లో ఎంత జనాభా ఉన్నది స్పష్టం చేయలేదు. కాబట్టిరాజకీయంగా కాంగ్రెస్ పార్టీ భారీ మూల్యం చెల్లించుకోక తప్పదు.ఒక్క రాష్ట్రంలో కుడా సరిగ్గా కులగనగన నిర్వహించలేని కాంగ్రెస్ దేశమంతా ఎలా నిర్వహిస్తుందో రాహుల్ గాంధీ చెప్పాలి.బీసీ లను మభ్యపెట్టి రానున్న స్థానిక సంస్థల ఎన్నికల్లో లబ్ధి పొందాలనే కాంగ్రెస్ పార్టీ చూస్తున్నది.

## మిషన్ భగీరథ పైపులు వేశారు. నీటి సరఫరా.మరిచారు.

- సిపిఐ ఎం మండల కార్యదర్శి వర్గ సభ్యులు కందుల హనుమంతు డిమాండ్.



**రామన్నపేట వెలుతురు న్యూస్ జనవరి 5**
మండల కేంద్రంలో సిపిఐ ఎం టౌన్ కమిటీ ఆధ్వర్యంలో బుధవారం పద్మశాలి కాలనీలో నిరసన వ్యక్తం చేశారు. ఈ సందర్భంగా మండల కార్యదర్శి వర్గ సభ్యులు కందుల హనుమంతు.మరియు పట్టణ .కార్యదర్శి మునుకుంట్ల లెనిన్ మాట్లాడుతూ ,గత రెండు సంవత్సరాల నుండి పద్మశాలి కాలనీలో మిషన్ భగీరథ వాటర్ రావడం లేదని. కాలనీ ప్రజలకు నీటి సమస్య తీవ్రంగా ఉందని. వేసవి ఎండలు తీవ్రతమవుతా ఉన్నాయి వేసవిని దృష్టిలో పెట్టుకొని.మైనార్టీ కాలనీలో ఉన్న ట్యాంక్ పైప్ లైన్ లీకేజీలను గ్రామపంచాయతీ అధికారులు చొరవ తీసుకొని కాలనీ ప్రజల ఇబ్బందులు తొలగించాలని వారి డిమాండ్ చేశారు. లేనియెడల కాలనీ ప్రజలతో పెద్ద ఎత్తున ఆందోళన కార్యక్రమాలు నిర్వహిస్తామని వారు హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో సిపిఐ ఎం .మండల కమిటీ సభ్యులు గాదె నరేందర్, గొరిగే సోములు, పల్లె సత్యం, అప్పం సంతోష్, గంజి అశోక్. కుందూరు వెంకటేశం తదితరులు పాల్గొన్నారు.

# సివిల్ సర్వీసెస్ పై అవగాహన సదస్సు



**వెలుతురు,హైదరాబాద్, ఫిబ్రవరి 5:**
21 ఫస్ట్ సెంచరీ ఐఎఎస్ అకాడమీ సహకారంతో వింగ్స్ మీడియా మరియు జి 5 మీడియా గ్రూప్ ఆధ్వర్యంలో మొయినాబాద్లోని జే .బి . ఇన్స్టిట్యూట్ ఆఫ్ ఇంజనీరింగ్ అండ్ టెక్నాలజీ (JBIET) లో "మొదటి ప్రయత్నంలో సివిల్ సర్వీసులను ఎలా క్రాక్ చేయాలి" అనే అంశంపై సెమినార్ నిర్వహించబడింది.21వ సెంచరీ ఐఎఎస్ అకాడమీ చైర్మన్ పి. కృష్ణ ప్రదీప్ విద్యార్థులతో మాట్లాడుతూ కరీంనగర్ ప్రస్తుత కలెక్టర్ శ్రీమతి పమేలా సత్పతి గురించి వివరిస్తూ ఆమెను పాఠశాల రోజుల్లో ఆమె సహచరులు ఎలా తక్కువ చేసి చూసారో , దానికి ఆమె పట్టుదల మరియు అంకితభావంతో, ఈ సవాళ్లను అధిగమించి సివిల్ సర్వీసెస్ పరీక్షలో ఏలా విజయం సాధించిదో ఒక ఉదాహరణగా తెలిపారు .ఆమె రూర్కీకి చెందినవారని, సంపూర్ణ సంకల్పం ద్వారా కలెక్టర్ అయ్యారని పేర్కొంటూ ప్రసాద్ ఆమె గురించి వివరించారు. 21st సెంచరీ ఐఎఎస్ అకాడమీ చీఫ్ మెంటర్ మరియు డైరెక్టర్ డాక్టర్ భవానీ శంకర్ యుపిఎస్సి విజయం ఉన్నత సంస్థల విద్యార్థులకు మాత్రమే పరిమితమైందనే అపోహను తోసిపుచ్చారు. సరైన వ్యూహం, అంకితభావం మరియు పట్టుదలతో విజయం సాధించొచ్చు అని అన్నారు.జేబీఐఎట్ ప్రిన్సిపాల్ డాక్టర్ పి .సి . కృష్ణమాచారి విద్యార్థులు ఈ సెమినార్ ను సద్వినియోగం చేసుకోవాలని మరియు కళాశాలలో యుపిఎస్సి సివిల్ ఆస్పిరెంట్స్ క్లబ్ను ప్రారంభించినట్లు ప్రకటించారు. 21st సెంచరీ ఐఎఎస్ అకాడమీకి చెందిన నిపుణులు రచించిన పుస్తకాలను ప్రిన్సిపాల్ ఆవిష్కరించారు. ఈ కార్యక్రమంలో కళాశాల సెక్రటరీ జే.వి. కృష్ణ రావు ,డాక్టర్ ఎం. ఆసిఫ్ (కెరీర్ గైడెన్స్ సెల్ కోఆర్డినేటర్ & TPO) డాక్టర్ నరసప్ప రెడ్డి (HOD-ECM) డాక్టర్ హిమాన్షు శర్మ (డీన్–అడ్మిన్) డాక్టర్ వెంకట కృష్ణ (డీన్–CS) గిరి ప్రకాష్ (డైరెక్టర్, వింగ్స్ మీడియా మరియు G5 మీడియా (గ్రూప్) గణేష్ (ఎడిటర్) మహేష్ (మేనేజర్) అధ్యాపకులు మరియు విద్యార్థులు పాల్గొన్నారు.

# చలో సచివాలయం- ఉరితాళ్లతో నిరసన

- తాజా మాజీ సర్పంచుల సంఘం అధ్యక్షుడు సుర్వి యాదయ్య గౌడ్






**వెలుతురు, హైదరాబాద్, ఫిబ్రవరి 5:**
బుధవారం రాష్ట్ర సర్పంచుల సంఘం జాయింట్ యాక్షన్ కమిటీ ఆధ్వర్యంలో చలో సచివాలయం ముందు ఉరితాళ్లతో నిరసన తెలుపుతున్న సర్పంచులను అరెస్టు పోలీసులు అరెస్టు చేసి అదుపులోకి తీసుకున్నారు. ఈ సందర్భంగా రాష్ట్ర సర్పంచుల సంఘం జాయింట్ యాక్షన్ కమిటీ అధ్యక్షుడు సుర్వి యాదయ్య గౌడ్ మాట్లాడుతూ తమకు గల సమస్యలపై నిరసన తెలియజేశామన్నారు.ప్రభుత్వం నుంచి రావాల్సిన బకాయిలు వెంటనే చెల్లించాలని ఆయన ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు , రాష్ట్రంలో అనేక మంది తాజా మాజీ సర్పంచులు తమ సమస్యల సుడిగుండంలో చిక్కుకొని మృతులుగా మారారని యాదయ్య గౌడ్ ఆవేదన వ్యక్తం చేశారు,మాకు న్యాయం జరిగే వరకు పోరాడుతామని తెలిపారు, గత సంవత్సర కాలంగా తాము ఎదుర్కొంటున్న సమస్యలపై పోరాటం చేస్తున్నామని ఈరోజు చలో సెక్రటేరియట్ ముందు ఉరితాళ్లతో ముట్టడి నిరసన తెలిపిన సర్పంచ్లను అరెస్టు చేసిన ప్రభుత్వం వైఖరిదారుణమనివిమర్శించారు.సెక్రటేరియట్ ముందు అరెస్టు అయిన రాష్ట్ర సర్పంచుల సంఘం జాయింట్ యాక్షన్ కమిటీ రాష్ట్ర అధ్యక్షుడు సుర్వి యాదయ్య గౌడ్ ఉపాధ్యక్షుడుగుంటి మధుసూదన్ రెడ్డి ,ప్రధాన కార్యదర్శి రాంపాక నాగయ్య సహాయ కార్యదర్శి కేశ బోయిన మల్లయ్య నెమలి సుభాష్ గౌడ్ మెడబోయిన గణేష్ బొల్లం శారద బకీర్ బీరప్ప బొమ్మరపు సురేష్ బత్తిని తిరుమలేష్ ఎలుగు సోమయ్య వజ్రె శ్రీనివాస్ దండబోయిన మల్లేష్ లచ్చి రామ్ నాయక్ గానుగుపాడు శ్రీనివాస్ వెంకటరామిరెడ్డి పాండు రంగారెడ్డి రవీందర్ రెడ్డి పద్మా రెడ్డి లను అరెస్టు చేసి చంద్రాయనగుట్ట కంచన్బాగ్ పోలీస్ స్టేషన్కు మరియు సాయి ఇనాయక్ గంజి పోలీస్ స్టేషన్ తరలించారు , ఈ సందర్భంగా రాష్ట్ర అధ్యక్షులు యాదయ్య గౌడ్ మాట్లాడుతూగ్రామాలు అభివృద్ధి చేసుకొనిగత 13 నెలలుగా అనేక రకాలుగా సర్పంచుల పెండింగ్ బిల్లులు చెల్లించాలని ఉద్యమాలు చేస్తున్నం బిల్లులు రాక ఆత్మహత్యలుచేసుకుంటున్నారు ఇలా ప్రభుత్వము కళ్ళు మూసుకొని రాక్షస ఆనందం పొందుతున్నారు మా బిల్లులు ఇవ్వాలని ఎవరిని ఇబ్బంది పెట్టకుండా శాంతియుతంగా గాందేమార్గంలో నిరసనలు మేము ధర్నాలు రాస్తారోకాలు చేస్తుంటే ముందస్తు అక్రమ అరెస్టులు చేస్తున్నారు అయ్యా ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి పంచాయితీ రాజ్ మినిస్టర్ సీతక్క మాబిల్లులు ఇచ్చిన తర్వాతనే స్థానికసంస్థల ఎన్నికలు నిర్వహించాలని ఆశిస్తున్నామన్నారు ఈరోజు రాష్ట్ర సర్పంచులను సర్పంచ్లను అరెస్టు చేయడం న్యాయం ఏయమైనా చర్య భావిస్తున్నాం, ప్రజా పాలన అంటే ఇదేనా ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి గ్రామాల్లో పనులు చేసి బిల్లును రాక అప్పుల పాలైతే మాకు ఇచ్చే గౌరవం ఇదేనా ప్రజలు అన్నీ చూస్తున్నారు పల్లెలు పట్టణాలకు పట్టుకొమ్మలు అన్నారు కానీ ఈరోజు పల్లెలన్నీ మురికి కొంపలుగా మారాయి మీకు చిత్తశుద్ధి ఉంటే ముందు పల్లెలను అభివృద్ధి చేయండి కానీ మీ అక్రమ అరెస్టులకు మేము సర్పంచ్లం భయపడేది లేదు మా బిల్లులు వచ్చేదాకా పోరాడుతూనే ఉంటాం అని హెచ్చరిస్తున్నామని యాదయ్య గౌడ్ తెలిపారు,

# బీసీ కులగణన బూటకపు సర్వే

- బిసి యువజన సంఘం రాష్ట్ర ఉపాధ్యక్షుడు పానుగంటి విజయ్

| Caste | 17-08-2014 Population | Percentage | Caste | 2024 Population | Percentage | Difference |
|---|---|---|---|---|---|---|
| SC | 63,60,158 | 18% | SC | 61,84,319 | 17.43% | -1,75,839 |
| ST | 36,02,288 | 10 | ST | 37,05,929 | 10.48% | +1,03,641 |
| **BC** | **1,85,61,856** | 51% | **BC** | **1,64,09,179** | **46.25%** | **-21,52,677** |
| Muslims | 46,25,062 | 13% | Muslims | 44,59,012 | 12.56% | -1,66,050 |
| Others/Forward Caste | 31,29,160 | 8% | Others/Forward Caste | 47,19,115 | 13.31% | +15,89,955 |
| **Total** | **3,63,95,796** | | **Total** | **3,54,77,554** | | **-9,18,242** |
| Hindu BC | | 51% | Hindu BC | | 46.25 | |
| Muslim BC | | 10% | Muslim BC | | 10.08 | |
| Total | | 61% | Total | | 56.33 | |
| OC Hindu | | 8% | OC Hindu | | 13.31 | |
| OC Muslim | | 3% | OC Muslim | | 2.48 | |
| Total | | 11% | Total | | 15.79 | |

KULA GANANA SURVEY



**మునుగోడు వెలుతురు ఫిబ్రవరి 05:**
తెలంగాణ రాష్ట్రంలో నిర్వహించిన బీసీ కులగణన సర్వే రిపోర్టు పూర్తిగా బూటకపు సర్వేగా అభివర్ణిస్తున్నామని బిసి యువజన సంఘం రాష్ట్ర ఉపాధ్యక్షుడు పానుగంటి విజయ్ అన్నారు, బుధవారం రోజున మునుగోడు లో ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో విజయ్ మాట్లాడుతూ ఈ సర్వేలో గత 2014 సమగ్ర కుటుంబ సర్వే లో 51 శాతం గా ఉన్న బీసీల సంఖ్యను ప్రస్తుత ప్రభుత్వం విడుదల చేసిన సర్వేలు 46 శాతానికి కుదించడం దుర్మార్గమైన చర్య దీన్ని తీవ్రంగా ఖండిస్తున్నాం అని అన్నారు. ఓసీ ల సంఖ్యను రెట్టింపు చేసి బీసీ,ఎస్సీ,ఎస్టీ లా సంఖ్యను గణనీయంగా తగ్గించి చూపడం హేయమైన చర్యగా అభివర్ణిస్తున్నాం. తెలంగాణలో సమగ్రంగా చేయని సర్వే దేశవ్యాప్తంగా కాంగ్రెస్ సర్వే చేస్తా అంటే నమ్మడం ఎలా అని ప్రశ్నిస్తున్నాం, మొత్తం బీసీల సంఖ్య గత పది సంవత్సరాల నుండి పెరగాలి కాని తగ్గుతుందా.. ఈ సంఖ్యని తగ్గించి రిజర్వేషన్లు కుదించి ఓసీ ల సంఖ్యను ఎక్కువ చూయించి EWS రిజర్వేషన్లు కాపాడే కుట్ర చేస్తూ బీసీలను దాగ చేస్తున్నారని రేవంత్ రెడ్డి ప్రభుత్వాన్ని విమర్శించారు.. అసలు హైదరాబాద్ లో సర్వే సరిగా చేయలేదన్నారు.. ప్రస్తుతం నడుస్తున్నది ప్రజా పాలన కాదని "రెడ్డి పాలనని అగ్రకుల పాలనని మొత్తం రెడ్లతో అసెంబ్లీ, శాసనమండలి నిండిపోయిం దని బీసిలకి స్థానం లేదని విమర్శించారు. ప్రభుత్వం విడుదల చేసిన సర్వే రిపోర్ట్ కాపీలని రాష్ట్రవ్యాప్తంగా తగలబెడతామని తక్షణమే తిరిగి హైదరాబాద్ తో సహా రీ సర్వే చేసి అప్పుడే స్థానిక సంస్థల ఎన్నికలకు వెళ్లాలని ప్రభుత్వాన్ని డిమాండ్ చేస్తున్నాం.కామారెడ్డి బిసి డిక్లరేషన్ అమలు చేసి చట్టబద్ధతతో కూడిన రిజర్వేషన్ లు 42శాతం అమలు చేయాలని డిమాండు చేశారు అంతే కానీ పార్టీ పరంగా 42శాతం టికెట్లు ఇస్తాం మిగతా పార్టీలు కూడా ఇవ్వాలనే ప్రతిపాదన తప్పు దీన్ని తీవ్రంగా వ్యతిరేకిస్తున్నాం. జనరల్ స్థానాల్లో అన్ని పార్టీలు బిసి లకు నువ్వు చెపితే ఎవరు ఇస్తారు ఇది కూడా అగ్రవర్ణాలకు మేలు చేసేదే తప్ప బిసి లకు ఒరిగేది ఏమి లేదు.ఇప్పటికైన ఆలోచించి బిసి లకు మేలు చేసే విధంగా బీహార్ తరహాలో రీ సర్వే చేసి చట్టబద్ధతతో కూడిన రిజర్వేషన్ లు అమలు చేయాలని డిమాండ్ చేసారు.

## లక్ష డప్పుల వేల గొంతుల మహా ప్రదర్శన వాయిదా

**రామన్నపేట వెలుతురు న్యూస్ జనవరి 5**



ఫిబ్రవరి 7న హైదరాబాద్ లో జరిగే మాదిగల లక్ష డప్పుల వేల గొంతుల మహా సాంస్కృతిక ప్రదర్శన మంద కృష్ణ మాదిగ ఆదేశాల మేరకు వాయిదా వేయడం జరిగిందని ఎమ్మార్పీఎస్ మండల అధ్యక్షులు నోముల చిరంజివి అన్నారు .వారు మాట్లాడుతూ ఎస్సీ రిజర్వేషన్ల వర్గీకరణ తెలంగాణ రాష్ట్రంలో 32 లక్షల పైగా ఉన్నటువంటి మాదిగలకు 11 శాతం రిజర్వేషన్లు కల్పించాలని ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. కమిషన్ సిఫారసు చేసిన కులాల కేటాయింపు సరిగ్గా లేదని దాన్ని సవరించి మాదిగ మాదిగ ఉప కులాలకు న్యాయం జరిగే విధంగా చూడాలని విజ్ఞప్తి చేశారు. మహా ప్రదర్శన తేదీని త్వరలోనే ప్రకటించడం జరుగుతుంది, అన్నారు .

## కొయ్యలగూడెంలో జరిగిన బీజేపీ ఆత్మీయ సమ్మేళన సమావేశం

**వెలుతురు, చౌటుప్పల్, ఫిబ్రవరి 5:**



చౌటుప్పల్ మండల పరిధిలోని కొయ్యలగూడెం గ్రామంలో ( పోలింగ్ బూత్ నెంబర్ 64, 65 ) భారతీయ జనతా పార్టీ ఆత్మీయ సమ్మేళన సమావేశంను బుధవారం నిర్వహించారు,ఈ సమావేశం లో స్థానిక సంస్థల ఎన్నికలలో ఎంపీటీసీ , సర్పంచి స్థానాలను కైవసం చేసుకోవటానికి సంస్థాగత ప్రణాళికను సిద్ధం చేసుకోవాలని సూచించారు,మునుగోడు బిజెపి అసెంబ్లీ కన్వీనర్ దూడల బిక్షం గౌడ్ రమణగొని శంకర్ మండల అధ్యక్షులు కైరంకొండ అశోక్ భూత్ అధ్యక్షులురాపోలుసోమశేఖర్ ,నామన్ నరేష్, మాజీ సర్పంచ్ గడ్డం నరసింహ కంచర్ల గోవర్ధన్ రెడ్డి కట్ట కృష్ణ కడారి ఐలయ్య కర్నాటి విట్టల్ పొట్ట బతిని కృష్ణ కొయ్యడి స్వామి ఇమ్మడి ఈశ్వర్ అల్మాస్పేట గౌతమ్ కైరం కొండ పాండు ఎర్రగుంట శ్రీకాంత్ గంజి శేఖర చిలువేరు రమాశంకర్ పిష్కే సంజీవ అల్మాస్పేట్ హరినాథ్ వర్గాల ప్రదీప్ వర్గాల చంద్రమౌళి కుర్రం శ్రీనివాస్ గుర్రం విక్రమ్ పటావతిని శ్రీనివాస్ అమర్నాథ్ కొలను వినయ్ తదితరులు పాల్గొన్నారు,

## ట్రైట డైరీ, క్యాలెండర్ ఆవిష్కరించిన మంత్రి సీతక్క



**హైదరాబాద్ వెలుతురు ఫిబ్రవరి 05:**
తెలంగాణ గిరిజన గురుకుల విద్యాలయాల ఉపాధ్యాయుల సంఘం(ట్రైట) డైరీ, క్యాలెండర్ ని మంత్రి సీతక్క, ఎమ్మెల్సీ కోదండరాం, గిరిజన గురుకులాల కార్యదర్శి సీతాలక్ష్మీ బుధవారం హైదరాబాద్ లో ఆవిష్కరించారు. ఈ సందర్భంగా ట్రైట సంఘ అధ్యక్షుడు పి.రుషికేశ్ కుమార్ మాట్లాడుతూ గిరిజన గురుకులాల ఉపాధ్యాయుల గొంతుక నిలుస్తున్న ట్రైట డైరీ, క్యాలెండర్ ని ఆవిష్కరించుకోవడం పట్ల సంతోషం వ్యక్తం చేస్తూ, ఉపాధ్యాయుల సమస్యల పట్ల సంఘం సాధించిన విజయాలను డైరీలో ప్రత్యేకంగా పొందుపరించనట్లు తెలిపారు. అదే స్ఫూర్తిని కొనసాగిస్తూ గురుకులాల సమగ్ర అభివృద్ధికి పాటు పడతాం అని అన్నారు. ఈ కార్యక్రమంలో జనరల్ సెక్రటరీ రామచంద్ర రావు,సంఘ కేంద్ర కార్యవర్గ ప్రతినిధులు గంగాధర్, వెంకటనారాయణ, సతీష్,సరిత,మాధవి, మల్లయ్య,భరత్,కేశవులు, గోపాల్ రెడ్డి,ఉమాదేవి, దేవిక,రాజు,గోవర్ధన్, రాజేంద్ర ప్రసాద్ తదితరులు పాల్గొన్నారు.

## హాస్టల్ నిద్రకు విచ్చేసిన యాదాద్రి జిల్లా కలెక్టర్



**సంస్థాన్ నారాయణపురం మండలం వెలుతురు ఫిబ్రవరి 05:** సంస్థాన్ నారాయణపురం మండల కేంద్రంలోని ఎస్సీ బాలుర హాస్టల్లో విద్యార్థులతో కలిసి రాత్రి నిద్ర చేయడానికి వచ్చిన యాదాద్రి జిల్లా కలెక్టర్ హనుమంతరావు రావడం జరిగింది.టెన్త్ క్లాస్ విద్యార్థులకు నోట్ బుక్స్, పెన్నులు పంపిణీ చేశారు.విద్యకు సంబంధించిన విషయాల పైన విద్యార్థుల తో చర్చించారు.

## న్యాయవాది ఎస్గి కిషన్ రావు అంత్యక్రియల్లో పాల్గొన్న ఖేడ్ ఎంఐఎం అధ్యక్షులు న్యాయవాది మోహీద్ పటేల్

**వెలుతురు నారాయణఖేడ్ ఫిబ్రవరి 05 :**



నారాయణఖేడ్ నియోజకవర్గంలోని నాగల్గిద్దా మండలం ఎస్గి గ్రామానికి చెందిన సీనియర్ న్యాయవాది కిషన్ రావు కొన్ని రోజుల క్రితం రోడ్డు ప్రమాదానికి గురై ఆసుపత్రిలో చికిత్స పొందుతూ మృతి చెందిన విషయం తెలుసుకొని, ఈరోజు వారి స్వగ్రామం ఎస్గి గ్రామంలో జరిగిన అంత్యక్రియల్లో పాల్గొన్న నారాయణఖేడ్ ఎంఐఎం అధ్యక్షులు న్యాయవాది మోహీద్ పటేల్ వారి భౌతిక దేహానికి నివాళులర్పించి, కుటుంబ సభ్యులను పరామర్శించి వారికి ధైర్యం చెప్పారు. వారితో ఎంఐఎం నాయకులు మజర్, చాంద్ పాషా తదితరులు పాల్గొన్నారు.

## యువ సైన్యం ఆధ్వర్యంలో పర్యావరణ అవగాహన ర్యాలీ





**వెలుతురు నారాయణఖేడ్ ఫిబ్రవరి 05 :** నారాయణఖేడ్ నియోజకవర్గం కంగ్టి మండలంలో యువ సైన్యం సభ్యుల ఆధ్వర్యంలో స్థానిక విద్యార్థులతో కలిసి బుధవారం పర్యావరణ పరిరక్షణపై అవగాహన ర్యాలీ కంగ్టి సుభాష్ చంద్రబోస్ చౌక్ నుండి శివాజీ చౌక్ వరకు నిర్వహించారు. బస్వరాజ్, మెండే సంతోష్, లొండే నర్సింలు నేతృత్వంలో జరిగిన ఈ కార్యక్రమంలో విద్యార్థులు పర్యావరణ పరిరక్షణ నినాదాలతో ర్యాలీ నిర్వహించారు. ఈ సందర్భంగా జడ్పీహెచ్ఎస్ పాఠశాల ప్రధానోపాధ్యాయులు యస్వంత్ మాట్లాడుతూ, "ప్రస్తుత కాలంలో ప్లాస్టిక్ వాడకాన్ని తగ్గించడమే కాకుండా, చెట్లను పెంచి పర్యావరణాన్ని సమతుల్యంగా కాపాడుకోవాలి. రానున్న వేసవికాలాన్ని దృష్టిలో ఉంచుకొని ప్రతి ఒక్కరూ చెట్ల పెంపకానికి ప్రాధాన్యత ఇవ్వాలి" అని అన్నారు. ర్యాలీలో విద్యార్థులతో పాటు పాఠశాల అధ్యాపకులు సుభాష్, లిటిల్ స్టార్ పాఠశాల ప్రధానోపాధ్యాయులు చంద్రకాంత్ గౌడ్, ఉపాధ్యాయులు అనిల్, రవి యువ సైన్యం సభ్యులు తుకారం,సంతోష్,లక్ష్మణ్, మారుతీ, రాజు, అనిల్, జ్ఞాన వికాస్ స్కూల్ అధ్యాపకులు శివ, శంకర్ తదితరులు పాల్గొన్నారు. స్థానిక ప్రజలు ఈ కార్యక్రమాన్ని అభినందిస్తూ, యువత పర్యావరణ పరిరక్షణలో ముందుండడం సంతోషకరమని ప్రశంసించారు.

## మాకు డంపింగ్ యార్డు వద్దు

- మెదక్ గుమ్మడిదల గ్రామం లో ప్రజల ఆందోళన
- ఎమ్మెల్యే సునీతా లక్ష్మారెడ్డి సైతం అరెస్ట్

(రాపర్తి భాస్కర్ గౌడ్)

**వెలుతురు , హైదరాబాద్ బ్యూరో, ఫిబ్రవరి 5:**



లగచర్ల తరహాలో మెదక్ జిల్లాలో మరో ప్రజా ఉద్యమం మొదలైంది, బుధ వారం నాడు జరిగిన ఆందోళన కార్యక్రమంలో నర్సాపూర్ బీఆర్ఎస్ ఎమ్మెల్యే సునీతా లక్ష్మారెడ్డి తో పాటు పలువురు ప్రజలను పోలీసులు అరెస్ట్ చేశారు, దీంతో మెదక్ జిల్లా సరిహద్దుల్లో తీవ్ర ఉద్రిక్తత పరిస్థితులు నెలకొన్నాయి, మరోవైపు గుమ్మడిదల మండలం ప్యారానగర్ గ్రామంలో ఏర్పాటు కానున్న డంపింగ్ యార్డ్కు వ్యతిరేకంగా 10 గ్రామాల ప్రజలు నిరసన, ఆందోళన చేపట్టారు,పోలీసుల వలయంలో డంపింగ్ యార్డ్ పరిసర గ్రామాల ప్రజలు తమకు డంపింగ్ యార్డు ఏర్పాటు కారణంగా ఇబ్బందులు వస్తాయని ఆందోళన చేపట్టారు, దీంతో పోలీసులు ఆందోళన చేసుతున్న వారిన్ని పోలీసులు అదుపులోకి తీసుకున్నారు, ఈ ఆందోళన కార్యక్రమంలో పాల్గొన్న ఎమ్మెల్యే సునీతా లక్ష్మారెడ్డి ప్రజలకు అండగా ఉంటూ ఆందోళన చేయడం ద్వారా ఆమె ను పోలీసులు అరెస్టు చేశారు,



# బెల్ట్ షాపులు నియంత్రించాలి

- పంజాల అశోక్ గౌడ్
- బార్లని తలపిస్తున్న బెల్ట్ షాపులు
- మద్యపానానికి బానిసగా మారుతున్న యువత
- ప్రభుత్వం మద్యం అమ్మకాల మీద నియంత్రణ చేపట్టాలి



**గజ్వేల్ మండలం వెలుతురు 05:** సిద్దిపేట జిల్లా గజ్వేల్ మండల పరిధిలో గల గ్రామలలో బెల్ట్ షాపులు నియంత్రించాలి అని ఎక్సైజ్ ఎస్సై శ్రీనివాస్ రెడ్డి కి బీజేపీ ఆద్వర్యంలో రెఫరెండం అందజేయడం జరిగింది ఈ సందర్భంగా బీజేపీ మండల అద్యక్షుడు అశోక్ గౌడ్ మాట్లాడుతూ కాంగ్రెస్ పార్టీ మేనిఫెస్టో 6 మోసాలు 66 అబద్ధాలలో ఒకటి అయిన బెల్ట్ షాపులు నియంత్రణ అని చెప్పి నేటికీ 13నేలలు అయిన గ్రామలలో బెల్ట్ షాపులు పై ఎలాంటి చర్యలు తీసుకోలేదని ఆనాడు రేవంత్ రెడ్డి మాట్లడుతు మేము అదికారంలోకి వస్తె బెల్ట్ షాపులు నియంత్రిస్తాం అని మాకు ప్రజల ప్రాణాలు ముఖ్యం అని బిఆర్ఎస్ ప్రభుత్వం మాదిరి మాకు ఆదాయం ముఖ్యం కాదని తెల్పండం జరిగింది కాని ఎలాంటి చర్యలు తీసుకోలేదు అదేవిధంగా అనాటి ములుగు ఎంఎల్ఏ సీతక్క ఇనాటి మంత్రివర్యులు సీతక్క ఆనాడు అసెంబ్లీ లో అంతర్జాతీయ మహిళా దినోత్సవం నాడు మాట్లాడుతూ అధ్యక్ష గ్రామలలో పగటి పూట వెళ్లాం అంటెనే భయం వేస్తుంది అని బెల్ట్ షాపుల సమయపాలన సాయంత్రం 5నుండి 10 వరకు పెట్టాలని మాట్లాడడం జరిగింది కాని ఇప్పుడు అధికారం మీ కాంగ్రెస్ పార్టీ ది ఏ కాద మీకు నిజంగా మహిళల మీద ప్రేమ వుంటే ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి గారికి తెలియజేసి మీ కాంగ్రెస్ పార్టీ మేనిఫెస్టో ప్రకారం బెల్ట్ షాపులు నియంత్రించాలని డిమాండ్ చేయడం జరిగింది అని అన్నారు ఈ కార్యక్రమంలో మండల సీనియర్ నాయకులు వాంజరి రాజు, సత్యం,శాతం స్వామి,కూర స్వామి,భీం కూమర్,చాకలి రాజు, నరసింహ రెడ్డి,అనిల్, ప్రసాద్,మహెష్,గణపతి, ఆనంద్ తదితరులు పాల్గొన్నడం జరిగింది

## సిఎంఆర్ఎఫ్ చెక్కులను అందజేసిన బిఆర్ఎస్ పార్టీ నాయకులు

**జహీరాబాద్ వెలుతురు ఫిబ్రవరి 05:** సంగారెడ్డి జిల్లా జహీరాబాద్ ఎమ్మెల్యే క్యాంపు కార్యాలయంలో స్థానిక శాసనసభ్యులు కొనింటి మాణిక్ రావు ఆదేశాలమేరకు జహీరాబాద్ మండలానికి చెందిన 4 గురు లబ్దిదారులకు ముఖ్య మంత్రి సహాయ నిధి ద్వారా మంజూరైనా రూ. 1,03,500 ల చెక్కులను బిఆర్ఎస్ మండల అధ్యక్షులు తట్టు నారాయణ, సీనియర్ నాయకులు నామ రవికిరణ్, పట్టణ మరియు మండల బిఆర్ఎస్ నాయకులతో కలిసి లబ్ధిదారులకు అందజేశారు. ఈ రోజు చెక్కులు అందుకొన్న వారి పూర్తి వివరాల ప్రకారం :1.బర్దిపాడ్ గ్రామానికి చెందిన ధర్మ రెడ్డికి రూ.30,000లు, 2.అర్జున్ నాయక్ తాండ కు చెందిన రాథోడ్ సంతోష్ కి రూ.18,000లు, 3.సత్వార్ గ్రామానికి చెందిన యాసిన్ బేగంకి రూ.60,000లు, 4.హెూతి కే గదక్ తండా కి చెందిన సంతోష్ చౌహాన్ కి రూ.25,500లు యున్నారు. ఈ సందర్భంగా చెక్కులు అందుకున్న లబ్ధిదారులు ఎమ్మెల్యే మాణిక్ రావుకు, పట్టణ మరియు మండలలా బిఆర్ఎస్ నాయకులకు కృతజ్ఞతలు తెలిపారు. ఈ కార్యక్రమంలో మాజీ మండల పార్టీ





అధ్యక్షులు ప్రభు యాదవ్, మండల ఎస్టీ సెల్ అధ్యక్షులు హీరు రాథోడ్, తాజా మాజీ ఎంపీటీసీ రాములు, తాజా మాజీ సర్పంచ్ లు కరణ్ రాజ్, అబ్రహం, సత్వార్ గ్రామ బిఆర్ఎస్ పార్టీ అధ్యక్షులు సయీద్, నాయకులు రాథోడ్ భీమ్ రావు నాయక్, దత్త రెడ్డి, పిజి శంకర్, జాకీర్, మధు తదితరులు పాల్గొన్నారు.

## సాలార్ మిల్లత్ ఆల్-ఇన్-వన్ మోడల్ పేపర్ల పంపిణీ...



**జహీరాబాద్ వెలుతురు ఫిబ్రవరి 05:** సంగారెడ్డి జిల్లా జహీరాబాద్ నియోజకవర్గం పరిధిలోని రంజోల్ గ్రామంలోని ప్రభుత్వ ఉన్నత పాఠశాల గజిటెడ్ ప్రధానోపాధ్యాయులు నానుసింగ్ రాథోడ్ ఆధ్వర్యంలో ఏఐఎంఐఎం పార్టీ ద్వారా విద్యార్థులకు సరఫరా చేసిన సాలార్ మిల్లత్ మోడల్ పేపర్ ఆల్-ఇన్-వన్ బుక్లను విద్యార్థులకు పంపిణీ చేశారు. ఈ సందర్భంగా పాఠశాల ప్రధానోపాధ్యాయులు మాట్లాడుతూ...10 వ తరగతి మైనారిటీ విద్యార్థులకు మోడల్ పేపర్లు సరఫరా చేసినందుకు ఏఐఎంఐఎం పార్టీ అధ్యక్షులు, ఎంపీ బారిస్టర్ అసదుద్దీన్ ఒవైసీ, చంద్రాయన్ గుట్ట ఎమ్మెల్యే అక్బరొద్దీన్ ఒవైసీ, కార్వాన్ ఎమ్మెల్యే కౌసర్ మొహియుద్దీన్, స్థానిక పార్టీ అధ్యక్షులు అత్తర్ అహ్మద్ లకు కృతజ్ఞతలు తెలిపారు. ఈ కార్యక్రమంలో పాఠశాల ఉపాధ్యాయులు ప్రకాష్, జి.నర్సిములు, మహ్మద్ సలాహుద్దీన్, ఖాజా నిజాముద్దీన్, బి.భాస్కర్, తస్కిన్ ఫాతిమా, తయ్యబౌన్నీసా, ఎం.నిర్మల, రాజేశ్వరి, జ్యోతి, స్వప్నప్రియ తదితరులు పాల్గొన్నారు.

## సర్కార్ ఎరువులు వాడడం వల్ల భూములు బలం కోల్పోతున్నాయి

- వినయ్ కుమార్, డిడియస్ జాతర కోఆర్డినేటర్...



**జహీరాబాద్ వెలుతురు ఫిబ్రవరి 05:** డిడియస్ మహిళా సంఘాలు, పస్తాపూర్ ఆధ్వర్యంలో జరుగుతున్న 25వ పాత పంటల జాతరలో భాగంగా బుధవారం ఝరాసంగం మండలంలోని చిల్కపల్లి గ్రామంలో నిర్వహించడం జరిగింది. ఉదయం 11.30ని.లకు గ్రామ పెద్దలు ఊరేగింపుగా వచ్చి బండ్లకు పూజలు చేసి జాతరను ప్రారంభించినారు. జాతరలో భాగంగా ఊరి ప్రజలు బోనాలతో, ఆటపాటలతో, విత్తనాలతో అలంకరించిన బండ్ల ఊరేగింపును గ్రామంలోని వీధి వీధి యందు కొనసాగింది. ఈ జాతరలో గ్రామానికి చెందిన చిన్న, పెద్ద అందరు కలిసి జాతరలో పాల్గొన్నారు. ఈ కార్యక్రమంలో వినయ్ కుమార్ డిడియస్ మాట్లాడుతూ డిడియస్ సంఘాలు ప్రారంభమై 40 సంవత్సరాలు అవుతుంది. గత 25 సంవత్సరాలుగా పాత పంటల జాతర చేస్తున్నాము. మన తిండి, మన ఆరోగ్యం, మన భూములు, మన పశువులు మంచిగా ఉండాలి అనే ఉద్దేశంతో ఈ జాతర్లు చేస్తున్నాము. 2023వ సంవత్సరంను చిరుధాన్యాల సంవత్సరాముగా ప్రభుత్వం ప్రకటించింది. మన భూముల్లో చిరుధాన్యాల పంటలైనటువంటి కొర్రలు, సజ్జలు, తైదలు, జొన్నలు, ఇటువంటివి పెట్టుకోవడం వల్ల బి.పి, షుగర్, గుండె జబ్బుల నుండి మన ఆరోగ్యాన్ని కాపాడుకోవచ్చు. సర్కార్ ఎరువులు వాడడం వలన భూములు బలం కోల్పోతున్నాయి. అందువల్ల మన భూముల్లో పెంట ఎరువులు, కషాయాలు వేసుకోని భూమిని, వాతావరణాన్ని కాపాడుకోవాలి అన్నారు. అనంతరం మాణిక్ రెడ్డి, రైతు మాట్లాడుతూ ఈ పాత పంటల జాతరలో బండ్ల ఊరేగింపు, బండ్ల అలంకరణ మాకు చాలా మంచిగా అనిపించింది. చిన్న రైతులకు డిడియస్ నుండి ఏమైన సహాయం అందించాలి అని కోరారు.చివరగా గొల్ల గణేష్, రైతు మాట్లాడుతూ పాత పంటలు పెట్టడం వల్ల బి.పి, షుగర్ తగ్గుతుంది, డిడియస్ వారి బెల్లం చాలా మంచిగా ఉంది,



మనము కూడా పాత పంటలు తినాలి, ఆరోగ్యం కాపాడుకోవాలి అన్నారు. ఈ కార్యక్రమంలో డిడియస్ జాయింట్ డైరెక్టర్ గిరిధర్ బాబు, జాతర కోఆర్డినేటర్లు వినయ్ కుమార్, మంజుల, గ్రామ సూపర్వైజర్ బాలయ్య, డిడియస్ సిబ్బంది విజయలక్ష్మి, అల్గోల్ నర్సమ్మ, చిన్న నర్సమ్మ, జనరల్ నర్సమ్మ, లక్ష్మమ్మ, చుక్కమ్మ, శ్రీలయ, ప్రహ్లాద్, నర్సిములు, సంపత్, డిడియస్- కెవికె గృహవిజ్ఞాన శాస్త్రవేత్త హేమలత మరియు గ్రామస్తులు పాల్గొన్నారు.

## తప్పుల తడకగా బిసి కులగణన సర్వే

- సింఎం రేవంత్ తీరుపై మండిపడ్డ ఎంపి లక్ష్మణ్

**హైదరాబాద్,ఫిబ్రవరి5( వెలుతురు):** ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి కులగణనపై ప్రవేశపెట్టిన నివేదిక తప్పుల తడకగా ఉందని.. పూర్తిగా వాస్తవ విరుద్ధంగా ఉందంటూ బీజేపీ ఎంపీ లక్ష్మణ్ వ్యాఖ్యలు చేశారు. బుధవారం మీడియాతో మాట్లాడుతూ.. సామాజిక న్యాయం పట్ల రేవంత్ రెడ్డికి చిత్తశుద్ధి ఉండి ఉంటే బిల్లు తీసుకొని వచ్చేవారన్నారు. ఓబీసీలపై వలకబోస్తున్న ప్రేమ బయట పడిందని విమర్శించారు. బీసీల లెక్కలను తగ్గించి చూపించారని మండిపడ్డారు. బీసీలను రాజకీయంగా అణిచివేయాలని చూస్తోందని ఆరోపించారు. హిందూ బీసీలు, ముస్లిం బీసీలు అని పెట్టారని తెలిపారు. బీఆర్ఎస్ చేసిన సమగ్ర కుటుంబ సర్వేలో 52 శాతం బీసీలు అని అప్పుడు కేసీఆర్ చెప్పారని.. ఇప్పుడు బీసీలను 42 శాతానికి తగ్గించారన్నారు. లేస్తే రాహుల్ గాంధీ రాజ్యాంగం పుస్తకం పట్టుకుని తిరుగుతారని.. కనీసం అవగాహన ఉండాలన్నారు. 10 శాతం ముస్లిం బీసీలు, 36 శాతం హిందూ బీసీలు అని పెట్టారని.. ఇది ఒక భారీ కుట్ర అంటూ విరుచుకుపడ్డారు. కాంగ్రెస్, బీఆర్ఎస్ ఒకటే అని.. ముస్లిం మన్నన పొందడానికి ప్రయత్నం చేస్తున్నారన్నారు. ముస్లిం బీసీలు, హిందూ బీసీలు అంటూ రాజ్యాంగ విరుద్ధమైన అంశాన్ని చేర్చారన్నారు. బీఆర్ఎస్ అంబేద్కర్ మతపరమైన రిజర్వేషన్లకు వ్యతిరేకమన్నారు. రాహుల్ గాంధీ రాజ్యాంగాన్ని పట్టుకొని తిరగడం కాదని..చదివితే రాజ్యాంగంలో ఏం ఉందో తెలుస్తుందని వ్యాఖ్యలు చేశారు.

## అజ్ఞాతం వీడి.. జనజీవన స్రవంతిలో కలవండి!

- వనం వీడి జనంలోకి వచ్చేలా కుటుంబ సభ్యులు చూడాలి.
- లొంగిపోతే ప్రభుత్వం నుండి వచ్చే అన్ని ప్రయోజనాలు అందేలా చూస్తాం
  - పోలీస్ కమీషనర్ ఎం శ్రీనివాస్ ఐపిఎస్.



**వెలుతురు మంచిర్యాల జిల్లా ప్రతినిధి ఫిబ్రవరి 05:** రామగుండం పోలీస్ కమీషనర్ ఎం.శ్రీనివాస్, ఐపిఎస్., ఐజి డీసీపీ మంచిర్యాల డీసీపీ ఏ. భాస్కర్ ఐపిఎస్.లతో కలిసి వెళ్లి బెల్లంపల్లి మండలం చంద్రవేల్లి గ్రామం జాడి భాగ్య ఏ పుష్ప , జాడి వెంకటి మావోయిస్టు దంపతుల తల్లి మల్లమ్మ ను, కుటుంబ సభ్యులను పరామర్శించారు. ఈ సందర్భంగా పుష్ప తల్లి మల్లమ్మ తో పాటు కుటుంబ సభ్యుల ప్రస్తుతస్థితిగతులతో పాటు వారి ఆరోగ్య పరిస్థితిపై సీపీ అడిగి తెలుసుకున్నారు. కుటుంబ సభ్యులకు దుప్పట్లు, నిత్యావసర సరకులను పోలీసు అధికా రులు అందజేశారు. ఏదైనా ఆరోగ్య సమస్య ఏర్పడితే వైద్య చికిత్సలు అందించడానికి ప్రభుత్వం సిద్ధంగా ఉందని తెలిపారు. జాడి పుష్ప , జాడి వెంకటి లు మావోయిస్టు దంపతులు 1999 లో అజ్ఞాతంలోకి వెళ్లడం జరిగింది. ఈ సందర్భంగా సీపీ మాట్లాడుతూ వనం వీడి జనంలోకి వచ్చేలా చూడాలని ,లొంగిపోతే ప్రభుత్వం నుండి అన్ని ఏర్పాట్లు చేస్తామని మావోయిస్టు పుష్ప తల్లి మల్లమ్మ, అన్న ఆవుల గంగారాం లను కోరడమైనది. ఎన్నో ఏళ్లుగా అజ్ఞాతంలో వుంది మావోయిస్టు పార్టీలో పని చేసి సాధించింది శూన్యమని. ఇకనైనా పుష్ప అజ్ఞాతం వీడి జనంలోకి రావాలని, ప్రస్తుత రోజుల్లో మావోయిస్టులకు ప్రజాదరణ తగ్గిందని ఇవే కాకుండా అజ్ఞాత జీవితం గడుపుతున్న మావోయిస్టులు ఆరోగ్య సమస్యలతో పాటు వ్యక్తిగత సమస్యలను ఎదుర్కొంటున్నారని. ఇటీవల కాలంలో అనేక మంది మావోయిస్టులు పోలీసుల ఎదురుకాల్పుల్లో హత మయ్యారని. అదేవిధంగా ఆయుధాలు వీడి జనజీవన స్రవంతిలో కలిస్తే వారిపై ఉన్న రివార్డ్ పాటు ప్రభుత్వం నుంచి వచ్చే ప్రయోజ నాలు అందేలా కృషిచేస్తామని సీపీ హామీ ఇచ్చారు. ఈ కార్యక్రమం లో మంచిర్యాల డిసిపి భాస్కర్ ఐపిఎస్., బెల్లంపల్లి ఏసిపి రవికుమార్, బెల్లంపల్లి రూరల్ సీఐ ఆఫజలొద్దీన్, తాళ్ళగురిజాల ఎస్ఐ రమేష్,, తదితర. పోలీస్ అధికారులు, సిబ్బంది పాల్గొన్నారు.

# టిటిడిలో హిందూయేతర ఉద్యోగుల తొలగింపు

- 18మందిపై చర్యలకు ఛైర్మన్ ఆదేశాలు



**తిరుమల,ఫిబ్రవరి5( వెలుతురు):**
హిందూయేతర ఉద్యోగులు, సిబ్బందిపై తిరుమల తిరుపతి దేవస్థానం చర్యలకు ఉపక్రమించింది. విధుల్లో ఉన్నప్పుడు హిందూయేతర మత ఆచారాలు పాటించిన వారిపై చర్యలకు తితిదే సిద్ధమైంది. 1989 ఎండోమెంట్ యాక్ట్ 1060 మేరకు హిందూమత సంప్రదాయాలను అనుసరిస్తామని ప్రమాణం చేసి తితిదేలో ఉద్యోగం పొందిన కొందరు అన్యమతాలను అనుసరిస్తున్నట్లు గుర్తించారు. 18 మందిపై క్రమశిక్షణ చర్యలకు తితిదే ఆదేశాలు జారీ చేసింది. హిందూయేతర ఉద్యోగులను ఇతర విభాగాలకు బదిలీ చేయాలని నిర్ణయం తీసుకుంది. వీఆర్ఎస్ తీసుకునే వారికి అనుమతి ఇవ్వాలని నిర్ణయించింది. తితిదే ఛైర్మన్ బీఆర్ నాయుడు సూచనలతో ఈ మేరకు ఆదేశాలు జారీ చేసింది. గతేడాది నవంబరు 18న తితిదే బోర్డు సమావేశంలో చేసిన తీర్మానం మేరకు చర్యలు తీసున్నట్టు ఉత్తర్వుల్లో పేర్కొన్నారు.

# భీమిలి బీచ్‌లో అక్రమ నిర్మాణాలపై ఆగ్రహం

- నివేదిక ఇవ్వాలని అధికారులకు హైకోర్టు ఆదేశం




**అమరావతి,ఫిబ్రవరి5( వెలుతురు):**
మాజీ ఎంపీ విజయసాయిరెడ్డి కుమార్తెకు ఏపీ హైకోర్టు షాక్ ఇచ్చింది. విశాఖలో సీఆర్‌జెడ్ నింబంధనలు ఉల్లంఘించి నిర్మాణాలు జరపడంపై హైకోర్ట్ సీరియస్ అయ్యింది. మాజీ ఎంపీ విజయసాయి రెడ్డి కుమార్తె నేహా రెడ్డి సీఆర్‌జెడ్ నిబంధనలు ఉల్లంఘించి చేసిన నిర్మాణాలపై బుధవారం హైకోర్ట్‌లో విచారణ జరిగింది. అక్రమ నిర్మాణాలపై వారం రోజుల్లో నివేదిక ఇవ్వాలని హైకోర్టు ఆదేశించింది. జనసేన కార్పొరేటర్ మూర్తి యాదవ్ వేసిన పిటిషన్‌పై విచారణ సందర్భంగా అధికారులపై హైకోర్ట్ ధర్మాసనం ఆగ్రహం వ్యక్తం చేసింది. నేహారెడ్డి చేస్తున్న నిర్మాణాలు సీఆర్‌జెడ్ పరిధిలో ఉన్నాయా.. ఒకవేల ఉంటే దాన్ని తొలగించేందుకు ఎటువంటి చర్యలు తీసుకున్నారో నివేదిక ఇవ్వాలని సీఆర్‌జెడ్ అధికారులను అప్పట్లో హైకోర్టు ఆదేశించింది. అయితే తాము అడిగినప్పటికీ ఇంత వరకు సీఆర్‌జెడ్ అధికారులు నివేదిక ఇవ్వలేదని కోర్టుకు ప్రభుత్వ అధికారులు తెలిపారు. దీంతో సీరియస్ అయిన హైకోర్టు.. విశాఖ జిల్లా కలెక్టర్, విశాఖ కమిషనర్, సీఆర్‌జెడ్ మెంబర్ సెక్రటరీలతో కమిటీని నియమించింది. భీమునిపట్నం పరిధిలో సీఆర్‌జెడ్ నిబంధనలు ఉల్లంఘించి నిర్మాణాలు జరిగాయా.. నిర్మాణాలు జరిగితే ఎప్పుడు చేశారు.. వాటికి సంబంధించిన వివరాలు వారం రోజుల్లో నివేదిక ఇవ్వాలని హైకోర్ట్ ఆదేశాలు చేసింది. సిన్సియర్ అధికారులతో పరిశీలన చేయించాలని ఆదేశాలు జారీ చేసింది. నిబంధనలకు విరుద్ధంగా చేసిన నిర్మాణాలను కూల్చి వేయాలని ప్రధాన న్యాయమూర్తి ధర్మాసనం ఆదేశించింది. నివేదిక ఇవ్వని పక్షంలో వచ్చే వారం కమిటీలో ఉన్న అధికారులు కోర్ట్ ముందు హాజరుకావాలని ధర్మాసనం ఆదేశాల్లో పేర్కొంది. విచారణ నివేదికను కూడా కోర్టు ముందు ఉంచాలని హైకోర్టు ధర్మాసనం స్పష్టం చేశారు. వచ్చే వారానికి కేసు విచారణ వాయిదా పడింది.

# కుంభస్నానం దైవానుగ్రహం

- త్రివేణీ సంగమ స్నానంపై మోడీ



**ప్రయాగరాజ్,ఫిబ్రవరి5( వెలుతురు):**
ప్రధాని నరేంద్ర మోడీ బుధవారం ప్రయాగ్ రాజ్‌లో త్రివేణి సంగమం వద్ద పుణ్య స్నానం ఆచరించారు. 'మహా కుంభమేళాకు హాజరు కావడం దైవానుగ్రహమే' అని భావిస్తున్నానని ఆయన తెలిపారు. 'భక్తితో ధ్యానంలో నిమగ్నమైనట్లు' ఆయన చెప్పారు. ప్రధాని మోడీ పుణ్య స్నానం ఆచరిస్తున్నప్పుడు చేతిలో రుద్రాక్షమాల పట్టుకున్నారు. ముదురు కాషాయ రంగు జెర్సీ ధరించిన మోడీ మంత్రోచ్చాటన చేస్తూ సూర్యునికి, గంగకు ప్రార్థనలు చేశారు. 'ప్రయాగ్‌రాజ్‌లో మహా కుంభమేళాలో పాల్గొనడం దైవానుగ్రహమే. త్రివేణి సంగమం వద్ద కోట్లాది మందిఇతర భక్తుల వలె పుణ్య స్నానం ఆచరించాను. 'భక్తితో ధ్యానంలో నిమగ్నమయ్యాను' అని మోడీ 'ఎక్స్' పోస్ట్‌లో తెలిపారు. 'గంగా మాత శాంతి, విజ్ఞత, మంచి ఆరోగ్యం, సమరస భావంతో అందరినీ ఆశీర్వదించుగాక' అని మోడీ అన్నారు.ప్రధాని మోడీ త్రివేణి సంగమం వద్దకు అరైల్ ఘాట్ నుంచి ఒక పడవలో చేరుకున్నారు. ఆయన వెంట ఉత్తర ప్రదేశ్ ముఖ్యమంత్రి యోగి ఆదిత్యనాథ్ ఉన్నారు. మోడీ ఆ ప్రదేశానికి చేరుకునేటప్పుడు నదికి రెండు వైపుల బారులు తీరిన జనసమూహం చేతులు ఊపుతుండగా ఆయన ప్రత్యభివాదం చేశారు. పవిత్ర స్నానం ఆచరించిన తరువాత ప్రధాని మోడీ నదిపై ప్రత్యేకంగా ఏర్పాటు చేసిన ఒక వేదికపైకి ఎక్కి హారతి సహా పూజాదికాలు నిర్వహించారు. ఆయన పవిత్ర నదులకు పాలు, పూలు సమర్పించారు. ఆయన త్రివేణి సంగమం వద్ద ఒక చీర కూడా సమర్పించారు. ఒక అర్చకుని మార్గదర్శకంలో ప్రధాని మోడీ ఆ పక్రియలు నిర్వర్తించారు. కాగా, ప్రధాని పర్యటన కోసం భద్రతను కట్టుదిట్టం చేశారు. ఢిల్లీలో అసెంబ్లీ ఎన్నికలు, ఉత్తర ప్రదేశ్ మిల్కీపూర్‌లో ఉప ఎన్నిక జరుగుతున్న రోజు ఆయన పర్యటన చోటు చేసుకున్నది.

# "న్యాయవాదుల రక్షణ చట్టం" తెస్తామని బాండ్ పేపర్ రాసిచ్చే ఎమ్మెల్సీ అభ్యర్థికే ఓట్లు వేస్తాం

- దీర్ఘకాలంగా పెండింగ్లో ఉన్న న్యాయవాదుల సమస్యల పై ప్రభుత్వాలు పరిష్కరించేలా ఎమ్మెల్సీ అభ్యర్థులు పోరాడాలి.
- చట్టాలు అమలు చేసే చట్టసభల్లో టీచర్స్ ఎమ్మెల్సీ ఉన్నట్టే "అడ్వకేట్స్ ఎమ్మెల్సీ" ఉండే విధంగా చట్టం తేవాలి.
- బార్ అసోసియేషన్ ప్రధాన కార్యదర్శి బేతి మహేందర్ రెడ్డి డిమాండ్.



**కరీంనగర్ వెలుతురు ఫిబ్రవరి 05:**
ప్రస్తుతం జరుగుతున్న గ్రాడ్యుయేట్ ఎమ్మెల్సీ ఎన్నికల్లో పోటీ చేస్తున్న వివిధ పార్టీల ఎమ్మెల్సీ అభ్యర్థులతో పాటు స్వతంత్ర అభ్యర్థులు దీర్ఘకాలంగా పెండింలో ఉన్న న్యాయవాదుల సమస్యలు పరిష్కరించేందుకు కృషి చేయాలని, అలాగే "న్యాయవాదుల రక్షణ చట్టం" తెస్తామని హామీ ఇస్తూ బాండ్ పేపర్ రాసిచ్చే ఎమ్మెల్సీ అభ్యర్థికే న్యాయవాదుల ఓట్లు పడుతాయని కరీంనగర్ బార్ అసోసియేషన్ ప్రధాన కార్యదర్శి, న్యాయవాది బేతి మహేందర్ రెడ్డి ఎమ్మెల్సీ అభ్యర్థులను డిమాండ్ చేసారు. నిత్యం ఏదో ఒక చోట న్యాయవాదుల పై దాడులు, హత్యలు జరుగుతున్న కూడా ప్రభుత్వాలు నిమ్మకు నీరెత్తినట్లు వ్యవహరిస్తున్నాయని, దీనికి అడ్డుకట్ట వేయాలంటే "అడ్వకేట్స్ ప్రొటెక్షన్ ఆక్ట్" ను తక్షణమే తీసుకురావాలని బేతి మహేందర్ రెడ్డి కోరారు. అలాగే ఉపాధ్యాయుల కోసం టీచర్స్ ఎమ్మెల్సీ ఉన్నట్టు, స్థానిక సంస్థల ప్రజా ప్రతినిధులకు స్థానిక సంస్థల ఎమ్మెల్సీ ఉన్నట్టు, చట్ట సభల్లో చట్టాల పై పూర్తి అవగాహన ఉన్న న్యాయవాదులకు కూడా న్యాయవాదుల ఎమ్మెల్సీని కూడా ప్రవేశపెట్టేందుకు చట్టం తీసుకురావాలని, దీని పై ఎమ్మెల్సీ అభ్యర్థులు గళం విప్పాలని బేతి మహేందర్ రెడ్డి డిమాండ్ చేసారు. ఇదే కాకుండా ఆర్థికంగా వెనుకబడి కొత్తగా ప్రాక్టీస్ కు వచ్చే జూనియర్ న్యాయవాదులకు స్టయిఫండ్ పదివేల రూపాయిలు ఇచ్చే విధంగా, అలాగే జూనియర్ న్యాయవాదులకు ఆఫీస్ లు పెట్టుకునేందుకు బ్యాంకులు లోన్స్ ఇచ్చే విధంగా చర్యలు తీసుకోవడంతో పాటు ప్రభుత్వ ఖర్చులతో జూనియర్ న్యాయవాదులకు చట్టాల పై అవగాహన పెంచేందుకు రాష్ట్ర వ్యాప్తంగా సెమినార్ లు నిర్వహించే విధంగా చర్యలు చేపట్టాలని, వీటితో పాటు న్యాయవాది మరణిస్తే ఇప్పుడున్న వెల్ఫేర్ ఫండ్ ఆరు లక్షల రూపాయలను ఇరవై లక్షలకు పెంచాలని, దీనికి ప్రభుత్వం వేయి కోట్ల నిధులు అడ్వకేట్ వెల్ఫేర్ ఫండ్ కు కేటాయించాలని, అలాగే న్యాయవాదులకు గృహ సముదాయం ఉండేలా "రాష్ట్ర అడ్వకేట్స్ హౌసింగ్ సొసైటీ" ఏర్పాటు చేసి వివిధ ప్రాంతాల్లో అడ్వకేట్స్ కాలనీలు ఏర్పాటు చేయడంతో పాటు రాష్ట్రంలో వివిధ ప్రాంతాల నుండి న్యాయవాదులు రాష్ట్ర రాజధాని హైదరాబాద్ కు పనుల కోసం వెళ్లేవారికి అక్కడి వసతి ఉండేలా "అడ్వకేట్స్ గెస్ట్ హౌస్" ను ఏర్పాటు చేయాలని, అలాగే న్యాయవాదులకు ఇప్పుడున్న హెల్త్ ఇన్సూరెన్సు ను రెండు లక్షల రూపాయల నుండి ఇరవై లక్షలకు పెంచడమే కాకుండా న్యాయవాదుల తల్లితండ్రులను కూడా ఈ పాలసీ క్రింద చేర్చే విధంగా చర్యలు చేపట్టాలని, అలాగే న్యాయస్థాన సముదాయంలో న్యాయవాదులు, కక్షిదారులు నిత్యం ఎదుర్కొంటున్న సమస్యలను పరిష్కరించేందుకు అన్ని హంగులతో మౌలిక వసతులు ఏర్పాటు చేసేందుకు ప్రభుత్వమే ప్రత్యేక నిధిని ఏర్పాటు చేసే విధంగా ఎమ్మెల్సీ అభ్యర్థులు గళం విప్పి న్యాయవాదుల సమస్యలను పరిష్కరించేందుకు ప్రభుత్వం తీవ్రమైన ఒత్తిడి తెచ్చి న్యాయవాదుల సమస్యల పై పోరాడాలని కరీంనగర్ బార్ అసోసియేషన్ ప్రధాన కార్యదర్శి బేతి మహేందర్ రెడ్డి పోటీ చేస్తున్న ఎమ్మెల్సీ అభ్యర్థులను కోరారు.

# రైతు, వ్యవసాయ, కార్మిక వ్యతిరేకి నరేంద్రమోడీ


- ఫిబ్రవరి 5 దేశవ్యాప్త నిరసన కార్యక్రమం విజయవంతం
- వ్యవసాయ కార్మిక సంఘం రాష్ట్ర కార్యదర్శి కొయ్యడ సృజన్ కుమార్






**కరీంనగర్ వెలుతురు ఫిబ్రవరి 05:**
బుధవారం రోజున దేశవ్యాప్త నిరసన కార్యక్రమంలో భాగంగా కరీంనగర్ జిల్లా కేంద్రంలోని కోర్టు వద్ద అంబేద్కర్ విగ్రహం ముందు నిరసన కార్యక్రమం జరిగింది ఈ సందర్భంగా సృజన్ కుమార్ మాట్లాడుతూ కేంద్రంలోని బిజెపి ప్రభుత్వం 4 కార్మిక లేబర్ కోడ్లను ఏప్రిల్ మొదటి వారం నుండి అమలు చేయడానికి ప్రయత్నాలు చేస్తున్నదని .అలాగే ప్రస్తుతం జరుగుతున్న కేంద్ర బడ్జెట్ సమావేశంలో కార్మిక వర్గ యొక్క డిమాండ్లను పరిష్కరించకపోగా కార్మిక వర్గానికి తీవ్రమైన అన్యాయం చేయడం జరిగిందని . ప్రభుత్వ రంగ సంస్థలను కార్పొరేట్ కంపెనీలకు అమ్మడానికి సులువు చేస్తూ . భీమా రంగంలో 100% ఎఫ్ డీ ఐ లను అనుమతించడం జరిగిందన్నారు . వీటితో పాటు ప్రభుత్వ రంగ సంస్థలను కేవలం కొంతమంది కార్పోరేట్ శక్తులకు కట్టబెట్టడానికి ప్రయత్నాలు చేస్తున్నారని ఈ బడ్జెట్ సమావేశాల్లో స్పష్టంగా కనబడిందని,వీటిని ఎదిరించే కార్మిక వర్గం యొక్క ప్రధానమైన హక్కులను నాలుగు లేబర్ కోడ్స్ ద్వారా హరించే ప్రయత్నం చేస్తుందని ఆరోపించారు . దేశంలో పోరాడి సాధించుకున్న ఉపాధి హామీ చట్టాన్ని నిర్వీర్యం చేయడానికి కుట్ర చేస్తోందని, అందులో భాగంగానే ప్రతి బడ్జెట్లో కేటాయింపులు తగ్గిస్తున్నారని, 3 లక్షల కోట్ల బడ్జెట్ కు కేవలం 86 వేల కోట్ల రూపాయలు కేటాయించారని అన్నారు, తద్వారా కూలీలను పనికి దూరం చేసే కుట్ర జరుగుతుందని ఆవేదన వ్యక్తం చేశారు,ఉత్పత్తి రంగంలో కీలకమైన రైతులు,వ్యవసాయ కార్మికులు, సంఘటిత కార్మికులు అసంఘటితరంగ కార్మికులకు ఎలాంటి ప్రయోజనం లేకుండా ఈ బడ్జెట్ కనబడుతుందని నరేంద్ర మోడీ విడానాలకు వ్యతిరేకంగా పోరాటలను ఉదృతం చేయాలని సృజన్ కుమార్ పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలోఏఐ టి యు సి జిల్లా అధ్యక్ష, కార్యదర్శులు బుచ్చన్న యాదవ్, టేకుమల్ల సమ్మయ్య, సి ఐ టి యు జిల్లా కార్యదర్శి ఎడ్ల రమేష్,వ్యవసాయ కార్మిక సంఘం జిల్లా సహాయ కార్యదర్శి సుంకర సంపత్, రాయికంటి శ్రీనివాస్, బి కే ఎం యు జిల్లా అధ్యక్ష కార్యదర్శులు బోయిని అశోక్ ,రైతు సంఘం జిల్లా అధ్యక్షులు బండ రాజిరెడ్డి, కేదారి,సీఐటీయ నాయకులు యు శ్రీనివాస్ తదితరులు పాల్గొన్నారు.

# ఆ పథకాలకు మళ్లీ బ్రేక్..?



**హైదరాబాద్, ఫిబ్రవరి 05, వెలుతురు:**
తెలంగాణలో అధికారంలోకి వచ్చి 14 నెలలు గడిచినా.. చాలా హామీలను కాంగ్రెస్ ప్రభుత్వం నెరవేర్చలేదు. దీంతో విపక్షాలనుంచి ఒత్తిడి పెరుగుతోంది. మరోవైపు ప్రజల్లో కూడా ప్రభుత్వంపై అసంతృప్తి పెరుగుతోంది. దీనిని పసిగట్టిన రేవంత్ సర్కార్ కొత్తగా నాలుగు పథకాలను ప్రారంభించింది. జనవరి 26న వీటిని లాంఛనంగా ప్రారంభిస్తున్నట్లు సీఎం ప్రకటించారు. ఇందులో ఇందిరమ్మ ఇళ్లు, రైతు భరోసా, ఇందిరమ్మ ఆత్మీయ భరోసా, రేషన్ కార్డుల జారీ పథకాలు ఉన్నాయి. అయితే ప్రారంభించిన నాలుగు రోజులకే వీటికి బ్రేక్ పడింది. రాష్ట్రంలోని మూడు ఎమ్మెల్సీస్థానాలకు ఎన్నికల షెడ్యూల్ ప్రకటించడంతో నిబంధనల ప్రకారం పథకాలను నిలిపివేయాల్సి ఉంటందని ఎన్నికలక కమిషన్ వర్గాలు తెలిపాయి. ఎన్నికల కోడ్ అమలులోకి వస్తుందని తేలిసే తూతూ మంత్రంగా పథకాలను ప్రారంభించినట్లు విపక్షాలు ఆరోపిస్తున్నాయి. కోడ్ వంకటో ఇప్పుడు వాటిని పక్కన పెట్టిందని ప్రచారం జరుగుతోంది. ఏడాదంతా వరుసగా ఎన్నికలు ఉండడంతో పథకాలు అమలు ఇప్పట్లో అమలయ్యే అవకాశం లేదన్న చర్చ కూడా జరుగుతోంది.ఎన్నికల కోడ్ అమలు నేపథ్యంలో రైతులకు యాసంగి పంటలకు అందిస్తామన్న పెట్టుబడి సాయం రైతుభరోసా డబ్బులు మరింత ఆలస్యమయ్యే అవకాశం ఉంది. రాష్ట్రంలో ఇప్పటికే వరినాట్లు పూర్తయ్యాయి. అయినా పెట్టుబడి అందలేదు. గత యాసంగి, వానాకాలం పాత పద్ధతిలోనే రైతుబంధు అందించింది. ఈ యాసంగి నుంచి రూ.6 వేల చొప్పును పెట్టుబడి ఇవ్వాలని నిర్ణయించింది. కానీ, ఇప్పుడు ఎన్నికల కోడ్‌రావడంతో రైతు భరోసాను కొనసాగిస్తారా లేదా అన్న అనుమానాలు వ్యక్తమవుతున్నాయి. పథకం ప్రారంభించిన మూడు రోజులు గడిచినా.. కొంత మంది ఖాతాల్లోనే డబ్బులు జమయ్యాయి.పేదల సొంత ఇంటి కల నెరవేర్చడానికి ఇందిరమ్మ ఇళ్లు మంజూరు చేస్తామని రేవంత్‌రెడ్డి ప్రభుత్వం తెలిపింది. ఎన్నికల సమయంలోనే హామీ ఇచ్చింది. అయితే 14 నెలలుగా పథకం అమలు కాలేదు. దీంతో పేదలు ఆశగా ఎదురు చూస్తున్నారు. సర్వేలు, గ్రామసభలు నిర్వహించి ఎట్టకేలకు జనవరి 26న పథకం ప్రారంభించినట్లు ప్రభుత్వం ప్రకటించింది. కానీ ఇప్పుడు ఎన్నికల కోడ్ నేపథ్యంలో నిధులు విడుదల ఏయలేని పరిస్థితి. దీంతో ఇదిరమ్మ ఇళ్లకు మరోసారి బ్రేక్ పడింది. ఈ ఏడాది కూడా మోక్షం కలుగకపోవచ్చన్న అభిప్రాయం వ్యక్తమవుతోంది. ఇందిరమ్మ ఆత్మీయ భరోసా, కొత్త రేషన్‌కార్డుల జారీ ప్రక్రియ పరిస్థితి కూడా ఇంతే అన్న అభిప్రాయం వ్యక్తమవుతోంది.ఆగిపోయిన పథకాలు ఈఏడాదిలో తిరిగి ప్రారంభించే పరిస్థితి లేదు. ప్రస్తుతం అమలులోకి వచ్చిన ఎమ్మెల్సీ ఎన్నికల కోడ్ మార్చి మొదటి వారంలో ముగుస్తుంది. ఆ తర్వాత మరోసారి ఎమ్మెల్సీ ఎన్నికలతోపాటు మున్సిపల్, జీహెచ్ఎంసీ ఎన్నికలు జరిగే అవకాశం ఉంది. దీంతో ఏడాదంతా కోడ్‌తోనే గడిచిపోయే అవకాశం ఉంది. దీంతో ఈ ఏడాది కొత్త పథకాలు అమలయ్యే అవకాశం కనిపించడం లేదు.రాష్ట్ర ప్రభుత్వం సంక్రాంతికి కొత్త పథకాలు ప్రారంభిస్తుందని మొదట ప్రకటించింది. తర్వాత దానిని జనవరి 26కు వాయిదా వేసింది. దీంతో ఎన్నికల కోడ్ వస్తుందని తెలిసే ఇలా చేశారా అన్న అనుమానాలు వ్యక్తమవుతున్నాయి. సంక్రాంతికి ప్రారంభించి ఉంటే ఇప్పటికే రైతుభరోసా నిధులు అయినా రైతులకు సమయానికి అందేవని రైతులు అంటున్నారు. ఇప్పుడు ఎన్నికల కోడ్ ముగియడానికి నెల రోజులు పడుతుంది. అప్పటికి పంట కాలం పూర్తి కావస్తుంది. అదునుకు ఇవ్వకపోతే ఎలా అని ప్రశ్నిస్తున్నారు. మరోవైపు ఉన్న పథకాల అమలే భారంగా మారిన నేపథ్యంలో కొత్త పథకాల అమలు సాధ్యం కాదని ఆర్థిక నిపుణులు పేర్కొంటున్నారు. అందుకే రేవంత్ సర్కార్ మొక్కుబడిగా ప్రారంభించి ఎన్నికల కోడ్ సాకుతో నిలిపివేసిందన్న ప్రచారం జరుగుతోంది.

## టీజీపీఎస్సీ గ్రూప్ 1 మెయిన్స్ ఫలితాలకు మార్గం సుగమం

**హైదరాబాద్,ఫిబ్రవరి5( వెలుతురు):**
తెలంగాణ రాష్ట్రంలో టీజీపీఎస్సీ గ్రూప్ 1 మెయిన్స్ ఫలితాలకు మార్గం సుగమమైంది. ఈ ఫలితాల విడుదలకు అడ్డుగా ఉన్న రెండు కేసులను సుప్రీంకోర్టు కొట్టేసింది. దీంతో వచ్చే 10, 12 రోజుల్లోనే గ్రూప్ 1 మెయిన్స్ ఫలితాలను విడుదలకానున్నాయి. ఈ మేరకు టీజీపీఎస్సీ కసరత్తు చేస్తుంది. జీవో 29ను సవాలు చేయడంతోపాటు వికలాంగుల రిజర్వేషన్ అంశాలపై పలువురు గ్రూప్ 1 అభ్యర్థులు సుప్రీంకోర్టును ఆశ్రయించిన సంగతి తెలిసిందే. దానిపై టీజీపీఎస్సీ కేవియట్ పిటిషన్ దాఖలు చేయగా.. ఇటీవల అత్యున్న ధర్మాసనం విచారణ జరిపి అభ్యర్థుల పిటిషన్లను కొట్టివేసింది. దీంతో గ్రూప్ 1 ఫలితాల విడుదలకు అన్ని అడ్డంకులు తొలగినట్లైంది. తెలంగాణ రాష్ట్రంలోని విద్యా సంస్థల్లో 2025-26 విద్యా సంవత్సరానికి గానూ ఎంబీఏ, ఎంసీఏ కోర్సుల్లో ప్రవేశాలకు నిర్వహించే టీజీ ఐసెట్ 2025 నోటిఫికేషన్ మార్చి 6న విడుదల కానుంది. ఈ మేరకు ఉన్నత విద్యా మండలి వెల్లడించింది. నోటిఫికేషన్ విడుదల తర్వాత మార్చి 10 నుంచి దరఖాస్తులు స్వీకరన చేపడతారు. టీజీ ఐసెట్ సెట్ కమిటీ సమావేశాన్ని సోమవారం మాసాబ్‌ట్యాంక్‌లోని ఉన్నత విద్యామండలి కార్యాలయంలో నిర్వహించగా.. ఈ మేరకు నిర్ణయం తీసుకున్నారు. ఐసెట్‌కు మే 3 వరకు దరఖాస్తు చేసుకోవచ్చు. ఇక ఐసెట్ పరీక్షలు జూన్ 8, 9 తేదీల్లో ఆన్‌లైన్‌లో జరగనున్నాయి. 2025-26 విద్యా సంవత్సరానికి ఎంఈ, ఎంటెక్, ఎం ఫార్మసీ వంటి పీజీ కోర్సుల్లో ప్రవేశాలకు నిర్వహించే టీఎస్ పీజీఈసెట్ నోటిఫికేషన్ మార్చి 12న విడుదల చేసేందుకు విద్యాశాఖ ఏర్పాట్లు చేస్తుంది. మార్చి 17నుంచి ఆన్‌లైన్ దరఖాస్తులు ప్రారంభం అవుతాయి. సోమవారం కూకట్‌పల్లిలోని జేఎన్టీయూలో నిర్వహించిన సెట్ కమిటీ సమావేశంలో ఈ మేరకు షెడ్యూల్‌ను ఖరారు చేశారు. ఈ సందర్భంగా పీజీఈసెట్ కన్వీనర్ ప్రొఫెసర్ ఏ అరుణకుమారి, కో కన్వీనర్ ప్రొఫెసర్ బీ రవీంద్రారెడ్డి పీజీఈసెట్ షెడ్యూల్‌ను విడుదల చేశారు.

## భక్తుల టూరిజం కార్పొరేషన్ ప్రత్యేక ప్యాకేజీ



**హైదరాబాద్,ఫిబ్రవరి5( వెలుతురు):**
ఈ నెల 26వ తేదీన మహా శివరాత్రి. ఈ పర్వదినం సందర్భంగా దేశవ్యాప్తంగా అన్ని శైవక్షేత్రాలు భక్తులతో పోటెత్తుతుంటాయి. భక్తుల కోసం ఇండియన్ రైల్వే క్యాటరింగ్ అండ్ టూరిజం కార్పొరేషన్ మరో ప్యాకేజీని ప్రకటించింది. అయోధ్య- కాశీ పుణ్యక్షేత్ర యాత్ర, జ్యోతిర్లింగ దర్శనం ప్యాకేజీని ప్రకటించింది. భారత్ గౌరవ్ ఎక్స్‌ప్రెస్ ద్వారా ఆయా పుణ్యక్షేత్రాలను భక్తులు దర్శించుకోవచ్చు. ఎనిమిది రాత్రులు/తొమ్మిది పగళ్లు సాగే యాత్ర ఇది. ఈ నెల 28వ తేదీన సికింద్రాబాద్ నుంచి భారత్ గౌరవ్ ఎక్స్‌ప్రెస్ బయలుదేరి వెళ్తుంది. మొత్తం 718 సీట్లు అందుబాటులో ఉంటాయి. ఇందులో స్లీపర్- 460, 3ఏసీ- 206, 2ఏసీ- 52 సికింద్రాబాద్ నుంచి బయలుదేరి ఖాజీపేట్, వరంగల్, ఖమ్మం, ఏపీలోని విజయవాడ, ఏలూరు, రాజమండ్రి, సామర్లకోట, తుని, దువ్వాడ, పెందుర్తి, విజయనగరం, పలాస, ఒడిశాలోని బ్రహ్మపూర్, ఖుర్దారోడ్, భవనేశ్వర్, కటక్, భద్రక్, బాలేశ్వర్ స్టేషన్‌లల్లో ఈ ఎక్స్‌ప్రెస్‌కు హాల్ట్ సౌకర్యం ఉంది. ఈ ప్యాకేజీలో గయ- వారణాశి- అయోధ్య- ప్రయాగ్ రాజ్ ఉన్నాయి. గయలో విష్ణుపాద ఆలయం, వారణాశిలో కాశీ విశ్వనాథుడు, అక్కడి కారిడార్, కాశీ విశాలాక్షి, అన్నపూర్ణ దేవి ఆలయాలను సందర్శించవచ్చు. అయోధ్యలో శ్రీరామచంద్రులవారి ఆలయం, హనుమాన్ గర్హి, హారతి, అత్యంత ప్రాచీనమైన సరయూ నదిని దర్శించవచ్చు. ప్రయాగ్ రాజ్‌లో త్రివేణి సంగమంలో మహా కుంభమేళా పుణ్యస్నానాలను ఆచరించడంతో ఈ ప్యాకేజీ టూర్ ముగుస్తుంది. ప్రయాగ్ రాజ్ నుంచి మళ్లీ సికింద్రాబాద్‌కు చేరుకుంటుంది భారత్ గౌరవ్ ఎక్స్‌ప్రెస్. ఈ ప్యాకేజీ కోసం ఒక్కొక్కరు చెల్లించాల్సిన ఛార్జీ మొత్తం 14,390 రూపాయలు. ఇది ఎకానమీ అంటే స్లీపర్ క్లాస్. ఇందులో పిల్లలు అంటే 5 నుంచి 11 సంవత్సరాల్లోపు వారికి 13,495 రూపాయల ఛార్జీని నిర్ధారించారు. థర్డ్ ఏసీలో పెద్దలకు 23,600, పిల్లలకు 22,550 రూపాయలు, సెకెండ్ ఏసీ పెద్దలకు 31,160, పిల్లలకు 29,990 రూపాయలను చెల్లించాల్సి ఉంటుంది. దేశంలో ప్రఖ్యాత పుణ్యక్షేత్రాలను అనుసంధానిస్తూ రైల్వే మంత్రిత్వ శాఖ.. భారత్ గౌరవ్ పేరుతో ఈ ప్రత్యేక రైళ్లను నడిపిస్తోన్న విషయం తెలిసిందే. వీటికి ప్రయాణికుల నుంచి అద్భుత స్పందన లభిస్తోంది. ప్రారంభమైన అన్ని చోట్ల కూడా ప్రయాణికుల ఆదరణ భారీగా ఉంటోంది. వాటి ట్రిప్‌ల సంఖ్యను పెంచుతోంది.

## డేటా చౌర్యం జరిగిందని నిరూపిస్తే రూ. 10 కోట్లు ఇస్తా

\- నారా లోకేశ్



**హైదరాబాద్,ఫిబ్రవరి5( వెలుతురు):**
ఏపీలో రాష్ట్ర ప్రభుత్వం తాజాగా వాట్సాప్ సేవల్ని అందుబాటులోకి తెచ్చింది. వాట్సాప్‌లో ఒక్క క్లిక్ తో 161 సేవల్ని అందిందే విధంగా మెటాతో ప్రభుత్వం ఒప్పందం చేసుకుంది. దీంతో తొలి విడతలో 161 సేవలు అందుబాటులోకి వచ్చాయి. త్వరలో వీటిని 500 సేవలకు పెంచుతామని ప్రభుత్వం ప్రకటించింది. అయితే వాట్సాప్ సేవల పేరుతో కస్టమర్ల డేటా చౌర్యానికి కూటమి ప్రభుత్వం ప్లాన్ చేసిందని విపక్ష వైసీపీ ఆరోపణలు చేస్తోంది. దీనిపై ఐటీ మంత్రి నారా లోకేష్ ఢిల్లీలో స్పందించారు. వాట్సాప్ లో పౌర సేవల్ని అందుబాటులోకి తెస్తే డేటా చౌర్యం పేరుతో వైసీపీ చేస్తున్న ఆరోపణలపై ఐటీ మంత్రి నారా లోకేష్ ఢిల్లీలో మాట్లాడారు. ఎక్కడైనా డేటా చౌర్యం జరిగిందని నిరూపిస్తే 10 కోట్లు కానుకగా ఇస్తానని లోకేష్ ప్రకటించారు. అంతే కాదు ఈ మొత్తం ప్రభుత్వం నుంచి కాకుండా తన సొంత డబ్బులు చెక్ రూపంలో ఇస్తానని సవాల్ చేశారు. వాట్సాప్ ద్వారా డేటా చౌర్యం జరుగుతోందన్న ఆరోపణలు నిరూపించాలని వైసీపీ నేతలకు ఆయన ఛాలెంజ్ చేశారు. పెళ్లైన రెండు నెలలకే భర్తకు షాకిచ్చిన కీర్తి సురేష్..! వాట్సాప్ గవర్నెన్స్‌పై కేంద్ర ఐటీ మంత్రి అశ్వినీ వైష్ణవ్‌తో నారా లోకేష్ చర్చలు జరిపారు. ఈ సందర్భంగా పౌర సేవల్ని అన్ని ప్లాట్ పామ్స్ పై తీసుకురావాలని ఆయన సూచించినట్లు మంత్రి తెలిపారు. అలాగే వైష్ణవ్ సూచన మేరకు త్వరలో డిజీ లాకర్‌లో అన్ని సర్టిఫికెట్లు దాచుకునేలా మరో ఒప్పందం చేసుకోబోతున్నట్లు లోకేష్ వెల్లడించారు. ప్రస్తుతం దేశంలో చాలా ప్రభుత్వాలు వాట్సాప్ ద్వారా పౌర సేవలు అందించడంపై ఆసక్తి చూపుతున్నట్లు ఆయన తెలిపారు. మరోవైపు గతంలో విపక్ష నేతగా ఉండగా చంద్రబాబును చేయని తప్పుకు 52 రోజులు జైల్లో పెట్టిన వాళ్లు.. ఇప్పుడు ఐటీ మంత్రిగా తాను తప్పు చేస్తే ఊరుకుంటారా అని లోకేష్ ప్రశ్నించారు. తమకు వైసీపీలా ప్రజల డేటా అక్కర్లేదని లోకేష్ తెలిపారు. తమకు ఓటర్ లిస్ట్ చాలని, అది కూడా పబ్లిక్ డాక్యుమెంటేనని లోకేష్ గుర్తుచేశారు.

## గచ్చీబౌలిలో బెంగాలీ యువతి ఆత్మహత్య

**హైదరాబాద్,ఫిబ్రవరి5( వెలుతురు):**
హాస్టల్ భవనం పై నుంచి దూకి ఓ యువతి ఆత్మహత్యకు పాల్పడింది. ఈ విషాదం సంఘటన సిటిలోని గచ్చిబౌలిలో చోటుచేసుకుంది. వివరాల్లోకి వెళితే.. పశ్చిమ బెంగాల్‌కు చెందిన రితోజీ బసు (22) అనే యువతి.. గచ్చిబౌలి సిద్ధిక్‌నగర్‌లోని హాస్టల్‌లో ఉంటోంది. బుధవారం హాస్టల్ బిల్డింగ్ పైకి ఎక్కి అక్కడి నుంచి దూకి ఆత్మహత్య చేసుకుంది. సమాచారం అందుకున్న స్థానిక పోలీసులు వెంటనే సంఘటనాస్థలానికి చేరుకుని పరిశీలించారు. అనంతరం మృతదేహాన్ని స్వాధీనం చేసుకుని పోస్ట్ మార్టం కోసం ఆస్పత్రికి తరలించారు. యువతి ఆత్మహత్యకు గల కారణాలు తెలియరాలేదు. ఈఘటనపై పోలీసులు కేసు నమోదు చేసి దర్యాప్తు చేపట్టారు.

## వైఎస్ వివేకానందరెడ్డి హత్య కేసులో కీలక పరిణామం

- ఈ కేసులో నిందితుడి కుమారుడిపై కేసు
- పోలీసు అధికారులపైన కేసు ఫైల్



**హైదరాబాద్,ఫిబ్రవరి5( వెలుతురు):**
మాజీ మంత్రి వైఎస్ వివేకానంద రెడ్డి హత్య కేసులో నిందితుడిగా ఉన్న దేవిరెడ్డి శివశంకర్ రెడ్డి కుమారుడు డా.చైతన్యరెడ్డిపై కేసు నమోదు అయ్యింది. అలాగే పలువురు పోలీసు అధికారులపైనా కేసు ఫైల్ అయ్యింది. వివేకా కేసులో అప్రూవర్‌గా మారిన దస్తగిరి ఫిర్యాదు మేరకు పోలీసులు కేసు నమోదు చేశారు. కడప సెంట్రల్ జైల్లో ఉన్నప్పుడు జైల్లో చైతన్య తమను కలిసి మభ్యపెట్టినట్లు గతంలో ఎస్పీకి ఫిర్యాదు చేశారు దస్తగిరి. వివేకా కేసులో కేవలం బాధితుల ఒత్తిడి వల్ల అప్రూవర్‌గా మారి అపద్దాలు చెప్పాల్సి వచ్చిందని.. చెప్పమని చైతన్య ఒత్తిడి తెచ్చాడని ఫిర్యాదులో పేర్కొన్నారు. అలా చేస్తే రూ.20 కోట్లు ఇస్తామని చైతన్య మభ్యపెట్టినట్లు అప్పట్లో దస్తగిరి పోలీసులకు ఫిర్యాదు చేశారు. అంతేకాకుండా చైతన్య రెడ్డితో పాటు అప్పట్లో కేసు నమోదు చేయకుండా నిందితులకు సపోర్టు చేయమని తనపై ఒత్తిడి తెచ్చిన పోలీసు అధికారులపైనా దస్తగిరి ఫిర్యాదు చేశారు. ఆయన ఫిర్యాదు మేరకు డీఎస్పీ నాగరాజు, సీఐ ఈశ్వరయ్య, సెంట్రల్ జైలు సూపరెండెంట్ ప్రకాష్‌లపై పులివెందుల పోలీసులు ఇప్పుడు కేసు నమోదు చేశారు. కాగా.. 2023 నవంబర్‌లో దస్తగిరి రిమాండ్ ఖైదీగా జైలులో ఉన్న సమయంలో చైతన్య రెడ్డి మెడికల్ క్యాంప్ ఏర్పాటు చేసి తనను బెదిరించాడంటూ పలు మార్లు మీడియాకు తెలిపారు దస్తగిరి. అంతే కాకుండా సీబీఐ, జిల్లా ఎస్పీలకు కూడా ఫిర్యాదు చేశారు. మొత్తానికి దస్తగిరి ఇచ్చిన ఫిర్యాదుపై ఎట్టకేలకు చైతన్య రెడ్డిపై పోలీసులు ఎఫ్ఐఆర్ నమోదు చేశారు. చైతన్య రెడ్డితో పలువురు పోలీసులు అధికారులపై కూడా కేసులు నమోదు అయ్యాయి.అయితే గతంలో దస్తగిరి ఫిర్యాదును తప్పుబట్టారు చైతన్య. కేవలం మెడికల్ క్యాంపు కోసమే జైలు వెళ్లినట్లు చెప్పుకొచ్చారు. తనతో పాటు జైలు అధికారులు, వైద్యాధికారులు ఉన్నట్లు తెలిపారు. తాను నిజంగా జైలుకు బెదిరించడానికే వెళ్లి ఉంటే అప్పుడే ఎందుకు ఫిర్యాదు చేయాలేదని అప్పట్లోనే చైతన్య రెడ్డి ప్రశ్నించారు. దస్తగిరిది అంతా క్రిమినల్ మైండ్ అంటూ వ్యాఖ్యలు చేశారు. మరి ఇప్పుడు తాజాగా పోలీసులు కేసు నమోదు చేయడం పట్ల చైతన్య రెడ్డి ఏ మేరకు స్పందిస్తారో చూడాలి. మరోవైపు దస్తగిరిని బెదిరించారంటూ ఆరోపణలు ఎదుర్కొంటున్న చైతన్య రెడ్డికి గతంలో సుప్రీం కోర్టు నోటీసులు కూడా జారీ చేసింది.

## నేరస్థుల్లా సంకెళ్లు వేసి పంపడం అవమానం

- ఇది భారతదేశ ప్రతిష్టకు భంగకరం
- భారతీయులను వెనక్కి పంపించడంపై కాంగ్రెస్ విమర్శలు

**న్యూఢిల్లీ,ఫిబ్రవరి5( వెలుతురు):**
అమెరికాలో అక్రమంగా నివసిస్తున్న భారతీయులను అమెరికా ప్రత్యేక విమానాల్లో భారత్‌కు తరలిస్తున్నవిషయంపై ప్రతిపక్ష కాంగ్రెస్ పార్టీ తీవ్రంగా స్పందించింది. అక్కడి భారతీయుల చేతికి సంకెళ్లు వేసి..వారిని నేరస్థులుగా పంపడం అవమానకరమని పేర్కొంది. ఓ భారతీయుడిగా అలాంటి దృశ్యాలు చూడలేకపోతున్నానని కాంగ్రెస్ నేత పవర్ ఖేడా ఆవేదన వ్యక్తం చేశారు. 2013లో భారత దౌత్యవేత్త దేవయాని ఖోబ్రగాడేకు అమెరికాలో ఎదురైన అవమానాన్ని ఆయన గుర్తు చేసుకున్నారు. 2013లో న్యూయార్క్‌లో దౌత్య కార్యాలయంలో విధులు నిర్వర్తిస్తున్న సమయంలో ఓ వీసా వ్యవహారంలో ఆమెను అక్కడి పోలీసులు అరెస్ట్ చేసి..అవమానించిన విషయం తనకు జ్ఞాపకానికి వస్తోందని అన్నారు. ఆ విధంగా ప్రవర్తించినందుకు అదే సమయంలో దేశంలో పర్యటించిన అమెరికా కాంగ్రెస్ ప్రతినిధి బృందాన్ని కలవడానికి అప్పటి యూపీఏ ప్రభుత్వ నేతలు నిరాకరించారని అన్నారు. యూఎస్ ఎంబసీకి ఇచ్చిన అనేక ప్రోత్సాహకాలను భారత్ ఉపసంహరించుకుందని పేర్కొన్నారు. కాగా అమెరికా నుంచి అక్రమ భారతీయ వలసదారులను





తీసుకువస్తున్న ఈ విమానం మొదటిది కాదని కాంగ్రెస్ ఎంపీ శశి థరూర్ అన్నారు. వాస్తవాలు బయటకు రాకుండా భాజపా ప్రభుత్వం చర్యలు తీసుకుంటోందని ఆరోపించారు. జో బైడెన్ అధికారంలో ఉన్న సమయంలో కూడా 1100 మంది భారత అక్రమ వలసదారులను అమెరికా నుంచి బహిష్కరించారని..కానీ వారి వివరాలు వెల్లడించలేదని పేర్కొన్నారు. 2022 నాటికి యూఎస్‌లో 725,000 మంది భారతీయ అక్రమ వలసదారులు ఉన్నట్లు పలు నివేదికలు వెల్లడించాయని చెప్పారు. అక్రమవలసదారులపై మొదటి నుంచి కఠినంగా వ్యవహరిస్తున్న అమెరికా అధ్యక్షుడు డొనాల్డ్ ట్రంప్ అక్కడ అక్రమంగా ఉంటున్న విదేశీ వలసదారులను స్వదేశాలకు పంపుతున్నారు.

## బలవంతంగా ఉద్యోగాలు పెరికివేస్తున్న ట్రంపం

- జాతీయ భద్రతతో కూడుకున్న సంస్థలకూ చోటు
- సిఐఎలో వ్యతిరేకులపై ట్రంప్ కొరడా



**వాషింగ్టన్,ఫిబ్రవరి5( వెలుతురు):**
ఇటీవల ట్రంప్ ప్రకటించిన ప్యాకేజీలో భాగంగా ఉద్యోగం వదులుకుంటే వారికి 8 నెలల జీతాన్ని ఇవ్వనున్నట్లు పేర్కొన్నారు. దీనికి మంగళవారం వరకు గడువు ఉంచారు. కానీ, ఈ ఆఫర్‌లో జాతీయభద్రతతో సంబంధం ఉన్న సంస్థలను నాడు చేర్చలేదు. కానీ, కొత్త సీఐఏ డైరెక్టర్ జాన్ రాట్‌క్లిఫ్ మాత్రం ఈ ఆఫర్‌లో సీఐఏ కూడా ఉండాలని కోరుకుంటున్నట్లు ఆ వర్గాలు పేర్కొన్నాయి. ఇప్పటికే ఈ ఆఫర్‌ను ఉద్యోగులకు తెలియజేశారా, లేదా అన్నదానిపైనా, అలాగే ఎవరెవరికి వర్తిస్తాయనే అంశాలపైనా స్పష్టత లేదు. ఈ క్రమంలో తనను ఇబ్బందిపెట్టిన డీప్‌స్టేట్‌ను ఏమాత్రం సహించనని గతంలో అమెరికా అధ్యక్షుడు ట్రంప్ చేసిన ప్రకటన వాస్తవరూపం దాలుస్తోంది. ఏకంగా ప్రపంచవ్యాప్తంగా అమెరికా ఇంటెలిజెన్స్ నెట్‌వర్క్‌కు గుండెకాయ వంటి సీఐఏపై ట్రంప్ కొరడా ఝుళిపించారు. ఆ సంస్థలోని ఉద్యోగులకు బైఅవుట్ ఆఫర్ చేసేందుకు రంగం సిద్ధం చేశారు. ఈ విషయంతో సంబంధం ఉన్న ఇద్దరు వ్యక్తులు సీఎన్ఎన్‌కు వివరాలు వెల్లడించారు. అమెరికాలో ప్రభుత్వోద్యోగుల సంఖ్యను గణనీయంగా తగ్గించేందుకు ట్రంప్ కార్యవర్గం చేస్తున్న ప్రయత్నాల్లో ఇది కూడా ఒకటి. ఈవిషయాన్ని వాల్‌స్ట్రీట్ జర్నల్ కథనంలో పేర్కొంది. గత వారం అమెరికాలోని ది ఆఫీస్ ఆఫ్ పర్సనల్ మేనేజ్‌మెంట్ నుంచి ది డైరెక్టర్ ఆఫ్ నేషనల్ ఇంటెలిజెన్స్‌లోని కొందరు ఉద్యోగులకు ఈ కార్యక్రమంలో భాగం కావాలని మార్గదర్శకాలు వెళ్లినట్లు సీఎన్ఎన్ కథనంలో పేర్కొంది. సీఐఏలోని కొందరు కీలక ఇంటెలిజెన్స్ ఆఫీసర్లు డీప్‌స్టేట్‌లో భాగమయ్యారని ట్రంప్, ఆయన సన్నిహితులు ఎప్పటినుంచో ఆరోపిస్తున్నారు. దీనికితోడు సీఐఏ సమాచార సేకరణ, విశ్లేషణలో కొన్ని విభాగాలు భారీగా ఖర్చు చేస్తున్నాయని కూడా భావిస్తున్నారు. మొత్తం అమెరికాలోనే ప్రభుత్వ ఉద్యోగులను తగ్గించేందుకు ఆఫీస్ ఆఫ్ పర్సనల్ మేనేజ్‌మెంట్ నుంచి గత నెల ఒక మెమో వెలువడింది. ఈమేరకు ఒక ఈ-మెయిల్ 20 లక్షల మంది ఉద్యోగులకు వెళ్లింది. స్వచ్ఛందంగా ఉద్యోగాలను వదులుకొంటే ఎనిమిది నెలల జీతం ఇస్తారని అందులో పేర్కొన్నారు. ఫిబ్రవరి 6వ తేదీలోపు దీనిపై ఓ నిర్ణయానికి రావాలని అందులో వెల్లడించారు.

## గాజాను స్వాధీనం చేసుకుంటామన్న ట్రంప్

- నెన్యాహుతో భేటీ అనంతరం సంచలన ప్రకటన
- ట్రంప్ ప్రకటనపై మండిపడ్డ ఇస్లామిక్ దేశాలు, హమాస్



**వాషింగ్టన్,ఫిబ్రవరి5( వెలుతురు):**
అమెరికా అధ్యక్షుడు ట్రంప్ సంచలన ప్రకటన చేశారు. గాజాను స్వాధీనం చేసుకోవాలని భావిస్తున్నట్లు తెలిపారు. ఇజ్రాయెల్ ప్రధాని బెంజమిన్ నెతన్యాహూతో భేటీ అనంతరం ఆయన ఈ ప్రకటన చేశారు. ఇజ్రాయెల్, గాజా యుద్ధం నేపథ్యంలో తాజా పరిస్థితిపై నెతన్యాహూతో ట్రంప్ చర్చించారు. 'గాజాను అమెరికా స్వాధీనం చేసుకుంటుంది. అక్కడ ధ్వంసమైన భవనాలను పునరుద్ధరిస్తాం. ఆ ప్రాంతాన్ని ఆర్థికంగా అభివృద్ధి చేస్తే.. అక్కడి ప్రజలకు అపరిమిత సంఖ్యలో ఉద్యోగాలు కల్పించవచ్చు, ఇళ్లు నిర్మించవచ్చు' అని ట్రంప్ పేర్కొన్నారు. ట్రంప్ ప్రకటన చరిత్రను మారుస్తుందని నెతన్యాహూ అభిప్రాయపడ్డారు. గాజాలో ఉద్రిక్తతల కారణంగా నిరాశ్రయులుగా మారిన పాలస్తీనీయులకు అరబ్ దేశాలు ఆశ్రయం కల్పించాలని ఇటీవల ట్రంప్ ప్రతిపాదించిన సంగతి తెలిసిందే. అయితే, ఈ ప్రతిపాదనను ఆయా దేశాలు ఖండించాయి. అలా చేస్తే తమ ప్రాంతంలోని స్థిరత్వం దెబ్బతింటుందని ఈజిప్ట్, జోర్డాన్, సౌదీఅరేబియా, యూఏఈ, ఖతార్, పాలస్తీనా అథారిటీ, అరబ్ లీగ్‌లు సంయుక్తంగా ప్రకటన చేశాయి. ఈక్రమంలోనే గాజాను స్వాధీనం చేసుకొని, అభివృద్ధి చేస్తామని ట్రంప్ ప్రకటించడం గమనార్హం. గాజాను స్వాధీనం చేసుకుంటానంటూ ట్రంప్ ప్రకటించడాన్ని హమాస్ ఖండించింది. ఆయన గందరగోళం సృష్టించడానికి ప్రయత్నిస్తున్నారని మిలిటెంట్ సంస్థకు చెందిన ఓ సీనియర్ అధికారి పేర్కొన్నారు. 'ఈ ప్రాంతంలో గందరగోళం, ఉద్రిక్తతలు సృష్టించడానికే ట్రంప్ ఈ ప్రకటన చేశారు. మా ప్రజలు దీన్ని ఆమోదించరు. వారి భూమి నుంచి వారిని తరలించడమే కాకుండా.. ఈ దురాక్రమణను అడ్డుకోవాల్సి ఉంది' అని సమీఅబు జుహ్రీ ఓ ప్రకటనలో తెలిపారు.

## కేంద్రమంత్రుల వ్యాఖ్యలు దారుణం

- నిరసన తెలిపిన కేరళ ఎంపిలు

**న్యూఢిల్లీ,ఫిబ్రవరి5( వెలుతురు):**
కేరళను నిరంతరం ఎగతాళి చేస్తున్న కేంద్ర సహాయ మంత్రులు సురేష్ గోపి, జార్జ్ కురియన్ రాజీనామా చేయాలని డిమాండ్ చేస్తూ రాష్ట్రానికి కి చెందిన వామపక్ష ఎంపీలు పార్లమెంటు ముందు నిరసన తెలిపారు. సురేష్ గోపి, జార్జ్ కురియన్ రాజీనామా చేసి క్షమాపణ చెప్పాలని ఎంపీలు డిమాండ్ చేశారు. ఆయన రాజీనామా చేయడానికి ఇష్టపడకపోతే, ఆయనను మంత్రిత్వ శాఖ నుండి తొలగించాలి. సీపీఐ-ఎం లోక్‌సభ నాయకుడు కె. రాధాకృష్ణన్, రాజ్యసభ ఉప నాయకుడు జాన్ బ్రిట్టాస్ నిరసనకు నాయకత్వం వహించారు. గిరిజన సంక్షేమ శాఖను అగ్రవర్ణాలకు ఇవ్వాలన్న సురేష్ గోపి వ్యాఖ్యను కూడా వామపక్ష ఎంపీలు నిరసించారు. కేరళ తరపున మాట్లాడాల్సిన కేంద్ర మంత్రులు నిరంతరం కేరళను తక్కువ చేసి మాట్లాడుతున్నారని కె.రాధాకృష్ణన్ అన్నారు. రాష్ట్రాన్ని ఆర్థికంగా బలహీనపరిచే ప్రణాళికాబద్ధమైన చర్యలో కేరళకు చెందిన కేంద్ర మంత్రులు కుట్ర పన్నుతున్నారు. సురేష్ గోపి వ్యాఖ్య రాజ్యాంగ విరుద్ధమని రాజీనామా చేయాలని రాధాకృష్ణన్ డిమాండ్ చేశారు.

## ఎస్సీవర్గీకరణకు అసెంబ్లీ ఆమోదం

- సిఎంను కలిసి కృతజ్ఞతలు తెలిపిన నేతలు

**హైదరాబాద్,ఫిబ్రవరి5( వెలుతురు):**
ఎస్సీ ఉప కులాల వర్గీకరణను అసెంబ్లీలో ఆమోదించిన నేపథ్యంలో ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డిని కలిసిన పిడమర్తి రవి, ఖమ్మం జిల్లా నాయకులు కృతజ్ఞతలు తెలిపారు. జూబ్లీహిల్స్ నివాసంలో సిఎంను కలిసి ఎస్సీ వర్గీకరణ ఆమోదం సాహసోపేత నిర్ణయంగా ప్రకటించారు.




అందుకు ఎస్సీలు కృతజ్ఞతగా ఉంటారని అన్నారు. రాష్ట్రం లో ఎస్సీల వర్గీకరణ అంశానికి త్వరలో చట్టబద్ధత కల్పిస్తామని సిఎం రేవంత్‌రెడ్డి ప్రకటించారు. భవిష్యత్తులో ఎటువంటి ఇబ్బందులు, సమస్యలు రాకుండా ఉం డేందుకు వీలుగా చట్టబద్ధత దోహదం చే స్తుందన్నారు. ఆ దిశగా తమ ప్రభుత్వం ఎస్సీ వర్గీకరణలోని ఉప కులాలలో రిజర్వేషన్లు కల్పిస్తూ ఉత్తర్వులు ఇస్తామని తెలిపారు. ఎస్సీ వర్గీకరణపై ఏకసభ్య కమిషన్ సిఫార్సు చేసిన క్రిమిలేయర్‌ను తిరస్కరించినట్లు సిఎం చెప్పారు. మంగళవారం శాసనసభలో ఎస్సీ వర్గీకరణ నివేదికపై ప్రకటన చేశారు. వర్గీకరణకు మద్దతు ప్రకటించిన అందరికి పేరు పేరునా ధన్యవాదాలు తెలిపారు.

# కొంపముంచుతున్న ఏఐ.. మాధవన్‌కు అనుష్క ఫోన్

వాడకం విరివిగా పెరిగిన క్రమంలో ఏది నిజమో, ఏది అబద్ధమో తేల్చుకోవడం కష్టంగా మారింది. ఈ నేపథ్యంలోనే పలువురు నేరగాళ్ల తమ కార్యక్రమాలను చకచకా చేసుకుంటూ పోతున్నారు. మరోవైపు సినీ, క్రికెట్ తారల అభిమానులు కూడా తమకు నచ్చిన విధంగా వీడియోలను క్రియేట్ చేస్తున్నారు. దీంతో సాధారణ ప్రజలే కాదు, బడా సెలబ్రిటీలు కూడా ఏది నిజమో, ఏది అబద్ధమో తేల్చుకోలేకపోతున్నారు. తాజాగా నటుడు మాధవన్ తనకు ఎదురైనా అనుభవాన్ని ఓ ఇంటర్వ్యూలో షేర్ చేసుకున్నారు. మాధవన్ మాట్లాడుతూ.. 'ఏఐ వల్ల నేను కూడా మోసపోయాను. గతంలో సోషల్‌మీడియాలో నేనొక వీడియో చూశాను. ఫుట్‌బాల్ లెజెండ్ క్రిస్టియానో రొనాల్డో... మన క్రికెటర్ కోహ్లిని ప్రశంసలతో ముంచెత్తున్న వీడియో అది. కోహ్లి అంటే తనకెంత ఇష్టమో.. ఆయన నాయకత్వ లక్షణాలను పొగుడుతూ రొనాల్డో మాట్లాడారు. అది నాకెంతో నచ్చింది. వెంటనే దానిని షేర్ చేయాలనిపించి ఇన్‌స్టా వేదికగా అభిమానులతో పంచుకున్నా. కొంతసేపటికి అనుష్క శర్మ నుండి నాకు మెసేజ్ వచ్చింది. అది రియల్ వీడియో కాదని.. ఫేక్ అని.. ఏఐతో దానిని సృష్టించారని ఆమె తెలిపింది. ఆ నిమిషం నాకు కాస్త ఇబ్బందిగా అనిపించింది. టెక్నాలజీ గురించి అవగాహన ఉన్న నేను కూడా ఏఐ వీడియోను గుర్తించలేకపోయాను. కాబట్టి టెక్నాలజీ వల్ల కూడా ఇలాంటి సమస్యలు తలెత్తుతాయని అర్థమైంది. సోషల్‌మీడియాలో వచ్చే ఏదైనా సందేశాన్ని షేర్ చేయాలంటే అది నిజమేనా? కాదా? అని చెక్ చేసుకోవాల్సిన అవసరం ఉంది" అని అన్నారు. అలాగే ఆయన తన సినిమా





అనుభవాల గురించి మాట్లాడుతూ.. "మరికొన్ని గంటల్లో నా సినిమా ప్రేక్షకుల ముందుకురానుందంటే భయాందోళనకు గురవుతాను. నిజం చెప్పాలంటే నా కెరీర్‌లో రెండే క్షణాలు తెగేంత ఉత్కంఠ కలిగిస్తాయి. సినిమా షూట్‌లో మొదటి రోజు భయం వేస్తుంది. అలాగే సినిమా విడుదల మొదటి రోజు అలాంటి ఆందోళనే ఉంటుంది. రిలీజ్ రోజు ప్రజల అభిప్రాయాలు బయటకు వస్తాయి. ఆశించిన స్థాయిలో లేకపోతే 'నీ గేమ్ ఓవర్' అని అంటారేమోనని భయపడతాను. ఇలాంటి పరిశ్రమలో 25 ఏళ్లుగా కొనసాగతం సులభం కాదు. కొందరు హీరోలు 25 నెలల్లోనే అవకాశాలు కోల్పోతారు. ఈ విషయంలో నేను అదృష్టవంతుడిని. నన్ను ఎంతో మంది ప్రేక్షకులు ఇప్పటికీ ఆదరిస్తున్నారు. వారందరికీ కృతజ్ఞతలు. ఆ అభిమానమే నన్ను ఇంకా పరిశ్రమలో కొనసాగేలా చేశాయి. అది లేకపోతే నేను ఎప్పుడో కనుమరుగయ్యేవాడిని" అని చెప్పారు.

# త్వరలో ప్రేక్షకుల ముందుకు మంగళవారం-2

గ్లామర్ తార పాయల్ రాజ్ పుత్ లీడ్ రోల్‌లో నటించిన "మంగళవారం" సినిమా 2023లో విడుదలై సక్సెస్ సాధించిన చిత్రాలలో ఒకటిగా నిలిచింది. అన్ని వర్గాల ప్రేక్షకుల్ని ఆకట్టుకుని బాక్సాఫీస్ వద్ద మంచి వసూళ్లను సాధించింది. సైకలాజికల్ మిస్టరీ థ్రిల్లర్ కథతో దర్శకుడు అజయ్ భూపతి 'మంగళవారం' సినిమాను రూపొందించారు. నందిత శ్వేత, దివ్య పిళ్లై, అజ్మల్ అమీర్, రవీంద్ర విజయ్, కృష్ణ చైతన్య, అజయ్ ఘోష్ ఇతర కీలక పాత్రల్లో నటించారు. ఈ నేపథ్యంలోనే మంగళవారం-2కు రంగం సిద్ధం చేశారు మేకర్స్. డైరెక్టర్ అజయ్ భూపతి ఇప్పటికే ఈ సినిమా స్క్రిప్ట్ ని పూర్తి చేశారట. త్వరలోనే పట్టాలెక్కించనున్నారట. అయితే ఈ సినిమా 'మంగళవారం' సినిమాకి సీక్వెల్ కాదట ప్రీక్వెల్ అని తెలుస్తోంది. ఈ సినిమా బజ్ ని దృష్టిలో పెట్టుకొని ఓ బాలీవుడ్ నిర్మాణ సంస్థ కూడా మేకింగ్ లో భాగస్వామ్యం అయ్యిందట.సినిమా థియేటర్లు ఇక మంగళవారం కథ విషయానికొస్తే.. మహాలక్ష్మీపురంలో మంగళవారం రోజు ఇద్దరు ఇద్దరు ప్రాణాలు కోల్పోతూ వుంటారు. అలా పోయినవాళ్ల గురించి ఆ ఊరి గోడ మీద వాళ్ళకి అక్రమ సంబంధాలు ఉన్నాయని ఎవరో రాస్తూ వుంటారు, అందుకే వాళ్ళు ఆత్మహత్య చేసుకుంటున్నారని గ్రామ ప్రజలు కూడా నమ్ముతూ వుంటారు. కానీ ఆ ఊరికి కొత్తగా వచ్చిన ఎస్సై (నందితా శ్వేత) మాత్రం అవి ఆత్మ హత్యలు అంటే నమ్మదు, అందుకని వాళ్ళకి పోస్ట్ మార్టం చేయించాలని అంటుంది. కానీ ఆ ఊరి జమీందారు ప్రకాశం జమీందారు ప్రకాశంబాబు (చైతన్య కృష్ణ) పోస్ట్ మార్టంకి ఒప్పుకోడు. రెండో సారి ఇద్దరూ చనిపోయినప్పుడు ఎస్.ఐ ఆ శవాలని పోస్ట్ మార్టంకి పంపిస్తుంది, ఆ రిపోర్ట్ కోసం ఎదురు చూస్తూ ఉంటుంది. ఇదిలా ఉండగా ఆ ఊరి ప్రజలు జట్లు జట్లుగా చీలిపోయి ఎవరు ఇలా గోడమీద రాస్తున్నారు, ఎవరు హత్యలు చేయిస్తున్నారో తెలుసుకుందామని రాత్రిపూట గస్తీ తిరుగుతూ వుంటారు. ఇంతకూ ఆ గోడ మీద రాస్తున్నది ఎవరు? ఎందుకు మంగళవారమే ఆ హత్యలు జరుగుతున్నాయి? ఆ ఊరి నుండి వెలివేయబడిన శైలూ (పాయల్ రాజపుత్) కి ఈ హత్యలకు సంబంధం ఏమైనా ఉందా? జమీందారు దేవుడిని నమ్మడు, కానీ అతని భార్య (దివ్యా పిళ్ళై) ఆ వూర్లో అమ్మవారి జాతరకు అయ్యే ఖర్చు ఇస్తూ ఉంటుంది, ఆమె పాత్ర ఏంటి? శైలు చిన్నప్పటి స్నేహితుడు రవి చనిపోయాడా, బతికున్నాడా? అసలు ఈ మిస్టరీ ఏంటి అనేది 'మంగళవారం' కథ.






# ఒక్క కిస్ కోసం 37 టేక్‌లు

సినిమా కోసం నటీనటులు పడే కష్టం అంతా ఇంతా కాదు. ఎవరికి వారు




తమ చిత్రాన్ని ప్రేక్షకులు ఆదరించాలనే తాపత్రయంతో ప్రతి షాక్ కోసం ఎంతో శ్రమిస్తూ ఉంటారు. మూవీ విషయానికి వస్తే యాక్షన్ సీన్స్, సాంగ్స్ ఒక ఎత్తు అయితే.. రొమాంటిక్ సీన్స్ మరో ఎత్తు. ప్రెజెంట్ డేస్ లో రొమాంటిక్ సీన్స్ సినిమాపై ఎంత ఎఫెక్ట్ చూపిస్తాయో అందరికీ తెలిసిన విషయమే. ఇక నటీనటులు కూడా రొమాంటిక్ సీన్స్ విషయాల్లో కొంచెం అప్డేట్ అవుతూనే ఉంటున్నారు. ఒకప్పుడు రొమాన్స్ అంటే పూలు, కొండలు, పక్షులు ఇలా చూపించేవారు. కానీ ఇప్పుడు ముద్దు సీన్లలో కూడా రెచ్చిపోయి నటించేస్తున్నారు. అయితే ఓ యంగ్ స్టార్ హీరో మాత్రం ముద్దు సీన్ కోసం ఏకంగా 37 టేకులు తీసుకోవడం టాక్ ఆఫ్ ది టౌన్ గా మారింది. అతనే బాలీవుడ్ స్టార్ హీరో కార్తీక్ ఆర్యన్. కార్తీక ఆర్యన్ నటించిన సినిమాల్లో కాంచీ ది అన్‌బ్రేకబుల్ అనే మూవీ ఒకటి. మిష్టి ఈ మూవీలో హీరోయిన్‌గా నటించింది. సుభాష్ ఘాయ్ దర్శకత్వంలో వచ్చిన ఈ చిత్రం 2014లో రిలీజ్ అయ్యింది. దిగ్గజ నటులు మిథున్ చక్రవర్తి, రిషి కపూర్ కూడా ఈ సినిమాలో ముఖ్య పాత్రల్లో కనిపించారు. అయితే ఈ సినిమా ప్రేక్షకులను ఆశించిన స్థాయిలో అలరించలేకపోయింది. ఇక రీసెంట్ గా ఓ ఇంటర్వ్యూలో పాల్గొన్న ఈ యంగ్ హీరో ఈ మూవీ విషగేశాల గురించి నోరువిప్పాడు. కాంచీ మూవీ షూటింగ్ లోని ఓ ముద్దు సీన్ కోసం బాగా ఇబ్బందిపడ్డానని కార్తీక ఆర్యన్ చెప్పారు. డైరెక్టర్ ప్యాషనేట్ కిస్ కావాలని చెప్పారట.. కానీ తనకు కిస్ సీన్స్ లో యాక్ట్ చేసిన అనుభవం లేకపోవడంతో ఇబ్బంది ఎదుర్కొన్నానని తెలిపారు. సీన్ విషయంలో డైరెక్టర్ కాంప్రమైజ్ కాకపోవడంతో.. ఆ ముద్దు సీన్ కోసం ఏకంగా 37 టేకులు తీసుకోవాల్సి వచ్చిందని చెప్పారు. ఒకానొక సిచ్యుయేషన్ లో.. డైరెక్టర్ ని ముద్దు ఎలా పెట్టాలో కాస్త చూపిస్తారా అని అడగాలని కూడా అనుకున్నానాన్నారు. %ూాఎజవతీఱంవఎవత్% అంతే కాకుండా కిస్సింగ్ సీన్‌లో మిష్టి కావాలనే తప్పులు చేసి ఉండొచ్చని కార్తీక్ సరదాగా జోక్ చేశారు. ఇక ఇప్పటికే కార్తీక్ ఆర్యన్ నటించిన సోనుకే టిటుకి స్వీటీ, లుకా చుప్పి, భూల్ భులయ్యా 2 లాంటి చిత్రాలు బ్లాక్ బస్టర్ గా నిలిచాయి. ప్రస్తుతం పలు సినిమాల్లో నటిస్తూ దూసుకుపోతున్నాడు ఈ యంగ్ హీరో.



# పెళ్లైన రెండు నెలలకే భర్తకు కీర్తీసురేష్ షాక్

హీరోయిన్ కీర్తి సురేష్ పెళ్లి ఘనంగా జరిగిన సంగతి తెలిసిందే. డిసెంబర్ 12న అతి కొద్దిమంది సమక్షంలో కీర్తి సురేష్ వివాహం జరిగింది.తన ప్రియుడు ఆంటోనినే కీర్తి సురేష్ వివాహం చేసుకుంది. తన 15 ఏళ్ల ప్రేమను పరిచయం చేస్తూ మహానటి కీర్తి సురేష్ సర్ ప్రైజ్ ఇచ్చింది. కాలేజ్ డేస్ నుంచే లవ్ స్టోరీ నడిపించిన కీర్తి తాను సినిమాల్లోకి వచ్చి స్టార్ హీరోయిన్ అయినా కూడా ఆ ప్రేమను కొనసాగించింది. తమ ప్రేమను పెళ్లిగా మార్చుకుంది కీర్తి సురేష్. కొద్ది రోజుల క్రితమే తన ప్రేమికుడు ఆంటోనితో కీర్తి తన లవ్ కన్ఫర్మ్ చేసింది. మొత్తానికి గోవాలో డిసెంబర్ 12న ప్రేమించిన ప్రియుడుని కీర్తి సురేష్ వివాహం చేసుకుంది. డిసెంబర్ 11-12 తేదీల్లో గోవాలో వీరి డెస్టినేషన్ వెడ్డింగ్ జరిగింది. పెళ్లికి సంబంధించిన పనులన్నీ కీర్తి సురేష్ దగ్గరుండి చూసుకుంది.మొదట హిందూ సంప్రదాయం ప్రకారం పెళ్లి చేసుకున్న కీర్తి సురేష్, తర్వాత తన భర్త ఆంటోని సంప్రదాయం క్రిస్టియన్ మ్యారేజ్ చేసుకుంది. ఈ సందర్భంగా కీర్తి సురేష్ భర్తకు లిప్‌లాక్ ఇచ్చింది. ఇక పెళ్లి తతంగం ముగియగానే కీర్తి సురేష్ తిరిగి తన సినిమా షూటింగ్‌ల్లో పాల్గొంటుంది. ఈ ఏడాది కీర్తి బాలీవుడ్‌లో అడుగుపెట్టిన సంగతి తెలిసిందే.బాలీవుడ్ యంగ్ హీరో వరుణ్ ధావన్‌తో కలిసి బేబీ జాన్ అనే సినిమాలో నటించింది. అయితే గతేడాది చివర్లో వచ్చిన ఈ సినిమా బాక్సాఫీస్ వద్ద ఫ్లాప్‌గా నిలిచింది. దీంతో కీర్తి సురేశ్‌కు నిరాశ తప్పలేదు. అయితే పెళ్లి తర్వాత కొన్నాళ్లు తాళిబొట్టుతో కనిపించింది కీర్తి సురేష్. మోడ్రన్ డ్రెస్‌లో కనిపించిన కీర్తి తన తాళిబొట్టును ప్రదర్శించేందుకు ఆసక్తిని కనబరిచింది.కీర్తి సురేష్ మోడ్రన్ అమ్మాయే అయినా ఇలా తాళిబొట్టును గౌరవించడాన్ని చాలామంది ప్రశంసించారు.అయితే ఇప్పుడు మెడలో తాళిబొట్టుతో కనిపించకుండా అమ్మడు దర్శనం ఇచ్చింది. ఈ మధ్య భర్తతో కలిసి చేసిన ఫొటోషూట్‌ను తన సోషల్ మీడియాలో కీర్తి సురేష్ షేర్ చేయడం జరిగింది. ఈ ఫొటోల్లో కీర్తి మెడలో తాళిబొట్టు లేకుండ కనిపించింది. దీంతో నెటిజన్లు ఆమెపై గట్టిగానే విమర్శలు గుప్పిస్తున్నారు. రెండు నెలలకే మెడలో తాళిబొట్టు బరువైందా అంటూ కీర్తి సురేష్‌ను నెటిజన్లు ప్రశ్నిస్తున్నారు. మరి విమర్శకుల చేస్తోన్న ట్రోల్స్‌పై కీర్తి ఎలా స్పందిస్తుందో చూడాలి.

# హాలీవుడ్‌లోనూ రచ్చ చేస్తున్న పుష్ప-2




'పుష్ప అంటే నేషనల్ అనుకుంటివా.. ఇంటర్నేషనల్' అనే డైలాగ్‌ని సుకుమార్ ఏ ఉద్దేశంతో రాశాడో కాని అది అక్షరాల నిజమైంది. ఇప్పటి వరకు కేవలం నేషనల్ వైడ్‌గానే 'పుష్ప రాజ్' ర్యాంపేజ్ చూసిన సినీ లోకం, తాజాగా ఇంటర్నేషనల్ వైడ్‌గా పుష్ప విశ్వరూపాన్ని విట్‌నెస్ చేస్తోంది. 3 గంటల 40 నిమిషాల నిడివితో నెట్‌ఫ్లిక్స్‌లో రిలీజైన ఈ సినిమాకి విదేశీయులు పట్టం కడుతున్నారు. సోషల్ మీడియాలో రివ్యూలు షేర్ చేస్తూ రచ్చ చేస్తున్నారు. ప్రస్తుతం నెట్ ఫ్లిక్స్ లో 'పుష్ప 2' సినిమా ఇండియాతో పాటు మరో ఏడు దేశాల్లో నంబర్ వన్ స్థానంలో ట్రెండ్ అవుతోంది. వరల్డ్ వైడ్ గా 5.8 మిలియన్ల వ్యూస్‌తో అత్యధిక వ్యూస్ సంపాదించుకున్న రెండవ ఆంగ్లేతర సినిమాగా సరికొత్త చరిత్ర సృష్టించింది. కాగా ట్రేడ్ పండితుల లెక్క ప్రకారం ఈ సినిమా వ్యూస్ మరింతా పెరిగే అవకాశమున్నట్లు తెలుపుతున్నారు. సినిమా టికెట్‌లు ఈ సినిమాలోని యాక్షన్ సన్నివేశాలను చూసి షాక్ అవుతున్న ఫారిన్ ఆడియెన్స్ ఈ సినిమా క్లిప్స్‌ని సోషల్ మీడియాలో షేర్ చేస్తూ.. ఎగ్జైట్‌మెంట్ ప్రదర్శిస్తున్నారు. అలాగే కొన్ని మాస్ రివ్యూస్‌ని కూడా పోస్ట్ చేశారు.

# నిజాయితీపరుడికి ఎదురైన డబ్బు పరీక్ష .. ఓటీటీలో దూసుకుపోతున్న 'తిరు మాణికం'!

తెలుగు .. తమిళ భాషల్లో సముద్రఖనికి గల క్రేజ్ గురించి ప్రత్యేకంగా చెప్పుకోవలసిన పనిలేదు. కేరక్టర్ ఆర్టిస్టుగా .. మెయిన్ విలన్ గా మాత్రమే కాదు, ఆయన ప్రధాన పాత్రధారిగా కూడా సినిమాలు నిర్మితమవుతున్నాయి. అలా తమిళంలో రూపొందిన సినిమానే 'తిరు మాణికం'. నంద పెరియస్వామి దర్శకత్వం వహించిన సినిమా ఇది. క్రితం ఏడాది డిసెంబర్ 27వ తేదీన థియేటర్లకు ఈ సినిమా వచ్చింది. జనవరి 24వ తేదీ నుంచి జీ 5లో స్ట్రీమింగ్ అవుతోంది. తమిళంతో పాటు కన్నడ .. మలయాళ భాషలలో మాత్రమే ఈ సినిమా అందుబాటులోకి వచ్చింది. కంటెంట్ పరంగా ఓటీటీలో ఈ సినిమా దూసుకుపోతోందని సమాచారం. భారతీరాజా .. అనన్య కీలకమైన పాత్రలను పోషించారు. ఆర్య .. పార్తీబన్ .. పాత్రలలో మెరవడం విశేషం. కథ విషయానికి వస్తే .. మాణికం ఒక లాటరీ షాపు నడుపుతూ ఉంటాడు. అతను మంచి నిజాయితీ పరుడు. ఒకసారి అతని షాపులో ఒక వృద్ధుడు ఒక లాటరీ టికెట్ కొంటాడు. ఆ తరువాత డబ్బులు లేవని చెప్పి .. మళ్లీ వచ్చి తీసుకుంటానని చెబుతాడు. ఆ టికెట్ కి కోటిన్నర లాటరీ తగులుతుంది. ఆ డబ్బును అతనికి అందజేయాలనుకున్న మాణిక్యాన్ని ఎలాంటి పరిస్థితులు చుట్టుముడతాయనేది కథ. త్వరలో తెలుగులోనూ ఈ సినిమా అందుబాటులోకి రానుంది.



# మళ్లీ స్పీడ్‌పెంచిన హైడ్రా

- ఔటర్‌రింగ్ రోడ్డు వద్ద ప్రహరీల కూల్చివేత



**హైదరాబాద్,ఫిబ్రవరి5(వెలుతురు):**
కొద్ది రోజులుగా దూకుడు తగ్గించిన హైడ్రా మళ్లీ రంగంలోకి దిగింది. బుధవారం శంషాబాద్ వద్ద ఔటర్ రింగ్ రోడ్డు సర్వీస్ రోడ్డు పక్కన ప్రహరీ గోడలను హైడ్రా అధికారులు కూల్చివేశారు. సర్వే నంబర్లు 601, 602 లో చేపట్టిన ప్రహరీ గోడను తెల్లవారుజామున కూల్చివేశారు. వివాదాస్పద రోడ్డు స్థలం విషయంలో ఫిర్యాదులు రావడంతో కూల్చివేశారు. అయితే తమ పట్టా భూమిలో తాము నిర్మించుకున్న ప్రహరీ గోడను హైడ్రా అధికారులు ఎలాంటి నోటీసు ఇవ్వకుండా కూల్చివేసారని బాధితులు మండిపడుతున్నారు. హైడ్రా అధికారుల తీరుపై న్యాయపోరాటం చేస్తామని బాధితులు ప్రకటించారు. కాగా నిర్మాణరంగ, ఇతర వ్యర్థాల అక్రమ డంపింగ్‌పై కఠినంగా వ్యవహరించాలని హైడ్రా నిర్ణయించింది. చెరువులు, నాలాలు, ఖాళీ స్థలాల్లో వ్యర్థాలు పోసే వాహనాలపై సంస్థ బృందాలు ప్రత్యేక నిఘా పెట్టాయి. పలు ప్రాంతాల్లో అర్ధరాత్రి అక్రమంగా వ్యర్థాలు డంప్ చేస్తోన్న నాలుగు టిప్పర్లను హైడ్రా డిజాస్టర్ రెస్పాన్స్ ఫోర్స్ (డీఆర్‌ఎఫ్) బృందాలు పట్టుకున్నాయి. ఉందాసాగర్‌లో వ్యర్థాలు పోస్తున్న నాలుగు టిప్పర్లు, పోసిన మట్టిని వెంటనే చదును చేస్తోన్న ప్రొక్లెయినర్‌నూ పట్టుకున్నారు. అనంతరం బండ్లగూడ పోలీస్ స్టేషన్‌లో వాహనాలు, డ్రైవర్ క్లీనర్‌ను అప్పగించి వారిపై కేసు నమోదు చేయాలని ఫిర్యాదు చేశారు. పేట్‌బషీరాబాద్ పోలీస్ స్టేషన్ పరిధిలోని దేవులపల్లి (సమర్‌కుంట) చెరువులో మట్టి పోస్తోన్న మరో లారీని పట్టుకున్నారు. వాహనం, డ్రైవర్, క్లీనర్‌ను పోలీసులకు అప్పగించారు. వాహనాలను పోలీసులు సీజ్ చేశారు. చెరువులు, ప్రభుత్వ స్థలాల్లో మట్టి, ఇతర వ్యర్థాలు పోస్తే కేసులు నమోదు చేస్తామని, అన్ని ప్రాంతాల్లో హైడ్రా బృందాల నిఘా ఉందని కమిషనర్ ఏవీ రంగనాథ్ హెచ్చరించారు.

# ఎల్బీనగరలో ప్రమాదం

- సెల్లార్ తవ్వుతుండగా పైనుంచి పడ్డ మట్టిదిబ్బలు
- అక్కడికక్కడే ముగ్గురి మృతి... మృతులంతా బిహార్ వాసులుగా గుర్తింపు



**హైదరాబాద్,ఫిబ్రవరి5(వెలుతురు):**
నగరంలోని ఎల్బీనగర్‌లో సెల్లార్ తవ్వకాల్లో అపశ్రుతి చోటు చేసుకుంది. సెల్లార్ లోపల పనిచేస్తుండగా పైనుంచి మట్టిదిబ్బలు కుప్పకూలాయి. ఈ క్రమంలో మట్టిదిబ్బలు పడటంతో ముగ్గురు కార్మికులు అక్కడికక్కడే మృతి చెందారు. ఒకరికి తీవ్ర గాయాలయ్యాయి. సమాచారం అందిన వెంటనే పోలీసులు, ఫైర్ సిబ్బంది అక్కడకు చేరుకుని సహాయక చర్యలు చేపట్టారు. మట్టిదిబ్బల కింద నుంచి మూడు మృతదేహాన్ని బయటకు తీశారు. అయితే రెండు గంటల పాటు శ్రమించిన తర్వాత అతికష్టం మీద మూడు మృతదేహాలను వెలికితీశారు. మృతి చెందిన ముగ్గురు బీహార్‌కు చెందిన వారుగా పోలీసులు గుర్తించారు. మృతులు వీరయ్య, వాసు, రాములుగా తెలుస్తోంది. ముగ్గురి మృతదేహాలను పోస్టుమార్టం నిమిత్తం ఉస్మానియా ఆస్పత్రికి తరలించగా.. తీవ్రంగా గాయపడిన వ్యక్తిని స్థానిక ఆస్పత్రికి తరలించారు. ఒక్కసారిగా సెల్లార్‌లో మట్టిదిబ్బలు కూలి పెద్ద శబ్దం రావడంతో స్థానికులు భయాందోళనకు గురయ్యారు. మృతుల్లో ఇద్దరు తండ్రీ, కొడుకులు ఉన్నట్లు గుర్తించారు. మృతులంతా ఒకే కుటుంబానికి చెందిన వారు కావడంతో పనిచేసే ప్రాంతంలో విషాదఛాయలు అలముకున్నాయి. అయితే సెల్లార్ తవ్వకాలు జరుపుతున్న సమయంలో జీహెచ్‌ఎంసీ నిబంధనల ప్రకారం ముందస్తు జాగ్రత్తలు తీసుకోవాల్సి ఉంటుంది. అయితే సెల్లార్ తవ్వే క్రమంలో ఎలాంటి జాగ్రత్తలు తీసుకోకపోవడం వల్లే ఈ ప్రమాదం జరిగినట్లు స్థానికులు చెబుతున్నారు. గత కొంతకాలంగా ఈ అపార్ట్‌మెంట్ నిర్మాణం జరుగుతున్న క్రమంలో పెద్ద ఎత్తున సెల్లార్ కోసం తవ్వకాలు చేపట్టారు. రాత్రి సమయంలో పెద్ద ఎత్తున పేలుళ్లు జరుపుతున్నట్లు స్థానికులు ఫిర్యాదు చేస్తున్నారు. ఈ విషయాన్ని జీహెచ్‌ఎంసీ అధికారుల దృష్టికి తీసుకెళ్లినప్పటికీ వారు పట్టించుకోని పరిస్థితి. ఈ సెల్లార్లన్నీ కూడా 40 అడుగుల లోతులో ఉన్నట్లు తెలుస్తోంది. ఇంత పెద్దఎత్తున సెల్లార్ల తవ్వకం చేస్తున్నప్పటికీ కూడా జీహెచ్‌ఎంసీ అధికారులు చూసీ చూడనట్లుగా వ్యవహరించారని.. జీహెచ్‌ఎంసీ అధికారులు పర్మిషన్లు ఇవ్వడం వల్లే ఇలాంటి ఘటనలు చోటు చేసుకుంటున్నాయని స్థానికులు మండిపడుతున్నారు.

# హైదరాబాద్ శివారులో అగ్ని ప్రమాదం

**హైదరాబాద్,ఫిబ్రవరి5(వెలుతురు):**
హైదరాబాద్ శివారులోని చర్లపల్లి పారిశ్రామికవాడలో భారీ అగ్నిప్రమాదం చోటు చేసుకుంది. మొదట శేషసాయి కెమికల్ పరిశ్రమలో మంటలు చెలరేగాయి. కొద్దిసేపటికే ఆ మంటలు పక్కనే ఉన్న మహాలక్ష్మి రబ్బర్ కంపెనీకి విస్తరించాయి. దీంతో ఆ ప్రాంతమంతా దట్టమైన పొగలు కమ్ముకున్నాయి. రసాయన పరిశ్రమలో మంటలు అంటుకోవడంతో అక్కడున్న కెమికల్ డ్రమ్ములు పేలిపోయాయి. దీంతో మంటలు ఫ్యాక్టరీలో భారీగా ఎగసిపడుతున్నాయి. మంటల ధాటికి ఫ్యాక్టరీలో ఉన్న రసాయన డ్రమ్ములు పేలిపోతున్నాయి. అగ్నిప్రమాద ప్రాంతం మొత్తం దట్టమైన పొగ వ్యాపించింది. రసాయనాల నుంచి వచ్చే ఘాటైన పొగతో చర్లపల్లిలోని కెమికల్ ఫ్యాక్టరీ చుట్టుపక్కల ప్రాంతాల ప్రజలు ఉక్కిరిబిక్కిరవుతున్నారు. దట్టమైన పొగతో స్థానికులు ఉక్కిరిబిక్కిరై పరుగులు తీశారు. ప్రమాదంపై సమాచారం అందుకున్న అగ్నిమాపక సిబ్బంది వెంటనే అక్కడికి చేరుకుని మంటలు ఆర్పేందుకు ప్రయత్నిస్తున్నారు. అగ్నిప్రమాదం సంబవించడానికి గల కారణాలపై ఆరా తీస్తున్నారు.

# ప్రజలపై భారం వేయలేమన్న బాబు నిర్ణయం సమర్ధనీయం

- రాష్ట్రాన్ని ఉపయోగించుకుంటున్న కార్పోరేట్లపై పన్నులు వేయాలి
- అప్పడే రాష్ట్ర ఆర్థికస్థితి బలోపేతం అవుతుంది
- సిపిఎం రాష్ట్ర కార్యదర్శి వి.శ్రీనివాసరావు




**విజయవాడ,ఫిబ్రవరి5(వెలుతురు):**
'ప్రపంచం మారుతుంది-చంద్రబాబు కూడా మారాలని, సిపిఎం రాష్ట్ర కార్యదర్శి వి.శ్రీనివాసరావు అన్నారు. ప్రజలు చాలా ఇబ్బందుల్లో ఉన్నారనీ, వారిపై ఎలాంటి భారాలను వేయలేమని ఏపీ సీఎం చంద్రబాబు చెప్పడాన్ని స్వాగతిస్తున్నామన్నారు. రాష్ట్రాన్ని వాడుకున్న జాతీయ, అంతర్జాతీయ కంపెనీలపై ట్యాక్సులను వేయాలని డిమాండ్ చేశారు. అప్పుడు రాష్ట్రానికి బోలెడంత ఆదాయం వస్తుందన్నారు. ప్రభుత్వ రంగాన్ని బలపరుచుకోవాలన్నారు. బుధవారం ఉదయం విజయవాడలో నిర్వహించిన మీడియా సమావేశంలో శ్రీనివాసరావు మాట్లాడుతూ ..పార్లమెంటులో ప్రవేశపెట్టిన బడ్జెట్‌కు ముందుగా వచ్చిన ఆర్థిక సర్వే .. ప్రజల ఆర్థిక శక్తి పడిపోతుందని, ప్రజలిక భారాలను భరించగలిగే స్థితిలో లేరని తెలిపిందన్నారు. ప్రజలు అప్పుల్లో ఉన్నారని, వారిక భారాలను భరించలేరన్న విషయాన్ని పార్లమెంటులో బ్జడెట్‌ను ప్రవేశపెట్టక ముందే చంద్రబాబు గుర్తించి ఉంటే బాగుండేదన్నారు. ప్రస్తుతం భారతదేశంలో పెట్టుబడులన్నీ వెనక్కు వెళ్లిపోతున్నాయన్నారు. షేరు మార్కెట్లు తగ్గిపోతున్నాయని అన్నారు. అంతర్జాతీయ ఆర్థిక మాంద్యపు ప్రభావం నేడు భారతదేశంపై పడుతుందన్నారు. భారతదేశం అంతర్జాతీయ మార్కెట్‌లోకి వెళ్లి బ్రహ్మాండమైన అభివృద్ధిని సాధిస్తుందని, 8 శాతం అభివృద్ధి సాధిస్తామని మంత్రి నిర్మలా సీతారామన్ చెప్పిన మాటలన్నీ భోగస్సేనన్నారు. కేవలం కార్పొరేట్ శక్తులకు బలాన్నివ్వడం కోసం చెబుతున్న మాటలే తప్ప ఎలాంటి వాస్తవం లేదన్న విషయాన్ని ఆర్థిక సర్వే తేటతెల్లం చేసిందని వివరించారు. ఇప్పుడు ప్రజలపై ఇక అదనపు భారాలు వేయలేమని చంద్రబాబు చెప్పారని, అయితే ప్రజలు అప్పుల భారాల్లో ఉన్నారని, అదనపు భారాలను భరించలేరని వామపక్షాలు ముందుగానే గత నవంబర్ నెలలోనే చెప్పినట్లు శ్రీనివాసరావు గుర్తు చేశారు. కానీ ఆ రోజుల్లో చంద్రబాబు మాట్లాడుతూ ? మామూలు స్టేట్ రోడ్లకు కూడా ట్యాక్స్ వేయాలని అన్నారని గుర్తు చేశారు. ఖజానా ఖాళీగా ఉందని, ఒక శాతం జిఎస్‌టి పెంచుతామని వీటన్నిటిపై సెంట్రల్‌కు ప్రతిపాదన కూడా వారు పంపారని గుర్తు చేశారు. ప్రభుత్వ ఖజానానే ఖాళీగా ఉన్నప్పుడు? ప్రజల ఖజానా ఏమైనా నిండుగా ఉందా ? అని ప్రశ్నించారు. ట్రూఅప్ ఛార్జీల పేరుతో ప్రజలపై విద్యుత్ భారాలు పెంచుతున్నారని, చరిత్రలో ఎన్నడూ లేనివిధంగా ప్రజలపై భారం మోపారని విమర్శించారు. గతంలో ఎన్నడూ ఇలా వరుసగా 3 సార్లు జనాలపై ఇలా ట్రూఅప్ ఛార్జీలను వేయలేదని చెప్పారు. ప్రజలు అప్పుల్లో ఉన్నారని, ట్రూ అప్ ఛార్జీలను ప్రజలు భరించలేరని గతంలోనే వామపక్షాలు స్పష్టం చేశాయన్న సంగతిని గుర్తు చేశారు. ఇప్పటికైనా ప్రభుత్వం వాస్తవాన్ని గుర్తించి ప్రజలపై భారాలు వేయలేము అని చెప్పడాన్ని తాము స్వాగతిస్తున్నామ న్నారు. ప్రభుత్వ ఆస్తులమ్మి ఖజానాను నింపుకుంటామంటే దాన్ని ఏమాత్రం సమ్మతించబోమని స్పష్టం చేశారు. రాష్ట్రానికి కేంద్రం నుండి రావల్సిన వనరులున్నాయని, రూ.20 వేల కోట్లు ఇప్పటికే కేంద్రం ఏపీ రాష్ట్రానికి బకాయి ఉందని తెలిపారు. పోలవరానికి కేంద్రం కేవలం డ్యాం కట్టడానికి నిధులిస్తుంది కానీ పునరావాసానికి ఇవ్వడం లేదని చెప్పారు. 2013 చట్టం ప్రకారం ? పునరావాసానికి ఇవ్వాల్సిన నిధులను ఇవ్వకుండా చేస్తున్నారని ఆరోపించారు. కాంట్రాక్టర్లకు నిధులను రెన్యువల్ చేస్తున్నారు కానీ పునరావాసానికి మాత్రం పదేళ్ళనాటి పద్ధతినే అనుసరించడం న్యాయం కాదన్నారు. 18 ఏళ్లు నిండిన ప్రతీ ఒక్కరికీ పునరావాసాన్ని అప్‌డేట్ చేసి రూ.10 లక్షలకు తగ్గకుండా ఇవ్వాలని, వారికి ఇండ్లు, ఉద్యోగాలు ఇవ్వాలని డిమాండ్ చేశారు. గిరిజనులకు, ఆదివాసీలకు ఇవ్వాల్సిన పూర్తిస్థాయి భద్రతను ఇస్తేనే పోలవరం పూర్తవుతుందని, పునరావాసం పూర్తవుతుందని శ్రీనివాసరావు స్పష్టం చేశారు. కేంద్రం నుండి రావల్సిన రెవెన్యూ లోటు భర్తీ, కడప ఉక్కు ఫ్యాక్టరీకి నిధులు, చట్ట ప్రకారం రాష్ట్రానికి రావల్సిన ప్యాకేజీలను, ప్రత్యేక హోదాను సాధించాలని కోరారు. రాష్ట్రంలో కడప ఉక్కు ఫ్యాక్టరీని బలపరిస్తే ప్రజలకు ఉపాధి దొరుకుతుందని, కొనుగోలు శక్తి పెరుగుతుందని, అప్పుల నుండి కోలుకుంటారని అన్నారు. డీఎస్సీ సీట్లు భర్తీ చేయాలన్నారు. ప్రజలపై అదనపు భారాలను వేయబోమని చెప్పడమే కాదు కానీ ప్రజల ఆదాయ మార్గాలను పెంచే చర్యలను ప్రభుత్వం చేపట్టాలని శ్రీనివాసరావు కోరారు. కేంద్రంతో పోరాడి రాష్ట్రానికి రావల్సిన నిధులన్నిటినీ తీసుకురావాలని ఆశించారు. .ప్రజలపై కాదు సెలక్టివ్ కార్పొరేట్లపై పన్ను భారం పెంచాలని అన్నారు. జిఎస్‌టి పెంచి సామాన్యులపై భారం పెంచవద్దని అన్నారు. రాష్ట్ర వనరులను వాడుకుంటున్న కార్పొరేటర్లు ఎందుకు మనకు డబ్బివ్వరని నిలదీశారు. అమెరికాతో సహా ప్రపంచ దేశాలన్నీ ప్రభుత్వ రంగాలను బలపరుచుకుంటున్నాయని తెలిపారు. కమ్యూనిస్టులు కాదు.. చంద్రబాబు నాయుడు మారాలని చెప్పారు. ఇది 2000 వ సంవత్సరం కాదని, నేడు ఎకానమీ గ్రీనరీగా లేదని అన్నారు. సంక్షోభంలో ఉన్న ప్రపంచం పరుగెత్తుకొచ్చి ఇక్కడ పెట్టుబడులు పెట్టబోరన్న సంగతి చంద్రబాబు గుర్తించాలన్నారు. ప్రభుత్వ రంగాన్ని బలపరుచుకోవడమే ప్రధాన కర్తవ్యమన్నారు. కమ్యూనిస్టు దేశాలు డెవలప్ అవుతున్నాయని, పలు దేశాలు ఆర్థిక సంక్షోభంలో కొట్టుమిట్టాడుతున్నాయని, ప్రపంచం మారుతుందని చంద్రబాబు గుర్తించాలన్నారు. దానికనుకూలంగా విధానాలను మార్చుకోవాలని సూచించారు. విజన్ 2047 ఆకాశంలో మబ్బులాంటిదని, మబ్బులను చూసి ముంతలో నీళ్లను పారబోసుకోకూడదని చెప్పారు. ఏపీలోని పెట్టుబడిదారులు వేరే దేశాల్లో పెట్టుబడులు పెట్టడం కంటే మన రాష్ట్రంలోనే పెట్టుబడులు పెట్టేలా చేయాలని కోరారు. మన రాష్ట్రంలో సంపాదించిన సొమ్మును వారు విదేశాల్లో ఎలా పెడతారు ? అని ప్రశ్నించారు. దేశ భక్తి ప్రజలకేనా ? పెట్టుబడిదారులకు లేదా ? అని అడిగారు. విదేశాల్లో తాకట్టు పెట్టడానికా దేశ భక్తి ? ప్రజల కోసం-దేశాభివృద్ధి కోసమా దేశ భక్తి ? చెప్పాలని నిలదీశారు. ఇక్కడ పెట్టుబడిదారులకు రాయితీలు ఇచ్చి ఇతర దేశాలకు పంపడం శోచనీయమన్నారు. ప్రజలపై ఎలాంటి భారాలను వేయబోనని చెప్పిన సీఎం చంద్రబాబు ? దాంతోపాటు ప్రకృతి వనరులను కాపాడాలని, కార్పొరేట్లపై భారం వేసి ఆ రాయితీలను ప్రజలకు ఇవ్వాలని అన్నారు. అప్పుడు ప్రజల కొనుగోలు శక్తి పెరుగుతుందని, తద్వారా ఉపాధి పెరుగుతుందని, అప్పుడు రాష్ట్రం అభివృద్ధి చెందుతుందని శ్రీనివాసరావు స్పష్టం చేశారు.

# ధూమపానం, గుట్కాలతో క్యాన్సర్

- వాటికి దూరంగా ఉండడమే మేలు



**హైదరాబాద్,ఫిబ్రవరి4(వెలుతురు):**
ఈ మధ్య క్యాన్సర్ మరణలు పెరిగాయి. . పొగాకు, గుట్కా వంటి అలవాట్లతో పాటు, ఆహార పదార్థాల వల్ల కూడా క్యాన్సర్ వ్యాపిస్తోంది. క్యాన్సర్ ఆస్పత్రులు జనరల్ ఆస్పత్రులకన్నా కిటకిటాడుతున్నాయి. ఇది సోకిన వారు బతికి బట్టికట్టిన దాఖలాలు ఉండడం లేదు. ఏ స్టేజీలో ఉన్న మరణం తప్పడం లేదు. మంగళవారం నాడు ప్రపంచ కాన్సర్ దినోత్సవం. ఈ సందర్భంగా ..స్మోకర్స్ కు పొగాకు ఉత్పత్తుల వల్ల కలిగే అనర్థాల పై అవగాహన కలిగి ఉంటే మంచిది. ప్రధానంగా గుట్కా,ధూమపానం ప్రాణాలను హరించేస్తోంది. ఆరోగ్యవంతమైన జీవనాన్ని ఆస్వాదించాలంటే పొగాకు, గుట్కాలకు దూరంగా ఉండాలి. పొగ తాగడం వ్యసనంగా మారక ముందే ఫుల్ స్టాప్ పెట్టడం మంచిదని వైద్యులు సూచిస్తున్నారు. పొగాకు, ధూమపానం అలవాట్లను మాన్పించడంలో సమాజంలో ప్రత ఒక్కరూ బాధ్యతగా తీసుకోవాలి. పొగాకు ఉత్పత్తులను ముందుగా అమ్మకుండా నిషేధించాలి. వాటిని తయారు చేయకుండా ఆంక్షలు విధించాలి. యువత సైతంచెడు స్నేహం వల్లో, సాంగత్య ప్రభావం వల్లనో పొగాకు ను అలవాటు చేసుకుంటున్నారు. అందుకే కాలేజీల కు వెళ్లే విద్యార్థులపై తల్లి దండ్రులు ఓ కన్నేసి ఉంచాల్సిన అవసరం ఎంతైనా ఉంది. సరదా గా మొదలయ్యే అలవాటు వల్ల జీవితం అవాంఛనీయ ఘటనలకు దారి తీయటం వాంఛనీయం కాదు. యోగా చేయడం,ఏదైనా ఇతర పనుల పై దృష్టి పెట్టడం ద్వారా కూడా దమ్ము కొట్టాలి అన్న ఆలోచన ను క్రమ,క్రమంగా దూరం చేసుకోవచ్చని వైద్యులు సూచిస్తున్నారు. .అధ్భుత ఫలితాన్ని సాధించవచ్చు అని చెప్పారు. పొగాకుతో క్యాన్సర్ ఎలా వస్తుంది అనే విషయం చెప్పటానికి,తెలుసుకోవటానికి వైద్యం చదవ వసరం లేదు. సిగరెట్, బీడీ తాగితే పొగాకు తో పెనవేసుకున్న రసాయనాలు శరీరం లోకి ప్రవేశించి కణాల డిఎన్‌ఏను నాశనం చేసే పనిలో పడతాయి. సిగరెట్ అలవాటు కు ముందు ,ఆ తర్వాత ఆరోగ్యం గురించి చెప్పొచ్చు. పొగతాగడం, గుట్కా తినం అంటే మృత్యువుకు 'దగ్గర' అయ్యే అవకాశాలే అధికంగా ఉన్నాయి. సిగరెట్ ,బీడీ కాల్చినపుడు వాటి నుంచే వెలువడే రసాయనాలు ఎంతటి ఉక్కు లాంటి కందరాల్ని ఐనా తుప్పు పట్టించే పనిలో ఉంటాయి. పటిష్ట మైన ఆరోగ్యం పునాదులను దారుణంగా దెబ్బ తీస్తాయి. కణాలుఅడ్డగోలుగా పెరిగేలా కారకం అవుతాయి తద్వారా కేన్సర్ కు దారి తీస్తాయి. ఆరోగ్యం గా ఉన్న కణాల డి ఎన్ ఏ ను దెబ్బ తీస్తాయి. అంటే శరీరం ఆకృతి ఇచ్చే కణాల పై ప్రభావం చూపుతాయి.

# ఆగాఖన్ మృతి పట్ల సీఎం రేవంత్‌రెడ్డి సంతాపం



**హైదరాబాద్,ఫిబ్రవరి5(వెలుతురు):**
ప్రపంచ ఇస్మాయిలీ ముస్లింల ఆధ్యాత్మిక గురువు, పద్మ విభూషణ్ గ్రహీత ఆగాఖాన్ (88) కన్నుమూశారు. ఆగాఖాన్ మృతి చెందిన విషయాన్ని ఆగాఖాన్ ఫౌండేషన్ ప్రకటించింది. పోర్చుగల్‌లోని లిస్బన్‌లో తుదిశ్వాస విడిచారు. ఈ విషయాన్ని ఆగాఖాన్ ఫౌండేషన్ సోషల్ మీడియా ద్వారా వెల్లడించింది. కాగా ఇస్మాయిలీ ముస్లింల ఆధ్యాత్మిక గురువు ఆగాఖాన్ మరణం పట్ల ముఖ్యమంత్రి ఎ.రేవంత్ రెడ్డి సంతాపం ప్రకటించారు. ఇస్మాయిలీ ముస్లింల వారసుడిగా ఆధ్యాత్మిక గురువుగా నియమితులైన కరీం అల్-హుస్సేనీ ఆగాఖాన్ మరణం మానవాళికి తీరని లోటని అన్నారు. గొప్ప సామాజిక వేత్త, మానవతావాదిగా ఆయన ప్రపంచవ్యాప్తంగా ప్రత్యేక గుర్తింపును అందుకున్నారని తెలిపారు. ఆగాఖాన్ నెట్ వర్క్ ద్వారా వివిధ దేశాల్లో ఆస్పత్రులు, విద్యా, సాంస్కృతిక సంస్థలను నెలకొల్పి మానవాళికి తన సేవలను అందించారని గుర్తు చేశారు. పేదరిక నిర్ములన, వారసత్వ సంపద పరిరక్షణకు, వైద్య సేవలు, విద్యా రంగంలో ఆయన అందించిన సేవలు మరిచిపోలేనివని, హైదరాబాద్ కేంద్రంగా ఆగా ఖాన్ సంస్థలు నిర్వహిస్తున్న కార్యక్రమాలు ఎంతో గొప్పవని ముఖ్యమంత్రి అభిప్రాయపడ్డారు. ఆయన జీవితాంతం మానవ జాతి గౌరవం పెంచే ఉన్నత విలువలను ఆచరించారని కొనియాడారు. వారి వారసులకు, కుటుంబసభ్యులకు, అనుచరులకు ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి ప్రగాఢ సానుభూతి తెలిపారు.

Edited, Printed, Published and Owner by BAKKA YADAIAH, Published & Printed at SRI SHANTHI PUBLICCATIONS H.No. 7-2-31/221/2, S.V. Colony, Bairamalaguda, Saroornagar, Mdl.R.R. DIST, Telangana-79. EDITORG BAKKA YADAIAH, R.N.I. TEL TEL /2019 / 78609. Cell:91773 87328, Email: velthurunewspaper@gmail.com